# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారం, సెప్టెంబర్ 04, 2014

**THURSDAY, 04TH SEPTEMBER, 2014**

14వ శా.స. 2వ సమావేశం, వాల్యూం-4 నంబరు-1

**14TH L.A. II – SESSION, VOL–4 No.-1**

శక సంవత్సరం-1936, భాద్రపద -13

**13- Bhadrapada, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(14వ శాసన సభ)
(రెండవ సమావేశము : పదమూడవ రోజు )

**గురువారం, సెప్టెంబర్ 04, 2014**

**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం – తిరస్కృతి (నూతన ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశంపై శివరామకృష్ణన్ సమర్పించిన నివేదిక) | ..... | 5 |
| 3. | సభ కార్యక్రమం | ..... | 5–28 |
| 4. | ఆర్థిక పద్దుల సమర్పణ | ..... | 29 & 30 |
| 5. | సభ కార్యక్రమం, రాజధాని అంశంపై గౌరవ ముఖ్యమంత్రి ప్రకటన, తీర్మాన ప్రవేశం, చర్చ మరియు సభ ఆమోదం | ..... | 31–109 |
| 6. | సభ వాయిదా | ..... | 109 |

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**హైదరాబాద్**

**4వ తేది గురువారం, 2014**

* * *

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**MR. SPEAKER ; First, let me read out the notice given for the Adjournment Motion.**

**వాయిదా తీర్మానం:**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిపై శివరామకృష్ణన్ కమిటి సమర్పించిన నివేదిక గురించి సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.**

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి తన స్థానంలో నిలబడి మాట్లాడుతూ ఇది చాలా ముఖ్యమైన విషయం, దీనిపై చర్చ జరగాలి అన్నారు)

Now, we will go to the go to the Question Hour.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ జోతుల నెహ్రూ మాట్లాడుతూ 'ఇది చాలా ముఖ్యమైన విషయం, దీనిపై చర్చ జరగాలి, ఇంత ముఖ్యమైన విషయాన్ని తిరస్కరిస్తే ఎలా' తమ వాయిదా తీర్మానంపై చర్చకు అనుమతివ్వాల్సిందిగా కోరసాగారు)

మీరు ఇదే వాయిదా తీర్మానం ఈ నెల రెండవ తేదీన ఇచ్చారు. ఆ రోజు తిరస్కరించాం. ఈ రోజు కూడా తిరస్కరిస్తున్నాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు కొందరు వెల్‌లో, మరికొందరు పోడియంలోకి వచ్చి 'నారా, నారాయణ రాజధాని కాదు, సామాన్యుడి రాజధాని కావాలి', 'రియల్ ఎస్టేట్ రాజధాని కాదు, రియల్ రాజధాని కావాలి' అన్న ప్లకార్డులు ప్రదర్శించారు)

Kindly listen, దయచేసి వినండి. రాష్ట్ర రాజధాని విషయం గురించి ఈ రోజు ముఖ్యమంత్రి గారు ప్రకటన చేస్తారు. దానిపై మీరు మాట్లాడవచ్చు, మీ అభిప్రాయాలు చెప్పవచ్చు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు 'రాజధాని గురించి ప్రకటన చేసిన తరువాత మాట్లాడాల్సింది ఏముంటుంది, ప్రకటనకు ముందే శాసనసభలో చర్చ జరగాలి, ఆరు కోట్ల మంది రాజధాని ఎక్కడ వస్తుందని ఎదురుచూస్తున్నారు' అని అన్నారు)

దయచేసి కూర్చోండి. ముఖ్యమంత్రిగారు రాజధాని గురించి ప్రకటన చేసిన తరువాత మాట్లాడండి.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు 'చర్చ తరువాతే ప్రకటన', 'చర్చ తరువాతే ప్రకటన' అని పదే పదే నినాదాలు చేయసాగారు)

దయచేసి కూర్చోండి. Read the Rules Book. రూల్స్ పుస్తకం, రూల్ పొజిషన్ చదవండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నినాదాలు కొనసాగింపు)

A Statement may be made by a Minister on a public importance issue with the consent of the Speaker. No question is asked at the time when the statement is made.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి 'ప్రభుత్వానికి ఇంత మొండి వైఖరి ఎందుకు' అని అన్నారు)

ప్రకటన చేయాలా లేదా, ఎప్పుడివ్వాలా అనేది Minister is given permission by the Speaker to present a Statement. How can you say 'no' for that? After the statement is made, you can seek clarifications and suggestions.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

Please go back to you seats. Please withdraw from the Well. Kishore Babu garu,

శ్రీ రావెల కిశోర్ బాబు(ప్రత్తిపాడు): అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసి, రాష్ట్రం అడ్డగోలుగా విభజించబడడానికి, రాష్ట్రం సర్వ నాశనం కావడానికి, రాష్ట్ర ప్రజలందరూ సమస్య లతో సతమతమవడానికి, తెలుగుజాతి రెండు ముక్కలు కావడానికి కారణమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, మరలా ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి, రాష్ట్రంలోనున్న వివిధ ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి, ఐక్యతను దెబ్బతీయడానికి, రాజధాని విష

యాన్ని అనవసరంగా రాద్ధాంతం చేస్తూ, రాష్ట్రంలో *** రగిలించడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తోంది. వీరు అభివృద్ధి నిరోధక శక్తులుగా మారి, సభాపతి గౌరవాన్ని మంటగలుపుతూ, అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ప్రజాస్వామ్య సంప్రదాయాలకు, ప్రజాస్వామ్య నియమ, నిబంధనలకు, శాసనసభలో జరగవలసిన తీరుకు కనీస విలువలు ఇవ్వకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నది. వారి కుట్రలు సాగవు, ప్రజలు గమనిస్తున్నారు. తెలుగుజాతి, తెలుగు ప్రజలు, ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే ఆలోచన కలిగిన ఈ రాష్ట్రం రెండు ముక్కలు కావడానికి..

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు 'రాజధానిపై చర్చ జరగాలి' 'రాజధానిపై చర్చ జరగాలి' అని పదే పదే నినాదాలు చేయసాగారు)

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: Minister for Legislative Affairs. Please go back to your seats.

(సభ గందరగోళ పరిస్థితిలో ఉన్నందున శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి గారికి మాట్లాడడానికి అవకాశం రాలేదు)

Please go back to your seats. Allow the Agenda to continue. దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు ప్రకటన ముందు చర్చ జరుపుతామని హామీ ఇస్తే కూర్చుంటామన్నారు)

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి): అధ్యక్షా, గౌరవ సభ్యులను అభ్యర్థిస్తున్నాను. ఇప్పటికే శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారు, శ్రీమతి సోనియాగాంధీ గారు వారి స్వార్థ రాజకీయాల గురించి ఆంధ్రప్రదేశ్‌ను రెండు ముక్కలుగా చేసి, తెలుగువారి హృదయాలను గాయపరిచారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

మరలా ఇప్పుడు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారు, వారి స్వార్థ రాజకీయం గురించి ఈ 13 జిల్లాలో చిచ్చుపెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచి విధానం కాదు. ఇప్పటికే తెలుగువారందరూ చాలా బాధపడుతున్నారు. ఇటువంటి పరిస్థితిలో శాసనసభలో ఈ విధంగా

*** Expunged as ordered by the Chair

వ్యవహరించడం చాలా బాధాకరం. సభ్యులందరూ సహకరించాలని నేను కోరుతున్నాను. రాజధానిపై ప్రకటన చేసిన తరువాత ఎన్ని గంటలైనా చర్చిద్దాం. రాజధానిని మీరనుకున్నట్టుగా, ఎక్కడెక్కడైతే మీరు భూములు కొన్నారో, ఆ ప్రాంతాల్లో రాజధాని కావాలంటే అది సమంజసం కాదు. సభ్యులందరూ సహకరించాలి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఒక విషయాన్ని అడుగుతున్నాను. రాష్ట్ర రాజధానిమీద మాట్లాడడానికి ప్రతిపక్షనాయకుడికి అవకాశం ఇవ్వండి. మేమందరం కూడా సహకరిస్తాం. రాష్ట్ర రాజధాని మీద ప్రతిపక్షనాయకుడిని మాట్లాడమనండి. ప్రతిపక్షానికి ఉన్న అవకాశాన్ని తీసుకుని ఈ రాష్ట్రంలో రాజధాని ఎక్కడ కావాలో ఈ సభలో చెప్పమనండి. ప్రతిపక్షనాయకుడికి మైకు ఇవ్వండి. రాష్ట్ర రాజధాని ఎక్కడ కావాలో మీ నాయకుడిని ఈ సభలో తెలియజేయమనండి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానం ఏమిటో ప్రతిపక్షనాయకుడిని చెప్పమనండి. ఈరోజు తెలుగు ప్రజల్లో చిచ్చు పెట్టి, మళ్లీ ఈ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చడానికి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కావాలని ప్రయత్నం చేస్తుంది. దీనిని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, ప్రతిపక్షనాయకుడిగా మీ విధానం ఏమిటో స్పష్టంగా చెప్పండి. ఈ రాష్ట్రంలో రాజధాని ఎక్కడ కావాలో మీరు ప్రకటిస్తే దానికి సంతోషిస్తాం. ఈవిధంగా రెచ్చగొట్టి, తెలుగువారి మధ్య చిచ్చుపెట్టడం మరీ దారుణమైన విషయం. ఇప్పటికే తెలుగువారు చాలా బాధతో ఉన్నారు. ఈ రాష్ట్రం విడిపోయి ప్రజలు చాలా కష్టాల్లో ఉన్నారు. మళ్లీ రాజధాని గురించి తెలుగువారిలో చిచ్చుపెట్టి, స్వార్థ రాజకీయం కోసం ప్రయత్నించడం, మీరు భవిష్యత్‌లో, చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోయే రోజు వస్తుంది.

...

ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతానికి వెళ్లినా నీకు చీకొట్టే విధంగా ప్రజలు గమనిస్తున్నారు కాబట్టి ఇప్పటికైనా సరే నీవు తెలుసుకొని చేసిన తప్పులు సరి చేసుకొని ఈ రోజు ప్రజలకు క్షమాపణ చెప్పి నీవు ముందుకు వెళ్లాలని ఈ సభ ద్వారా వైఎస్సార్ పార్టీ అధ్యక్షునికి తెలియజేస్తున్నాను. నీ కుటుంబం వల్ల, నీ తండ్రి వల్ల, నీ వల్ల ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం చాలా బాధల్లో వుంది. చాలా అవమానాలకు గురవుతోంది. ఇప్పటికైనా సరే ***చేసిన తప్పుని తప్పని ఒప్పుకొని నువ్వు సహకరించాలని ప్రతిపక్ష నాయకునికి ఈ సందర్భంగా విన్నవించుకుంటున్నాను.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులు చర్చకు హామీ ఇవ్వాలని, చర్చ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వాలని, అందుకు సహకరిస్తామని స్పీకర్‌తో వాదనలు మరియు నినాదాలు చేయసాగారు)

MR. SPEAKER : Please listen to me. Business will go according to the Agenda, you cannot dictate the agenda. Please go back to your seats.

*** Expunged as ordered by the Chair

Utilise your opportunities. You have your rights. The Chair will protect your rights.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి)ః సర్, స్టేట్‌మెంటు తరువాత చర్చ జరుగుతుందని మీరే ఇంతకుముందు చెప్పారు....

మిస్టర్ స్పీకర్ః Agenda will be fixed according to the rules. Don't dictate the terms. Please go back to your seats.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి)ః We are not dictating Sir. We are requesting you. స్టేట్‌మెంట్ వుంటుందని చెప్పారు కద సార్.

మిస్టర్ స్పీకర్ః స్టేట్‌మెంట్ వుంటుందని ఇప్పుడుకూడా చెబుతున్నాను. I am saying even now a statement is there. You can react when the statement is made.

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి)ః We are not agreeing for a Statement Sir.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులు కొంతమంది రాజధానిపై చర్చ జరగాలి.... అంటూ గట్టిగా నినాదాలు చేశారు)

మిస్టర్ స్పీకర్ః మీ లీడర్‌కు అవకాశమిస్తాను. దయచేసి అందరూ మీమీ సీట్లకు వెళ్లిపోండి.

(స్పీకర్ సూచనతో పోడియం వద్ద వున్న వైయస్సార్సీపీ సభ్యులు తమ స్థానాలకు వెళ్లిపోయారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తారని అంటున్నారు. ఈ సందర్భంగా నేను ఒకటే అడగదలచుకున్నాను. మీరు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఇక చర్చకు అర్థమేముంది?

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరాలు)

ఎక్కడైనా మొదట చర్చ జరగాలి. చర్చ జరిగిన తరువాత ఓటింగ్ జరగాలి. దాని తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వాలి. అది సాంప్రదాయం. గతంలో 1953లో ఏం జరిగిందో ఒకసారి చూస్తే ఆ రోజున కేపిటల్ సిటీని ఏ విధంగా నిర్ధారణ చేశారన్నది గమనిస్తే ఐదు రోజుల పాటు చర్చ జరిగింది. ప్రతి శాసనసభ్యుడూ అభిప్రాయం చెప్పాడు. అభిప్రాయం చెప్పడమే కాకుండా ఓటింగ్ జరిగింది. ఓటింగ్ తరువాతనే ఎక్కడ కేపిటల్ పెట్టాలన్నది నిర్ధారణ జరిగింది. కాని

ఇవ్వాళ పరిస్థితి చూస్తే అసలు డెమోక్రసీ వుందా లేదా అని అర్థం కాని పరిస్థితిలో వున్నాం. కాని మీరేమో స్టేట్‌మెంట్ ఇస్తాము ఆ తరువాత చర్చ జరుపుకోండి అంటున్నారు. అధ్యక్షా, ఇది ఎంతవరకు న్యాయం, ఎంత వరకు ధర్మం అని అడుగుతున్నాను. దిసీజ్ నాట్ రైట్ అప్రోచ్ అధ్యక్షా. దయచేసి చర్చకు తావివ్వండి. ప్రతి ఒక్కరూ అభిప్రాయాలు చెప్పేఅవకాశమివ్వండి. ఆ తరువాత ఓటింగ్‌కు అవకాశమివ్వండి. ఆ తరువాతనే తమరు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి పర్మిషన్ ఇవ్వండి. అది కరెక్ట్ పద్ధతి కాని బుల్‌డోజ్ చేయడమన్నది కరెక్ట్ పద్ధతి కాదు అధ్యక్షా.

MR. SPEAKER : Jagan Mohan Reddy Garu, kindly listen to me. You are quoting the incidents took place during the year 1953. Then the events have happened according to that rules. Now you can see the Rule-338, which says that either the Chief Miniter or a Miniter wants to make a statement, it should not be objected. The Chair should made them to make a statement. No objection should be raised by any Member during the time when the Statement is made. But after the statement is being made, the Member can seek clarifications or suggestions on that. Now this also being done according to the rules.

(వైఎస్సార్‌పీ సభ్యులచే అంతరాయం)

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి)ః అధ్యక్షా, ఈ హౌస్‌లో డెమోక్రసీ వుంది కాని జగనోక్రసీ లేదులేండి.

(వైఎస్సార్‌పీ సభ్యులచే తీవ్ర అభ్యంతరాలు)

Yes, I will come back. I will come back to the system.

(వైఎస్సార్‌పీ సభ్యులచే అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్ః నెహ్రూ గారూ, Kinldy be cool.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి)ః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడైనా, ముఖ్యమంత్రి గారైనా, మెంబర్స్ అయినా, ఎవరైనప్పటికీ కూడా హౌస్‌లో రూల్స్ పాటించాలి. రూల్స్ వున్నాయి. కౌల్ అండ్ షక్దర్ వున్నాయి. పార్లమెంటరీ ప్రాక్టీసెస్ వున్నాయి. ప్రొసీజర్ వుంది. పార్లమెంటరీ ప్రొసీజర్ ఫాలో కావాలి తప్ప నా సొంత రూల్స్ పాటించండి.... నేను చెప్పినట్లుగానే హౌస్ నడవాలన్నది కరెక్ట్ కాదు.

అధ్యక్షా.... హౌస్ మీరు చెప్పినట్లుగా నడవదు. హౌస్ రూల్స్ ప్రకారంగా నడుస్తుంది. ఇక్కడ జగనోక్రసీ లేదు. ఎందుచేతంటే ఇక్కడ డెమోక్రసీయే వుంది. డెమోక్రసీ ప్రకారం

ఎస్టాబ్లిష్ చేసిన ఈ శాసనసభకు రూల్స్ వున్నాయి. అదేవిధంగా కౌల్ అండ్ షక్దర్ వుంది. పార్లమెంటరీ ప్రాక్టీసెస్ వున్నాయి. ట్రెడిషన్స్ వున్నాయి. అవన్నీ కాదని నేను చెప్పినట్లుగానే హౌస్ నడవాలంటే నడవదు.

అధ్యక్షా. ఒకసారి ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వాలని చెప్పినపుడు, ఆ మేరకు మీకు నోటీస్ ఇచ్చినప్పుడు కొద్ది క్షణాలలోనే స్టేట్‌మెంట్ ఇవ్వబోతూ వుంటే కావాలనే, రాజకీయం చేయాలనే ఉద్దేశంతో మాత్రమే వీళ్లు నోటీసు ఇస్తున్నారు. నాకు తెలియక అడుగుతున్నాను. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దాని మీద డిస్కషన్ కావాలని ఎవరైనా నోటీసు ఇస్తారు తప్ప ముందుగానే డిస్కషన్ కావాలని రూల్ 53 క్రింద ఎవరూ నోటీసు ఇవ్వరు. కొత్త విధానాలన్నీ పాటిస్తున్నారు. అలాంటివన్నీ లోటస్‌పాండ్‌లో పెట్టుకొని డిస్కస్ చేసుకుంటే బాగుంటుంది తప్ప ఇక్కడ కాదు. ఇక్కడ రూల్స్ వుంటాయి. మీరందరు కూడా రాజ్యాంగానికి కట్టుబడి వుంటామని, ఇక్కడి రూల్స్‌కి కట్టుబడి వుంటామని ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యాంగానికి, రూల్స్‌కి కట్టుబడకుండా మీ ఇష్టమొచ్చినట్లు హౌస్‌లో బిహేవ్ చేయడానికి వీలు లేదు. స్పీకర్ గారికి సర్వ అధికారాలున్నాయి. అందుచేత మేం ప్రభుత్వం తరఫున ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ఇన్‌ఫర్మేషన్ ఇచ్చాం. నోటీసు ఇచ్చాం. ఆ స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు నోటీసు ఇస్తారా, డిస్కషన్ కావాలంటారా, ఏమంటారనేది, అప్పుడు మీ కోరికలు చెప్పాలి తప్ప, ఇప్పుడు కాదనేది మనకున్న పార్లమెంటరీ సాంప్రదాయం చాలా స్పష్టంగా చెబుతున్నది. అందుచేత మేం ఇంకా స్టేట్‌మెంట్ ఇవ్వకుండానే వాళ్లేదో నోటీసివ్వడం, ఆ నోటీసు మీద ఇక్కడ రాద్ధాంతం చేయడానికి తయారవడం, ఏదో విధంగా రాష్ట్రంలో మరోసారి చిచ్చురగిలించాలనే తాపత్రయం, ప్రయత్నమే తప్ప మరొకటి కాదు. వీళ్లకు నిజంగా ఈ రాష్ట్ర కేపిటల్ మీద కాని, ఈ రాష్ట్ర అభివృద్ధి మీద కాని, జాతి అభివృద్ధి మీద కాని చిత్తశుద్ధివుంటే ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత వాళ్లు అనుకున్న రీతిలో రెయిజ్ చేయమనండి. దానికి ప్రభుత్వం సరియైన పద్ధతిలో సమాధానం చెబుతుంది.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం..... నినాదాలు )

మిస్టర్ స్పీకర్ః Please go back to your seats. ప్రతి ఒక్కరికీ హక్కుంటుంది. కాదనడం లేదు. But you should not interrupt the house. He quoted the rule position. Please go back to your seats. (ఆ సందర్భంగా వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి స్పీకర్ పోడియవం వద్దకు చేరుకుని స్పీకర్‌తో వాదనకు దిగారు.)

(Interruptions)

మిస్టర్ స్పీకర్‌ః శ్రీకాంత్ రెడ్డి గారూ, What rule says to interrupt like this. (వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ మరియు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి గారలు పోడియం వద్దకు వెళ్లి స్పీకర్‌తో వాదనకు దిగారు.)

మిస్టర్ స్పీకర్‌ః What rule says to interrupt like this? No, everything is followed. You are interrupting the business. Please go back to your seats. డెప్యూటీ లీడర్ మీరు. మీరు కూడా ట్రెడిషన్స్ ఫాలో కాకపోతే ఎట్లా? What do you want. Please go back to your seats.

…

(Interruptions)

("నారా, నారాయణ రాజధాని కాదు, సామాన్యుడి రాజధాని కావాలి" అని రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శించసాగారు)

(Interruptions)

("ఒక్కొక్క శాసనసభ్యుడు రెండున్నర లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు" అని శ్రీ కె.సర్వేశ్వరరావు అన్నారు)

మిస్టర్ స్పీకర్‌ః నెహ్రూ గారూ, డిప్యూటీ లీడర్‌గా మీరు కూడా రూల్స్ పాటించకపోతే ఎలా? Please go back to your seats. You also have to obey certain rules and regulations of the House.

(Interruptions)

("రాష్ట్ర రాజధానిపై చర్చ జరగాలి" అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER:Please resume your seats.

(పోడియం వద్ద ఉన్న శ్రీ జ్యోతుల నెహ్రూ, శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి దొడ్డిదారిన వచ్చిన మంత్రి గారు మాట్లాడుతున్నారని అన్నారు)

(Interruptions)

మీకు అవకాశం వస్తుంది. మీరు కూడా మాట్లాడవచ్చు. Srikanth Reddy garu, Please remember, on par with the treasury benches we are giving opportunity to you.

మీరు ఉపయోగించుకోకపోతే నేనేమి చేయాలి? On par with the treasury benches we are giving you the opportunity. వారితోబాటు సమాన అవకాశం మీకు ఇస్తున్నాను.

(Interruptions)

మీరు ఇలా మాట్లాడకండి. మీకు అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడండి. Making a statement is a prerogative of the Minister or Chief Minister. You cannot deny that.

(Interruptions)

(అవహేళనగా మాట్లాడుతుంటే మాకు కష్టంగా ఉందని శ్రీ కె.విశ్వేశ్వర్‌రెడ్డి పోడియం వద్ద ఉండి అన్నారు)

Visweswar Reddy garu, Please don't make a derogatory statement against the Minister. No, I am interested in the dignity of the house. మీరు అలా మాట్లాడవద్దు. I am interested in the business of the House. Please, Don't make derogatory statements above against the chair. Please control yourself.

(Interruptions)

("మా అభ్యర్థనను వినండి సార్" అని శ్రీ జ్యోతుల నెహ్రూ గౌరవసభాపతిని కోరసాగారు)

మీరు మాట్లాడే పద్ధతిని మీరే ఆలోచించుకోవాలి. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారూ.

SRI YANAMALA RAMAKRISHNUDU (Finance & Legislative Affairs Minister): I appeal to the Members.

("సభ ఆర్డర్‌లో పెట్టకుండా మాట్లాడించడం ఇపుడే చూస్తున్నాం" అని శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డి అన్నారు)

మిస్టర్ స్పీకర్: మీరు మీ సభ్యులను సీట్లకు వెళ్లమని చెప్పండి. ఇంతకు ముందు నెహ్రూ గారికి, రామచంద్రారెడ్డి గారికి చెప్పాను.

SRI YANAMALA RAMAKRISHNUDU(Finance & Legislative Affairs Minister): I appeal to the Members...........

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద నుంచి తమ సీట్లకు వెళ్లారు)

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి): అధ్యక్షా,ప్రభుత్వం ఏమి ప్రకటన చేస్తుందో తెలియకుండా గొడవ చేయడం బాగాలేదు. ప్రకటన చేసిన తరవాత వారికి కావలసినది అడగవచ్చు. I appeal to the Deputy Leader to take his seat. సభాపతి గారు అనుమతిస్తే మాట్లాడండి, అందులో తప్పు ఏమీ లేదు. I appeal to the Members to take their seats. If speaker permits, you can speak. వారు వాయిదా తీర్మానం ఇచ్చారు, దానిని మీరు తిరస్కరించారు. ప్రభుత్వం తరపున ప్రకటన చేస్తున్నామని చెప్పిన తరవాత ప్రకటన చేసేవరకు ప్రతిపక్షం ఓపిక పట్టాల్సిన అవసరముంది. తరవాత వారికి కావలసినది వారు డిమాండ్ చేయవచ్చు.

(అంతరాయం)

ప్రభుత్వం ప్రకటన చేసిన తరవాత మీరు అనుకొనే డిమాండ్ చేయవచ్చు. అందులో తప్పు ఏమీ లేదు. ప్రభుత్వం ఏమి చెప్పాలో అది చెబుతుంది. మీరిచ్చిన వాయిదా తీర్మానం తరవాత మీరు సభాపతి గారి మీద వత్తిడి తెచ్చి మీరు కావాలనుకున్నదే కావాలని పట్టుబట్టడం కరెక్ట్ కాదు. మేం ప్రకటన చేసిన తరవాత మీరు లేవనెత్తాలనుకున్న డిమాండ్ చెప్పండి. మీ డిమాండ్‌కు మేం సమాధానం ఇచ్చేవరకు ఓపిక పట్టాలి. అంతవరకు వేచి ఉండకపోతే ఎలా? Let the business of the House goes on.

శ్రీ జ్యోతుల నెహ్రూ(జగ్గంపేట): అధ్యక్షా, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు *** గురించి చెప్పారు. ఇలా వారు ఈ సభలో మాట్లాడడం రెండో సారి. ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఉపనాయకుడిగా ఉన్న నన్ను ఇప్పటికి రెండుసార్లు అవమానపరచే ప్రయత్నం చేశారు. ఇవాళ సాక్షాత్తూ ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారిని అవమానపరచే విధంగా పదజాలాన్ని ఉపయోగించారు. ఈ *** ఎక్కడ నుంచి వచ్చాయి. ఈయన మేధాసంపత్తి నుంచి పుట్టుకొచ్చిన *** ఇవాళ నేను ప్రజలతో తిరస్కరించచబడి ఈ సభకు రాలేదు. మేం ప్రజామోదంతో ప్రజాప్రతినిధిగా ఎన్నికై శాసనసభలో ఉన్నాం. రాజ్యాంగం కల్పించిన వెసులుబాటు ద్వారా దొడ్డిదారిన వచ్చి నాయకుడి ప్రాపకంతో మంత్రి పదవి అనుభవిస్తూ సాటి శాసనసభ్యులను అవమానపరచే విధంగా వ్యవహరించడం ఏ విధంగా న్యాయమో ఒకసారి ఆలోచించాలి. దానికి ఆయన క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఉంది. ఆ విషయాన్ని మేం మీ విజ్ఞతకే వదలివేస్తున్నాం. ప్రధాన ప్రతిపక్ష నాయకుడి ఉద్దేశిస్తూ మాట్లాడినందున ఆ పదజాలాన్ని రికార్డుల నుంచి తొలగించాల్సిన అవసరముంది కాబట్టి దాని మీద మాకు న్యాయం చేయమని కోరుతున్నాను.

MR.SPEAKER: Nehru garu, I will go on record. If there is any derogatory comments they will be removed from the records.

*** Expunged as ordered by the Chair

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి): (మైక్ లేకుండా) చర్చ జరగకుండా ప్రభుత్వం ప్రకటన చేయకూడదు. ఆ విషయం చెప్పకుండా మమ్మల్ని కూర్చోమన్నారు.

శ్రీ జ్యోతుల నెహ్రూ(జగ్గంపేట): అధ్యక్షా, ఇపుడు మేం సంప్రదాయం పాటించమని కోరాం. అత్యంత కీలకమైన, ప్రధానమైన అంశాన్ని మేం చర్చకు తీసుకురావాలని అడుగుతున్నాం. ఒక పక్షంగా మాకు అవకాశమివ్వమని కోరడం లేదు. ఈ శాసనసభలో ఉన్న 175 మంది శాసనసభ్యుల అభిప్రాయం తెలుసుకోండి. తద్వారా ఒక నిర్ణయానికి గౌరవ ముఖ్యమంత్రి గారిని రమ్మనండి. దానికి సంపూర్ణంగా మేం సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. అయితే అభిప్రాయసేకరణ చేసిన తరవాత సభలో కూలంకషంగా చర్చ జరిగిన తరవాత ప్రభుత్వం ప్రకటన చేస్తే, దానికి మేం కట్టుబడకపోతే అపుడు మీరు మమ్మల్ని నిందించండి. ఇపుడు మేం కోరేది న్యాయబద్ధమైన విధానాలు. గత శాసనసభలో జరిగిన సంప్రదాయలను, ఈ సభ ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని మేం కోరడం జరిగింది. ఇది న్యాయం కాదంటారా? సంప్రదాయం కాదంటారా?

మిస్టర్ స్పీకర్: నెహ్రూ గారూ, మనకు సంప్రదాయాలు, రూల్స్ అవసరమే. అవన్నీ మన ముందున్నాయి. ఈ సభలో కొత్తవారు కొంత మంది ఉన్నారు. చాలా మంది పాతవారున్నారు. A statement may be made by Minister or Chief Minister. It will be according to the rules. మీరు కావాలంటే అడగవచ్చు, చెప్పవచ్చు. అంతే తప్ప మీరు చెప్పిందే జరగాలని పట్టుబట్టడం, వత్తిడి చేయడం సంప్రదాయం కాదు. మనకు సంప్రదాయాలు, నియమాలతోబాటు హక్కులు కూడా ఉన్నాయి. అంతే తప్ప Don't dictate the chair. Don't dictate the business. Now let us go to the Question Hour.

శ్రీ జ్యోతుల నెహ్రూ(జగ్గంపేట): అధ్యక్షా, అలా అనడం న్యాయం కాదు. మేం డిక్టేట్ చేయడం లేదు, అభ్యర్థిస్తున్నాం.

MR.SPEAKER: Now, Minister for Legislative Affiars.

(YSRCP members rushed to the podium)

(Interruptions from Sri Jyothula Nehru)

మీరు మాట్లాడారు కదా! అందరూ ప్రశాంతంగా కూర్చున్నారు. ఎవరైనా మాట్లాడితే మీరు అంతరాయం కలిగిస్తున్నారు. Is it the convention?

(Interruptions)

మీరు మాట్లాడుతున్నప్పుడు అందరూ ప్రశాంతంగా కూర్చున్నారు.

(Interruptions from Sri Jyothula Nehru)

మీరు గాని, మీ నాయకుడు గానీ ఎపుడు అవకాశం అడిగితే అవకాశం ఇవ్వలేదో చెప్పండి.

(మా హక్కులు పరిరక్షించండి అని శ్రీ జ్యోతుల నెహ్రూ అన్నారు.)

మీరు మాట్లాడుతుంటే అధికారపక్ష సభ్యులందరూ కూర్చున్నారు. అధికారపక్షం మాట్లాడితే మీరు ఆందోళన చేస్తున్నారు.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి)ః అధ్యక్షా, నేను మాట్లాడిన పదాలు ఏవీ అన్‌పార్లమెంటరీ కాదు. అన్‌పార్లమెంటరీ అయితే తొలగించే అధికారం మీకుంది.

(అంతరాయం)

వాటిని రికార్డులలోకి వెళ్లకుండా చూడండి. నేను వాడిన పదం డెమోక్రసీ. ఈ సభలో డెమోక్రసీ ఉంది, జగనోక్రసీ లేదని నేను మరొకసారి రీయిటరేట్ చేస్తున్నాను. మీ ఇష్టం వచ్చినట్లు జరగడానికి ఇది మీ హౌస్ కాదు, మీ లోటస్ పాండ్ కాదు, మీ ఇడుపులపాయ కూడా కాదు. సభ నడవడానికి చట్టం, ఒక పద్ధతి ఉంది. మీరందరూ రాజ్యాంగపరంగా ఎన్నికయ్యారని డిప్యూటీ లీడర్ చెబుతున్నారు. రూల్స్‌కు, రాజ్యాంగానికి అనుగుణంగా మీరు ప్రమాణస్వీకారం చేశారు కానీ రూల్స్‌కు, రాజ్యాంగానికి, ప్రమాణస్వీకారానికి వారు కట్టుబడరు. మా ఇష్టం వచ్చినట్లు సభ నడవాలని వారు డిమాండ్ చేయడం కరెక్ట్ కాదు. మీరు ఓపికతో ఎదురుచూడండి. ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసిన తరవాత మీరు మీకు కావలసినది డిమాండ్ చేయవచ్చు. ప్రకటన ఇవ్వకుండా ఈ సభను మీ చేతుల్లోకి తీసుకోవడం అంటే it is not Jaganocracy అని మరొకసారి రీయిటరేట్ చేస్తున్నాను.

...

(వైఎస్ఆర్‌సీపీ సభ్యులు కొంత మంది వెల్‌లో, కొంత మంది పోడియం వద్ద "రాజధానిపై చర్చ జరగాలి, చర్చ తరువాతే ప్రకటన ఉండాలి" అని నినాదాలు చేయసాగారు)

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి(శ్రీకాళహస్తి)ః అధ్యక్షా, వాళ్లు సభను జరగనీయకుండా చేయాలని ముందుగానే నిర్ణయించుకున్నారు. That is your decision. అది తప్పు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు అధికారికంగా ప్రకటన చేస్తారు. వాళ్ల నాయకులు గానీ అందరూ నాయకులు దేశభక్తితో పార్లమెంటులో ఏమని చెప్పారంటే అయ్యా అధికార పక్షం వాళ్లు

రాజధాని అంశం మీద నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అంతేగానీ మీతో చర్చించి చేయమని ఎక్కడా చెప్పలేదు. కానీ సభ జరుగుతంది కాబట్టి నేను సభలోనే ఒక స్టేట్‌మెంటు ఇస్తాను, బయట స్టేట్‌మెంటు ఇవ్వకూడదని చెప్పారు. దానిని మీరు అభినందించాల్సింది పోయి ఈ విధంగా ప్లకార్డులను తీసుకుని వస్తున్నారు. అంటే ముందుగానే మీరు నిర్ణయించుకున్నారు. అధ్యక్షా, మిమ్మల్ని నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. మేము వినలేకుండా ఉన్నాము. ఆ విధంగా వాళ్లు మాట్లాడుతూ మొగుణ్ణి కొట్టి మొగసాలకెక్కినట్లుగా వాళ్ల వ్యవహారం ఉంది. వాళ్లు తప్పుగా మాట్లాడుతూ మా నాయకుడి గురించి తప్పుగా మాట్లాడుతున్నారని చెప్పడం తప్పు. ముఖ్యమంత్రి గారిని అభినందించాల్సింది పోయి ఆయన స్టేట్‌మెంటు ఇవ్వకుండానే అపోజిషన్ లీడర్ ఏదేదో మాట్లాడుతున్నారు? We have to respect the Leader of the House as well as the Opposition Leader. కనీసం ఆయనకు బెంగుళూరు వెళ్లడానికి కూడా అనుమతి ఇవ్వలేదు. అటువంటి వ్యక్తి అపోజిషన్ లీడర్‌గా ఉండటం it is shameful on the part of the Government. సభలో అటువంటి నిబంధనలుంటే తప్పని నేను చెబుతున్నాను.

("రాజధానిపై చర్చ జరగాలి" అనే నినాదాల కొనసాగింపు)

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, వాళ్లు మాట్లాడినంతసేపూ అన్ని విషయాలు మేము విన్నాము. నెహ్రూ గారు మాట్లాడుతూ రామకృష్ణుడు గారు అడ్డదారిలో వచ్చి మంత్రి పదవి తెచ్చుకున్నారు క్షమాపణ చెప్పాలని అంటున్నారు. అడ్డదారిలో రాలేదు. గౌరవ మంత్రి రామకృష్ణుడు గారు ప్రజాస్వామ్యంలో ఆరుసార్లు ఎంఎల్ఏగా గెలిచారు. మీ నాయకుడు నిన్న గాక మొన్న గెలిచి వచ్చాడు. రామకృష్ణుడి గారి స్థాయికి మీ నాయకుడు వెళ్లాలంటే ఎన్నో తరాలు పడుతుంది. వాళ్ల వాదనలో పస లేదని బయట నుంచి వాళ్లకు చీటీలు వస్తున్నాయి. "మీరు తీసుకున్న వ్యవహారం చాలా ఇబ్బందిగా ఉంది, ప్రజలు ఛీ కొడుతున్నారు, దీనిని మీరు డైవర్ట్ చేయాలి" అని బయట నుంచి చీటీలు వస్తే ఈ సబ్జెక్టుని డైవర్ట్ చేసి రామకృష్ణుడి గారి అంశాన్ని తీసుకు వచ్చారు. ఇప్పటికైనా సరే ప్రజల యొక్క ఆలోచనలు తెలుసుకోండి. బయట జరుగుతున్న వ్యవహారాలు తెలుసుకోండి. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంది. మీనాన్న గారు ఆరోజు 1999వ సంవత్సరంలో ఈ రాష్ట్రాన్ని విడగొట్టడానికి మొట్టమొదటి బీజం వేసి ప్రజలకు తీరని అన్యాయం చేశారు. మళ్లీ ఈరోజు తెలుగు వారి మధ్యన మరలా చిచ్చు రగిల్చి రావణకాష్టంలాగా తయారు చేయాలనుకుంటున్నావు. ఇది మంచి పద్ధతి కాదు. నువ్వు తెలుసుకో. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వెళ్లాలి. ఈరోజు 13 జిల్లాలకు ఎక్కడైతే సెంటర్ ప్లేస్ ఉంటుందో ఎక్కడైతే ప్రజలందరికీ అనుకూలంగా ఉంటుందో అక్కడ రాజధాని నిర్ణయం చేసుకోవలసిన అవసరం ఉంటుంది. నేను ఫలానా ప్రాంతంలో భూములు కొన్నాను. మా నాయకులందరూ భూములు కొన్నారు. అక్కడే రాజధాని పెట్టాలంటే మీ తరం కాదు, మీ బాబు తరం కూడా కాదు. నువ్వు ఎంతసేపు ఈ రకంగా చేసినా సరే మేము ప్రజాస్వామ్యబద్ధంగా, 13 జిల్లాల్లో ఉన్న ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగే విధంగా అనేకమైన

ఆలోచనలు చేశాము. రాష్ట్ర రాజధాని ఎక్కడుండాలి, 13 జిల్లాలను ఏరకంగా అభివృద్ధి చేయాలి, రాయలసీమను ఏ రకంగా అభివృద్ధి చేయాలి ఒక స్పష్టమైన విధానంతో శాసన సభలో చంద్రబాబు నాయుడు గారు ఒక ప్రకటన చేస్తానంటే దానిని మీరు స్వాగతించాలి. అందులో ఏవైనా లోటుపాట్లుంటే, ఇంకా మీప్రాంతానికి అభివృద్ధి కావాలంటే మీకు ఆలోచనలుంటే తెలియచేయండి. అది సరిచేసుకుని ముందుకు వెళతాం తప్ప మేము ఎక్కడ భూములు కొన్నామో, మాకు ఎక్కడ ఆస్తులు ఉన్నాయో అక్కడే మీరు రాజధాని పెట్టండని అడిగే నైతిక హక్కు ఈరోజు ప్రతిపక్ష పార్టీకి లేదు. మీరు ఈరోజు శాసన సభలో వ్యవహరించిన తీరు గానీ బయట వ్యవహరిస్తున్న తీరు గానీ ఈ రాష్ట్రం ప్రశాంతంగా ఉండకూడదని. మీ ఆలోచన మీ నాయకత్వం అంతా ఫ్యాక్షన్ మైండ్‌తో వెళుతోంది.*** ఎప్పుడూ ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడడు. రాష్ట్రంలో ఎప్పుడూ గొడవలు జరుగుతుంటే *** సంతోషంగా ఉంటుంది. అటువంటి *** మన ప్రతిపక్ష పార్టీకి నాయకుడిగా ఉండటం మన *** నేను ఈరోజు తెలియచేస్తున్నాను.

(వెల్‌లో, పోడియం వద్దనున్న వైఎస్‌ఆర్‌సీపీ సభ్యుల నినాదాల కొనసాగింపు – సభకు తీవ్ర అంతరాయం)

MR.SPEAKER: The House stands adjourned for fifteen minutes.

**(Then the House adjourned at 9.35 a.m for fifteen minutes)**

...

**(విరామం తర్వాత సభ తిరిగి ఉ.గం 10.20 లకు సమావేశమైనది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

**MR.SPEAKER: Question Hour is postponed.**

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)ః (మైక్ లేకుండా) దీని మీద ఏమి నిర్ణయం తీసుకున్నారో చెప్పండి సార్.

శ్రీ కె. సర్వేశ్వరరావు(అరకు వ్యాలీ) ః (మైక్ లేకుండా) రాజధాని విషయం చెప్పండి సార్.

*** Expunged as ordered by the Chair

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)॰ (మైక్ లేకుండా) మేము క్లియర్‌గా రూల్ పొజిషన్ చెప్పాము సార్. ఒక్కసారి స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత మాట్లాడేది ఏమీ ఉండదు సార్, చర్చ తర్వాత స్టేట్‌మెంట్ అడుగుతున్నాం సార్, రూల్స్‌లో ఉన్నదే మేము అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్ ః స్టేట్‌మెంట్ తర్వాత you can raise your subject.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)॰ (మైకు లేకుండా) స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత చర్చించి ప్రయోజనం ఉండదు సార్.

శ్రీ భూమా నాగిరెడ్డి (నంద్యాల)॰ (మైకు లేకుండా) సభ సాంప్రదాయాలను పాటించండి సార్.

MR.SPEAKER: I told answer to your question.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)॰ (మైకు లేకుండా) రాజధాని ఎప్పుడు వస్తుందని ప్రజానీకం ఎదురు చూస్తున్నారు సార్.

శ్రీ భూమా నాగిరెడ్డి (నంద్యాల)॰ (మైకు లేకుండా) సభ్యులందరికీ అవకాశం ఇవ్వండి సార్.

MR.SPEAKER: Please go back to your seats.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి ' రాజధాని పై.. చర్చ జరగాలి.. ' అంటూ నినాదాలు చేశారు.)

MR.SPEAKER: Please go back to your seats. దయచేసి కూర్చోండి.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి ' చర్చ తర్వాతే రాజధానిని ప్రకటించాలి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి ' అంటూ నినాదాలు చేశారు.)

MR.SPEAKER: Please go back to your seats.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి ' రాజధాని పై.. చర్చ జరగాలి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి.. అంటూ మరియు రాజధాని పై ఏకాభిప్రాయాన్ని.. తీసుకోవాలి ..' అంటూ నినాదాలు చేశారు.)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, ఈ రోజు సభా హక్కులకు భంగం కలిగే విధంగా కార్యాచరణ నడవడం చాలా దురదృష్టకరం. మేము ఒక్కటే చెబుతున్నాం ఏదైనా సరే సభాసాంప్రదాయాల ప్రకారం సభ నడవాల్సి ఉంది. ఈరోజున క్వశ్చన్ అవర్‌ని కూడా రద్దు చేసే దురదృష్టకరమైన సంఘటన జరగడం చాలా బాధాకరం. మేము ఒక్కటే చెబుతున్నాం, ఈరోజు ఇక్కడ వీరి వ్యవహారశైలి ఎలా ఉందంటే, నాకు ఒక సామెత గుర్తుకొస్తుంది. ఒక మంచి పాఠశాలలో బాగా చదువుకునే మంచి విద్యార్థులు ఉన్నారు. ఆ పాఠశాలలో ఒక విద్యార్థిని క్రొత్తగా జాయిన్ చేశారు.  మూడు నెలలు తర్వాత ఫలితాలు తలక్రిందులయ్యాయి. ఏమిట్రా ఏమి జరిగింది? మన మంచి పాఠశాలలో చదువుకునే విద్యార్థులందరూ పాడైపోతున్నారని వాకబు చేస్తే, ఆ కొత్త పిల్లాడు వచ్చి ఏమి చేస్తున్నాడో ఆలోచన చేశారు. ఆయన చిల్లర జేబు దొంగతనాలు చేసేవాడు, ఇంట్లో డబ్బులు తీసుకొని వెళ్లేవాడు, అల్లరి చిల్లర పనులన్నీ చేసేవాడు, అటువంటి అబ్బాయి జాయినైన తర్వాత వీళ్లను కూడా చెట్ల క్రిందకు తీసుకెళ్లి పాడుచేశాడు. జగన్మోహన్‌రెడ్డి గారి వ్యవహార శైలి కూడా ఆ అల్లరి చిల్లరి పిల్లాడి మాదిరిగా ఉంది తప్ప, చక్కగా పరిపాలన చేసుకునే విధంగా, చక్కగా విధానాలను నేర్చుకునే విధంగా లేదు.  సాక్షి పేపర్లో, సాక్షి ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రతి రోజు ప్రింటింగ్ చేయడం ఇక్కడి తెచ్చి దానిని ప్రజెంట్ చేయడం. ఆ సాక్షి పత్రిక అవినీతి అక్రమాల డబ్బులో నుండి పుట్టిన పత్రిక, దీనికి మాత్రం పనికొస్తుంది. మేము అడుగుతున్నాం, ఎస్.. డిబేట్ చేద్దాం, ముఖ్యమంత్రి గారు ప్రకటన చేసిన తర్వాత డిబేట్ చేయండి, కావాలంటే ఓటింగును కూడా నిర్వహిద్దాం, రాష్ట్ర ప్రజలకు ఎవరేమి చెబుతారో చూద్దాం. అంతేగానీ, ప్రతిరోజు సభను ఈ విధంగా స్థంభింపజేస్తూ మా అందరి హక్కులను హరించడం సరైన విధానం కాదు. జగన్మోహన్‌రెడ్డి గారి వ్యవహారశైలి ఆపార్టీ పతనానికి దారితీయబోతుందని నేను తెలియజేస్తున్నాను.

ఇప్పటికైనా సక్రమంగా నేర్చుకోండి. దయచేసి మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చొని చర్చించండి, మీ అభిప్రాయాలను చెప్పండి. రాష్ట్ర వ్యాప్తంగా అభిప్రాయాలు ఉన్నాయి. శివరామకృష్ణన్ రిపోర్టు ఉంది.  ఆ రిపోర్టులో ఏమి చెప్పారో ఉంది. ఎక్స్‌పర్ట్ కమిటీలు ఉన్నాయి. అందరూ చెప్పిన సందేశాల ప్రకారమే నిర్ణయాలు జరుగుతాయి. అంతేగానీ జగన్మోహన్‌రెడ్డి గారి ఎస్టేట్‌లో జరిగే కార్యక్రమం కాదు ఇది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజలందరికీ సంబంధించిన అంశం. ఇడుపులపాయకు సంబంధించింది కాదు, పులివెందులకు సంబంధించింది అంతకంటే కాదు.

(అంతరాయం)

పాపం అమాయకులు బలైపోతార్రా తమ్ముళ్ళూ.. బలైపోతారు.. అనుభవరాహిత్యంతో మీ నాయకుడు మిమ్మల్ని బలిపశువులను చేస్తున్నాడు. మీ రాజకీయ భవిష్యత్తు అంధకారబంధం

కాబోతుంది. దయచేసి మీరైనా తెలుసుకోండి. (వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీ నాయకుడు నాయకత్వంలో ఇలాటి వ్యవహారాలను చేస్తే చరిత్ర లేకుండా పోతారు. మరలా ఈ హౌసులో అడుగు పెట్టే అర్హతను కోల్పోతారు జాగ్రత్త సుమా.. మేము ఒక్కటే చెబుతున్నాం డిస్కస్ చేయండి, డిబేట్ చేయండి, కేంద్రంగా ఒక మంచి ప్రదేశంలో రాజధాని కావాలా.. లేక ఇడుపులపాయ కావాలా.. జగన్మోహన్‌రెడ్డి కోరుకున్న, ఆస్తులు ఉన్నచోట, వ్యాన్‌పిక్ దగ్గర కావాలా.. నిర్ణయం చేద్దాం. ముందు డిబేట్ జరగాలి. ముఖ్యమంత్రి గారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. మీరంతా కూడా.. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా, సభలో ఎలాంటి తీర్మానాన్ని ప్రవేశపెట్టకుండానే ఈ విధమైన ఆందోళన చేసి, సభను స్థంభింపజేసే సాంప్రదాయం ఎక్కడ నుంచి వచ్చింది. అయ్యా..సలహాదార్లు ఆయనకు సరిగ్గా సలహా చెప్పండి. అనుభవరాహిత్యంలో కొట్టుకుపోతున్న ఆ పెద్ద మనిషికి సలహా చెప్పి, ఈ పోడియం దగ్గరకు వచ్చే సాంప్రదాయాన్ని ఆపాలి. అవసరమైతే కఠిన చర్యలు తీసుకోమని నేను గౌరవ సభాపతి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. శ్రావణ్‌కుమార్ (తాడికొండ): అధ్యక్షా, ఈరోజున సహచర శాసనసభ్యులు సాంప్రదాయాల గురించి రూల్స్ గురించి చెబుతున్నారు. తేడా ఒక్కటే కనిపిస్తుంది. స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత చర్చించడమా లేక చర్చించిన తర్వాత స్టేట్‌మెంట్ ఇవ్వడమా అనేది అభిప్రాయబేధం తప్ప, ఇందులో పెద్ద తేడా ఏమి మాకు కనిపించడం లేదు. గుర్తు పెట్టుకోవాల్సిన అంశం ఒకటి ఉంది. గౌరవ ప్రతిపక్ష ఉపనాయకులు మాట్లాడుతూ రెండు అంశాలను ప్రస్తావించారు.

...

అంతేగాకుండా గౌరవ ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులైన శ్రీ యనమల రామకృష్ణుడు గారిని ఉద్దేశించి సభకు దొడ్డిదారిన వచ్చినట్టుగా ప్రతిపక్షపార్టీ సభ్యులు మాట్లాడినారు. ఈ సందర్భంగా నేను సభను ఒక విషయం గురించి అడుగుతున్నాను. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సబ్జెక్ట్‌ను చదువుకునే రోజుల్లో శాసన పరిషత్ మరియు శాసన సభ రెండు కూడా సమాన అంగాలనే విషయం అందరికి తెలిసిందే. అలాగే పార్లమెంట్ నందు కూడా లోక్‌సభ మరియు రాజ్యసభ అని రెండు సభలుంటాయి. కొంత మంది (లోక్‌సభ) సభ్యులు నేరుగా ప్రజలతో ఎన్నికకాబడతారు.

**(ప్రతిపక్షపార్టీ సభ్యులైన సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, భూమా నాగిరెడ్డి, యం.మణిగాంధి, శ్రీమతి జి.చరితా రెడ్డి, శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీ వై.ఎస్.రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు రాజధాని ప్రకటనకు సంబంధించిన ప్లకార్డ్స్ చేతబూని పోడియం దగ్గర మరియు వెల్ వద్ద నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)**

మరి కొంత మంది (రాజ్యసభ) సభ్యులు వివిధ రాష్ట్రాల్లోని శాసనసభ మరియు శాసనపరిషత్ సభ్యుల చేత ఎన్నుకోబడతారు. అదే తరహాలో గతంలో శ్రీ కె.రోశయ్య గారు ఎమ్మెల్సీగా ఉండి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అదే విధంగా డా.మన్మోహన్‌సింగ్ గారు కూడా రాజ్యసభ సభ్యులుగా ఉంటూనే భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అంతకు మునుపు కూడా మొట్టమొదటిసారి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధి గారు కూడా రాజ్యసభ సభ్యులుగా ఉన్న తరుణంలోనే భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సంఘటన బహుశా అందరికి గుర్తు ఉంటుంది. ఈనాడు శ్రీ యనమల రామకృష్ణుడు గారిని పట్టుకుని నామినేటెడ్ మంత్రి అని కించపర్చేవిధంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు సభలో ప్రస్తావించడంలోని ఆలోచన సరళి ఏమిటి? బలహీనవర్గాల నాయకుడిని కించపర్చాలనే ఉద్దేశంతో ఈనాటి ప్రతిపక్షం ఉన్నట్టుగా దోహదపడుతోంది. ఇంత పెద్ద సాంప్రదాయమున్న ప్రజాస్వామ్యవ్యవస్థలో, పార్లమెంటరీ డెమాక్రసీలో కచ్చితంగా ఇరు సభల్లో ఎక్కడి నుంచి ఎన్నికైనప్పటికి "ఎన్నికైనట్టే" గానీ, నామినేటెడ్ కాదనే సంగతి గౌరవ సభ్యులకు తెలియడం లేదనే విషయాన్ని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అంతేకాదు ఈరోజున శ్రీ యనమల రామకృష్ణుడు గారు గతంలో ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా శాసనసభకు ఎన్నికైనారు. ఉప నాయకుడిగా, ఆర్థిక శాఖామత్యులుగా, సభాపతిగా, శాసనపరిషత్ నందు ప్రతిపక్షపార్టీ నాయకుడిగా గతంలో విధులు నిర్వహించిన సంగతిని ప్రతిపక్షపార్టీ సభ్యులు మరచిపోయినట్టున్నారు. ఆయనకు తెలిసినట్టుగా సభ సాంప్రదాయాలు ఇక్కడున్న ప్రతిపక్షపార్టీ సభ్యులకెవరికి తెలియదు.

**(వెల్ నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం)**

ఈ సందర్భంగా ఈనాటి పరిస్థితి గురించి ఒకసారి మననం చేసుకోవాల్సిన అవసరముంది. ప్రపంచంలోనే ఒక పెద్ద నియంత ఒకాయన ఉన్నారు.

**("ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి" అంటూ నినాదాలు చేస్తూ ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)**

ఆయన మీద ఒక పుస్తకం కూడా ప్రచురితమైంది. "రైజ్ అండ్ ఫాల్" అనే పుస్తకంలో 'ఉగాండ' దేశంలో "ఈది అమీన్" అనే ఒక నియంత పరిపాలించేవాడు. ఆ నియంత పరిపాలన గురించి పుస్తకం చూసినా, సినిమా చూసినా అందరికి తెలుస్తుంది. ఉగాండ దేశానికి ప్రక్కనున్న దేశమైన టాంజనీయ దేశం తగాదాకు రాకపోతే ఏమైంది మనమే అటువైపుకు వెళ్లి గొడవ చేద్దామనే ప్రపోజ్ చేసి యుద్దాలు చేసిన నియంత మనకు గుర్తుకు వస్తున్నారు. "అవతలి వ్యక్తులు తగాదాలకు రానప్పుడు మనమే వెళ్లి తగాదాపడదాం" అనే ధోరణి ప్రతిపక్షపార్టీ సభ్యుల్లో చాలా స్పష్టంగా కనబడుతోంది. ఈ సందర్భాన్ని చూస్తే, నియంతలు ప్రపంచ చరిత్రలో పడిపోయారు తప్ప ఎప్పటికైనా కేవలం ప్రజాస్వామ్యమే ప్రజాస్వామ్య దేశంలో నిలుస్తుంది. ప్రపంచ చరిత్రలో

నియంతకు ఎప్పటికి గెలుపు లేదు. మన పొరుగునున్న పాకిస్థాన్ దేశంలో గానీ, వేరే ఇతర దేశాల్లో గానీ నియంతలు కచ్చితంగా పడిపోయారనేది ముమ్మాటికి సత్యం. ఈ అవకాశం కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం కొనసాగింపు)**

MR SPEAKER: Please resume your seats. Let the House continue. Please go back to your seats. Please be seated. Yes... Srinivasulu garu.....

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం): స్పీకర్ సార్, రాష్ట్రం రెండు ముక్కలైన తరువాత చిన్న రాష్ట్రంలో అనేక ప్రజా సమస్యలున్నాయి. కానీ ఆ ప్రజాసమస్యలేవి ఈరోజున శాసనసభలో చర్చకు రాకుండా, ఇంకా రాజధాని నిర్మాణమే జరగకుండా, రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయం పట్ల సహకరించకుండా అనేక రూపాల్లో నిర్మాణాత్మకమైన ప్రతిపక్షపాత్రను పోషించాల్సిన ప్రతిపక్షపార్టీ ఈరోజున సభలో అడుగుతీస్తే ప్రజాస్వామ్యాన్ని అంతం చేసే విధంగా, అడుగడుగున ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, శాసనసభ నియమాలను, నిబంధనలను తుంగలో త్రొక్కి ఇష్టారాజ్యంగా, ఏకపక్షంగా నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తున్న తీరు రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఇది సరైన సాంప్రదాయం కాదు. రాష్ట్రంలో అనేక ప్రజాసమస్యలున్నాయి. దయచేసి చర్చకు సహకరించండి. అన్ని అంశాలను సభలో చర్చిద్దాం. గౌరవ ముఖ్యమంత్రి గారు రాజధానిపైన సభలో ప్రకటన చేసిన తరువాత చర్చకు అవకాశం ఉన్నప్పటికి దాన్ని సద్వినియోగం చేసుకోకుండా ఏకపక్షంగా ఈరోజున గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు చేస్తున్న వ్యవహారం ప్రజాస్వామ్యానికి ఒక మాయని మచ్చలాంటిది. ఇట్లాంటి వ్యవహారాలను ప్రజలెవరు హర్షించబోరు. షెడ్యూల్ 9, 10 అంశాలున్నాయి. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీఇంబర్స్‌మెంట్ అంశంలో గానీ, ఫీజు నిర్ధారణ సంబంధించిన అంశాల్లో గానీ స్పష్టత రాలేదు. తద్వారా విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడింది. అట్లాగే అధికారుల విభజన జరగలేదు. స్టేట్ క్యాడర్ అధికారుల విభజన కూడా జరగలేదు. రాష్ట్ర విభజనకు సంబంధించి ఇంకా తుది రూపం రాలేదు. అయినప్పటికి కూడా ప్రతిపక్షం ఈరోజున కావాలని రాద్ధాంతం చేస్తోంది. కాబట్టి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు మీ హిపోక్రసి మాని, జగడోక్రసి నుంచి బయటపడి, "డెమోక్రసి" లోకి రండి. అట్లా రాకపోతే మీ నియంతృత్వపోకడలను, మీ ఏకపక్ష విధానాలను ప్రజలెంత మాత్రం క్షమించరు. ఇప్పటికే మూడు నెలల క్రితం ప్రజలు మీకు బుద్ధిచెప్పారు. భవిష్యత్‌లో కూడా మళ్లీ బుద్ధిచెబుతారు. నూతన ప్రభుత్వం ఏర్పడి ఇంకా తొంభై రోజులు గడవక ముందే ఈ విధంగా ప్రభుత్వాన్ని కావాలని ఇబ్బందిపెట్టాలనే ధోరణిలో, అప్రజాస్వామిక పద్ధతుల్లో ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరు బాగుగా లేదు. దయచేసి గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్లి కూర్చొని సభ సజావుగా జరిగేట్టుగా సహకరించాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం కొనసాగింపు)**

శ్రీ పితాని సత్యనారాయణ(ఆచంట): అధ్యక్షా, ఈనాడు సభ సాంప్రదాయాల్ని కాలరాస్తూ, సభలో జరగవల్సిన అంశాన్ని ప్రక్కదారి మళ్లించేందుకు ప్రతిపక్షం ప్రాధాన్యం ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రతిపక్షపార్టీకి సంబంధించిన అంశాలనే సభలో లేవనెత్తాలనే ధోరణిలో ప్రతిపక్షం ఉన్నట్టుగా కనబడుతోంది. కానీ సభలో గౌరవ సభాపతి గారి రూలింగ్‌కు అనుగుణంగానే అధికార, ప్రతిపక్షాలు నడుచుకోవాల్సిఉంది. నూతన రాజధాని నిర్మాణం నిమిత్తమై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శివరామకృష్ణన్ కమిటీ నివేదిక సభలో మన దగ్గర ఉంది. కేంద్ర ప్రభుత్వానికి సదరు కమిటీ ఇచ్చిన నివేదికకు సంబంధించిన పూర్తి సారాంశం కూడా వెబ్‌సైట్‌లో ఉంచడం జరిగింది. రాష్ట్ర కేబినెట్‌లో రాజధానికి సంబంధించిన అంశాన్ని చర్చించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు అత్యున్నతమైన నిర్ణయానికి అనుగుణంగా సభలో చేసే ప్రకటన చేయబోతున్న సమయంలో ప్రతిపక్షం అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. పదమూడు జిల్లాలకు సంబంధించిన 175 మంది గౌరవ శాసనసభ్యులు ఈ సభలో ఉన్నారు. అదే విధంగా శాసనపరిషత్ సభ్యులు, 25 మంది గౌరవ పార్లమెంట్ సభ్యులు, ఇతర రాజ్యసభ సభ్యులు రాష్ట్రానికి సంబంధించిన వారు ఉన్నారు. అనేక అంశాల మీద, ఆయా ప్రాంతాల మీద వారికున్న అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రాధాన్యతను సంతరించుకున్న రాజధాని ఏర్పాటుకు సంబంధించిన ప్రకటనను గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో చేయబోతున్నారు. ప్రకటన తరువాత అంశానికి సంబంధించిన చర్చ సభలో చేస్తే ప్రయోజనం ఉంటుందని నేను భావిస్తున్నాను. ఒక నిర్ణయం వెలువడిన తరువాతే, అందలి లోటుపాట్లను గురించి సభలో చర్చించడానికి ఆస్కారం ఉంటుంది. నూతన రాష్ట్ర రాజధానికి సంబంధించిన అంశం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధానాంశం. పదమూడు జిల్లాల ప్రజానీకం, ప్రజాప్రతినిధులు వారి వారి ప్రాంతాల్లో రాజధాని ఏర్పాటు కావాలనే ధోరణిలో ఉన్నమాట వాస్తవమే. ఉమ్మడిగా ఉండి రాష్ట్ర విభజన తరువాత తలెత్తిన సమస్యలు, అంశాలకు సంబంధించిన పూర్తి విషయాలు మనకు తెలుసు. మళ్లీ అట్లాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఆచి, తూచి రాష్ట్ర ప్రభుత్వం అడుగులేస్తోంది. అందుకు ప్రతిపక్షం సహకరించాలి. గౌరవ సభానాయకుడి నూతన రాజధానికి సంబంధించిన ప్రకటన అనంతరం చర్చ చేపడితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. కానీ ఈనాడు సభలో గౌరవ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు గానీ, వారి పార్టీ గౌరవ సభ్యులు చేస్తున్న ఆలోచన, వ్యవహారశైలి సమంజసంగా లేదు. పరిస్థితిని అర్థం చేసుకుని గౌరవ ప్రతిపక్షం సభకు సహకరించాలని తమరిద్వారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR SPEAKER: Please resume your seats. Let the House continue. Please go back to your seats. Please be seated. Pithala Sujatha garu.....

శ్రీమతి పీతల సుజాత(చింతలపూడి): అధ్యక్షా, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టి ఈరోజుకు 89 రోజులైంది. ఈనాటికి కూడా మనకింకా (ఐఏయస్, ఐపియస్, ఐపియస్) క్యాడర్ ఆఫీసర్స్ పొజిషన్ ఒక కొలిక్కి రాలేదు. అలాగే రాష్ట్ర క్యాడర్ ఉద్యోగస్తుల పొజిషన్ ఒక కొలిక్కి రాలేదు. అదే విధంగా మనకు రావల్సిన స్పెషల్ స్టాటస్ తదితర వెసులుబాట్లు కూడా ఇంకా కేంద్ర ప్రభుత్వం నుంచి అందలేదు. ప్రతిపక్షపార్టీకి ఏదో కొంపలంటుకుపోయినట్టుగా సభలో వ్యవహరిస్తోంది. లోటస్‌పాండ్‌లో చేసిన ఏకపక్ష నిర్ణయాలన్ని కూడా అసెంబ్లీలో కూడా చేయాలనే విధంగా ప్రతిపక్షం వ్యవహరిస్తే అందుకు చట్టాలు సహించవు. మనమందరం డెమాక్రసీలో ఉన్నాం. ఇవాళ గౌరవ ప్రతిపక్షనాయకుడి తీరు చూస్తే,*** అంతా అసెంబ్లీలో ఉపయోగించి, వాళ్లనుకున్నట్టుగానే సభలో ప్రవర్తించాలనుకుంటున్నారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించడం మన రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా అందరం భావించాలి. పదమూడు జిల్లాలకు మధ్యలో రాష్ట్ర రాజధాని నిర్మాణం జరిగితే పదమూడు జిల్లాల ప్రజలకు సమన్యాయం జరుగడమే గాకుండా రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుంది. అలాగాకుండా ప్రతిపక్షపార్టీకి చెందిన సభ్యులు వారి వారి కుటుంబీకులు ఎక్కడెక్కడైతే ఆస్తులు, భూములు కొనుగోలు చేశారో, అదే విధంగా ప్రతిపక్షాన్ని ప్రోత్సహిస్తున్న వారందరూ ఏయే ప్రాంతాల్లో భూములు, ఆస్తులు కొనుక్కున్నారో, వాటిని కాపాడడం కోసం వాళ్లకావల్సిన చోటే రాష్ట్ర రాజధాని నిర్మాణం జరగాలని కోరుకోవడం ఎంత వరకు సమంజసం? పదమూడు జిల్లాలు అభివృద్ధి చెందాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షం సభ సాంప్రదాయలకు వ్యతిరేకంగా సభలో వ్యవహరిస్తున్నారు. కచ్చితంగా ప్రతిపక్షసభ్యులకు సంస్కృతి, సాంప్రదాయాలు తెలిస్తే బాగుండేది. పరిపక్వతలేని ఒక ప్రతిపక్షనాయకుడిని పెట్టుకుని, గౌరవ సభ్యులు కూడా విచ్చలవిడిగా అసెంబ్లీని తప్పుదోవపట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. కచ్చితంగా మనం సభ సాంప్రదాయాలను గౌరవించాల్సి ఉంది. గౌరవ సభా నాయకుడు నూతన రాష్ట్ర రాజధానికి సంబంధించిన ప్రకటన సభలోచేసిన తరువాత వారికేమైనా డౌట్లుంటే నివృత్తి చేసుకోవాలి. ప్రకటన చేయడానికే గౌరవ ముఖ్యమంత్రి గారికి అవకాశం కల్పించకుండా సభను ప్రతిపక్షం అడ్డుకోవాలి చూడడం వారి యొక్క నిరంకుశత్వానికి నిదర్శనంగా తెలియజేస్తున్నాను. దయచేసి గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రద్ధగా కూర్చోని గౌరవ సభా నాయకుడు చేసే రాజధాని ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన పాఠాన్ని వినాల్సిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు "we want justice" అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

...

*** Expunged as ordered by the Chair

(At this stage, the Hon'ble Members belonging to YSRCP continued to raise the slogan of "We want justice" in front of the Podium)

ఎస్‌విఎస్‌ఎన్.వర్మ (పిఠాపురం): అధ్యక్షా, ఈరోజు కొత్త రాష్ట్రం ఆవిర్భవించడం, 13జిల్లాల రాష్ట్ర ప్రజలు రాష్ట్రాభివృద్ధిని ఆకాంక్షిస్తూ వారి ఆలోచన మేరకు, అభీష్టం మేరకు అందరికీ ఉపయోగపడే విధంగా రాజధాని ప్రకటన చేయడం ముఖ్యమంత్రిగారి హక్కు. ప్రతిపక్షాలు వారి అమూల్యమైన సలహాలు ఇవ్వాలి. వారు ఎలాగున్నారంటే రాజశేఖరరెడ్డి గారి హాయాంలో రింగురోడ్స్‌ను ఎలాగు కావాలంటే అలాగు త్రిప్పుకున్నారో అలా రాజధానిని త్రిప్పుకోవాలనే ఉద్దేశ్యంతో వైఎస్‌ఆర్.పార్టీ నాయకులు ఉన్నారు. ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉండగా అటువంటి కార్యక్రమాలు జరిగే పరిస్థితి ఉండదు. అంతే కాకుండా వేల, వందల కోట్ల రూపాయలతో వచ్చే పరిశ్రమలను కూడా మన రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి పంపాలన్న దురుద్దేశ్యంతో ఈరోజు వైఎస్‌ఆర్. పార్టీ నాయకులు రాష్ట్రానికి వచ్చే పారిశ్రామికులను భయభ్రాంతులు చేయాలని ఈ విధంగా సభను అడ్డుకుంటున్నారు.

(interruptions by YSRCP Members)

మరొక విషయం ఏమంటే ఆఖరుకు వైఎస్‌ఆర్.పార్టీ నాయకులు సిబిఐ. కేసులకు కూడా ముందు చర్చపెట్టి తరువాత సిబిఐ. కేసులు పెట్టాలనే ఆలోచన చేసే విధంగా వైఎస్‌ఆర్. పార్టీ ఉందని మీ అందరికి మనవి చేస్తున్నాను. పోలవరం విషయంలో వైఎస్‌ఆర్.పార్టీ ఏరోజు కూడా సలహాలు ఇవ్వాలని కానీ, చర్చించాలని కానీ, మన రాష్ట్రానికి ముఖ్యమైన ప్రాజెక్టు తీసుకు రావాలని కూడా ముఖ్యమంత్రి గారిని అడిగిన పాపాన పోలేదు. అదే విధంగా అసెంబ్లీలో జరిగిన విషయాలన్నింటిలో కూడా ప్రజలకు అనుకూలమైన ఏ చర్చలో కూడా పాల్గొనలేదని మీకు తెలియజేస్తున్నాను.

అటువంటి వీరు, మన రాష్ట్రం ఏవిధంగా అభివృద్ధి చెందకుండా అడ్డుపడుతున్నారు. ఈ రాష్ట్రాన్ని వెనక్కు తీసుకు వెళ్లాలనే ఆలోచన చేస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో 13 జిల్లాలు అభివృద్ధి చెంది నవ్యాంధ్రప్రదేశ్‌గా ఏర్పడతాయి. అదేవిధంగా ఆయన ప్రకటన చేసే రాజధాని కూడా 13జిల్లాల ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ప్రారిశ్రామికీకరణకు ఉపయోగపడే విధంగా చేయడం జరుగుతుంది. మీకు దమ్ము , ధైర్యం ఉంటే చర్చలో పాల్గొనండి. చర్చలో పాల్గొని మంచి సలహాలివ్వండి. సలహాలు తీసుకుంటాం. కానీ ఈ విధంగా సభను అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు. ఆఖరుకు వైఎస్‌ఆర్.పార్టీ సభ్యులు సిబిఐ. కేసులను కూడా చర్చకు పెట్టమనే పరిస్థితికి దిగజారుతారని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Please go back to your seats. Palle Raghunatha Reddy garu.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, వైఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి గానీ, ఈ వైఎస్ఆర్.కాంగ్రెస్ పార్టీకి కానీ, ఈ చట్టాలమీద గౌరవం లేదు. శాసనసభ మీద విశ్వాసం లేదు. నమ్మకం అంతకన్నా లేదు. సభా సాంప్రదాయాలను పూర్తిగా తుంగలో తొక్కుతున్నారు. వాటిని పాటించడం లేదు. ఎంతో విలువైన సమయాన్ని వృధ్థా చేస్తున్నారు. ఇంకా రెండు రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ రెండు రోజుల్లో ప్రజలకు సంబంధించిన అతి ముఖ్యమైన సమస్యలు త్రాగునీరు మీద కానీ, కరువు కానీ, రైతుల యొక్క సమస్యలు మీద కానీ, మహిళ సమస్యల మీద కానీ ఇంకా చర్చించలేదు. పరిష్కార మార్గాలు చూడలేదు.

(At this stage, the Hon'ble Members belonging to YSR CP continued to raise the slogan of "We want justice" repeatedly in front of the Podium)

MR. SPEAKER: Please go back to your seats. Please.

విలువైన సమయాన్ని లేని దానికి, పోయిన దానికి వృధ్థా చేస్తున్నారు. వీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ఈ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయితేనే మా బ్రతుకులు బాగుపడతాయి. మా ఉద్యోగస్తులకు జీతాలొస్తాయి. అనే ఉద్దేశ్యంతో ప్రజలు నీరాజనం పట్టారు. ప్రజలు నమ్మకం ఉంచారు. విశ్వాసం ఉంచారు. గౌరవం ఇచ్చారు. అభిమానం ఉంచారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేశారు. అంతేకానీ దౌర్జన్యవాదులు, అవినీతిపరులు ఈ రాష్ట్రానికి వస్తే, ఈ రాష్ట్రం భ్రష్టుపట్టి పోతుంది. సర్వవిధాలా నాశనం అయిపోతుందనే భయంతో ఓట్లు వేశారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మేండేట్ పెట్టారు.

అటువంటి రాజకీయ దురంధురినికి, పరిపాలనాదక్షునికి, ఈ రాష్ట్రంలో ఎక్కడ రాజధాని ఏర్పాటు చేస్తే అన్నీ ప్రాంతాల ప్రజలకు న్యాయం జరుగుతుందో, ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చో ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియదని ఈ రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారు. కాబట్టి అన్నీ ప్రాంతాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏ ప్రాంతంలో ఏ ఇండస్ట్రీ పెట్టాలా, ఏ ప్రాంతంలో ఏ ఎడ్యుకేషన్ పెట్టాలా, ఏ ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఉంచాలా అన్నింటినీ ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటారు. అందుకే స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. స్టేట్‌మెంట్‌పై వీళ్లకు ఏమైనా అభిప్రాయం ఉంటే దానిమీద మాట్లాడవచ్చు. అంతే కానీ ఈ విధంగా అడ్డు తగలడం కరెక్ట్ అయిన పద్ధతి కాదు. ఈ రాష్ట్రంలోని ప్రజలు ఏ మాత్రం హర్షించ లేరు. ఈ ప్రతిపక్షం యొక్క బాధ్యత సరిగా లేదు.

బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నారు. కారణం ఏమంటే ఈ రోజున రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బంది కరంగా ఉంది. ఎన్నో కష్టాలు, నష్టాలు, బాదలు సమస్యలతో ఈ ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం నుండి మన రాష్ట్రం ప్రత్యేక గుర్తింపును పొందడం కానీ, పరిశ్రమలు కానీ, కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు కానీ రాబట్టడంలో ఈ ప్రతిపక్షం బాధ్యత వహించడం లేదు. వారేమి పట్టించుకోవడం లేదు. అదే విధంగా ఈ రాష్ట్రంలో 7 మిషన్లు ఏర్పాటు చేయాలని, 5 గ్రిడ్స్ ఏర్పాటు చేయాలని, 4 కాంపెయిన్ సెట్స్ పెట్టాలని ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, పారిశ్రామిక పరంగా అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయాలని, ఈ రాష్ట్ర ఐటి హబ్‌గా, ఎడ్యుకేషనల్ హబ్‌గా, ఇండస్ట్రీయల్ హబ్‌గా మార్చాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు నాయుడు గారు ఉంటే ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీయాలి, ఏ విధంగా శాంతి భద్రతలు లోపం చేయాలనే ఆలోచనతో ఉన్నారు.

వైఎస్‌జగన్మోహన్ రెడ్డి గారు ఎటువంటి పరిస్థితుల్లోనూ తాను ముఖ్యమంత్రిని కావాలి అని ప్రయత్నం చేశారు. ఈ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై ఆలోచన చేయలేదు. ఈ రాష్ట్ర ప్రజల బాగు కూడా ఆలోచించలేదు. వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఒకటే ఆలోచించారు, ఎటువంటి పరిస్థితుల్లో తాను ముఖ్యమంత్రిని కావాలి. తనపై ఉన్న కేసులు కొట్టేయించుకోవాలి, సంపాదించుకోవాలనే ఆలోచనతో ప్రయత్నం చేశారు. ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. ప్రజలు మిమ్మల్ని ప్రతిపక్ష స్థానంలో ఉంచారు. ఇదే విధంగా ప్రవర్తిస్తే ప్రతిపక్ష స్థానం కూడా కోల్పోతారు. ఇప్పుడైనా ప్రజలయొక్క సమశ్యలు దృష్టిలో ఉంచుకొని దీనిని విరమించుకొని స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత డిస్కషన్‌లో పాల్గొనండి. ప్రజలు మిమ్మల్ని హర్షించరు. తప్పకుండా తగిన మూల్యం చెల్లిస్తారు. చరిత్రలో చరిత్ర హీనులుగా నిలిచిపోతారు అని గుర్తుచేస్తూ, స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఈ చర్చలో పాల్గొన వలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

(At this stage, the Hon'ble Members belonging to YSR CP continued to raise the slogan of "We want justice" repeatedly in front of the Podium of the Hon'ble Speaker.)

**MR. SPEAKER: Please be seated. All the pending demands are deemed to have been moved.**

## DEMANDS FOR GRANTS

**SRI K. ATCHANNAIDU: (MINISTER FOR LABOUR AND EMPLOYMENT, FACTORIES, YOUTH AND SPORTS, SKILL DEVELOPMENT AND ENTREPRENEURSHIP) Sir, I beg to move:**

**"That the Government be granted a sum not exceeding Rs. 276,02,11,000/- under Demand No. XX (20) – Labour and Employment"**

**SRI P. MANIKYALA RAO: (MINISTER FOR ENDOWSMENTS): Sir, I beg to move:**

**"That the Government be granted a sum not exceeding Rs. 44,45,06,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments."**

**SRI B. GOPALAKRISHNA REDDY: (MINISTER FOR ENVIRONMENT AND FORESTS, SCIENCE AND TECHNOLOGY AND CO-OPERATION): Sir, I beg to move:**

**"That the Government be granted a sum not exceeding Rs. 418,47,08,000/- under Demand No. XXIX (29) – Forests, Science, Technology and Environment."**

**SRI N. CHANDRABABU NAIDU (CHIEF MINISTER) Sir, I beg to move:**

**"That the Government be granted a sum not exceeding Rs. 614, 50,83,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce"**

**"That the Government be granted a sum not exceeding Rs. 112,97,54,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art & Culture."**

**"That the Government be granted a sum not exceeding Rs. 1,59,92,000/- under Demand No. XL (40) – Public Enterprises."**

**SRI PALLE RAGHUNATHA REDDY(MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS) Sir, I beg to move:**

**"That the Government be granted a sum not exceeding Rs. 110,80,87,000/- under Demand No. XXXIX (39)-Information Technology & Communications"**

**MR. SPEAKER: Demands moved.**

The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 10.47A.M for 15 minutes)

* * *

**(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉ. 11.04 ని.లకు సమావేశమయింది.)**
**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

(సభ ప్రారంభం కాగానే వై.ఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సభ్యులు తమ తమ సీట్ల వద్ద నిలబడి "శివరామకృష్ణన్ కమిటీ రిపోర్ట్‌పై శాసనసభలో చర్చించాలి'', "రియల్ ఎస్టేట్ రాజధాని కాదు – రియల్ రాజధాని కావాలి'', "రాష్ట్ర రాజధాని అంశంపై శాసనసభలో ఓటింగ్ పెట్టాలి'', "రాష్ట్ర రాజధాని అంశంపై శాసనసభ్యుల అభిప్రాయాలను తీసుకోవాలి'', "నారా, నారాయణ రాజధాని కాదు– సామాన్యుడి రాజధాని కావాలి'' అన్న ప్లకార్డులను గౌరవ సభాపతికి చూపించారు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. జగన్మోహన్‌రెడ్డిగారూ మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి)ః అధ్యక్షా, ఇందాక కూడా గౌరవ సభ్యులకు, ప్రతిపక్షనాయకులుకు అప్పీలు చేశాను. గౌరవ ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు ఇప్పుడు ఇస్తారు. ఆ స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత, దాంట్లో కంటెంట్స్ చూసిన తర్వాత మీరు ఏవిధంగా డిమాండ్ చేస్తారో, ఆ విధంగా చేయండి తప్ప, ఈవిధంగా స్టేట్‌మెంటు ఇచ్చేటప్పుడు అడ్డు పడటం కరెక్ట్ కాదు. I once again, sincerely appeal to the Leader of the Opposition and the Members to have patience to hear the Statement to be given by the Hon'ble Chief Minister.

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. జగన్మోహన్‌రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఎక్కడైనా రాజధాని వంటి ఇంత ప్రాధాన్యమైన అంశం మీద మాట్లాడేటప్పుడు, మొదట చర్చ జరగాలి, దాని తర్వాత ఓటింగ్ జరగాలి, దాని తర్వాత స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారూ ఇంతకుముందే మీరు చెప్పారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః 1953వ సంవత్సరంలో ఏవిధంగా జరిగిందో అప్పటి సంప్రదాయాన్ని పక్కనపెట్టేసి, నాకు ముహూర్తం టైం అయిపోయింది, నేను ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చేస్తున్నాను, ఆ తర్వాత మీరు చర్చించుకోండి అనటం, అసలు నిజంగా

డెమొక్రసీలో మనం ఉన్నామా లేదా అన్నది పునరాలోచించుకోవలసిన అవసరం ఉంది. ఇది ఏ రకంగా న్యాయమూ అని అడుగుతున్నాను. ఇది కరెక్ట్ కాదు.

మిస్టర్ స్పీకర్ః కృష్ణమూర్తిగారు.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి (పత్తికొండ)ః 1953వ సంవత్సరంలో అసెంబ్లీ లేదు. అప్పట్లో ఎక్కడో ఇంట్లో కూర్చొని చర్చలు జరిగాయి. ఆ చర్చలకు విలువ లేదు. ఆ రోజుల్లో కూడా ఎక్కడో చెప్పారు, ఎక్కడో రాజధానిని పెట్టారు. పెద్ద మనుషులందరూ కూర్చొని, అందరూ నిర్ణయించిన తర్వాతనే జరిగింది. అసెంబ్లీ ఉన్నప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత చర్చలు జరగాలి. ఇప్పుడు మా నాయకుడు స్టేట్‌మెంట్ ఇస్తారు. సైలెంట్‌గా ఉండి, డిబేట్ చేస్తే చేసుకోండి, వద్దనటం లేదు.

మిస్టర్ స్పీకర్ః శ్రీకాంత్‌రెడ్డి గారూ.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి(రాయచోటి)ః అధ్యక్షా, మేం ప్రజాస్వామ్యబద్ధంగా, గౌరవ మంత్రులుగాని, అందరూ "మేం స్టేట్‌మెంట్ ఇస్తాం, చర్చ జరుపుకోండి'' అని అంటున్నారు. "స్టేట్‌మెంట్ ఇచ్చే ముందు చర్చ జరగాలి'' అని మేం అంటున్నాం. రూల్ పొజిషన్‌లో క్లియర్‌గా కోట్‌చేసి ఉంది, స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత ఎటువంటి మార్పులు ఉండవు అని అన్నప్పుడు, గౌరవ ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత జరిగే ఆ చర్చకు విలువేముంటుంది? ఒక స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత ఏ మార్పులూ ఉండవు అనుకున్నప్పుడు ఇక ఏరకమైన చర్చ జరపాలో మీరే ఆలోచించండి. రూల్ పొజిషన్‌ను కోట్ చేసే మిమ్మల్ని అడిగాము. చర్చ జరిగిన తర్వాత, ఓటింగ్ జరిగిన తర్వాత స్టేట్‌మెంట్‌ను ఇవ్వమనండి.

MR. SPEAKER: Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి)ః అధ్యక్షా, ఒక స్టేట్‌మెంట్ ఇస్తామని రూలు 338 కింద మేం నోటీసు ఇచ్చాం. అది Government prerogative. ఒకవేళ ప్రతిపక్షం దానిపై చర్చించాలని అనుకొంటే మళ్లీ నోటీసు ఇవ్వాలి. ఎందుచేతనంటే మీరు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ స్టేట్‌మెంట్‌మీద డిబేట్ జరగాలని మీరనుకుంటే, స్టేట్‌మెంట్ ఇచ్చాక మీరు మళ్ళీ నోటీసు ఇవ్వాలి. అట్లా కాకుండా రివర్స్‌లో స్టేట్‌మెంట్ ఇవ్వకుండానే ముందే నోటీస్ ఇచ్చి, చర్చ జరపాలి అనే సంప్రదాయం ఎక్కడా లేదు. అసలు మన రూల్స్ కూడా పర్మిట్ చేయటం లేదు. అందుచేత Once again I request the Leader of the Opposition and other Members of the Opposition to have patience, to hear the Statement.

…

మిస్టర్ స్పీకర్‌ః ఇప్పుడు ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారు.

(వెల్‌లో, పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు ముక్తకంఠంతో వియ్ వాంట్ జస్టిస్, వియ్ వాంట్ జస్టిస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది.)

(రాష్ట్ర రాజధాని అంశంపై శాసన సభలో సభ్యుల అభిప్రాయాలు తీసుకోవాలి; సింగపూర్ కాదు-సీమాంధ్ర కావాలి; ఆంధ్రప్రదేశ్ రాజధానిపై శాసనసభలో చర్చ జరగాలి; శివరామకృష్ణన్ రిపోర్టుపై శాసనసభలో చర్చ జరగాలి; నారా, నారాయణ రాజధాని కాదు - సామాన్యుడి రాజధాని కావాలి; రియల్ ఎస్టేట్ రాజధాని కాదు-రియల్ రాజధాని కావాలి; రాజధాని అంశంపై శాసనసభలో ఓటింగ్ నిర్వహించాలి; వ్యవసాయ భూముల్లో కాదు-ప్రభుత్వ భూముల్లో రాజధాని కావాలి. వంటి ప్లకార్డులు చేబూని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో, పోడియం వద్ద నిలబడి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(వెల్‌లో, పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు " *** పాలన నశించాలి; *** పాలన నశించాలి; ఇలాంటి అధికారపక్షం ఎప్పుడూ చూడలేదు; పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని అంతం చేశారు; వెన్నుపోటు రాజకీయాలు నశించాలి- ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి" వంటి నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం)ః అధ్యక్షా, నేను ప్రతిపక్షాల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. సాంప్రదాయమేమంటే, ముందుగా నేను ఒక స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత వాళ్ళు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. ఒక సవరణ అధ్యక్షా, పేజి నెం.18లో 'కర్నూలు'లో, సీరియల్ నెం.3 లో 'New Industrial City at Orvakal', on page 18, under Kurnool, Serial No. 6 should be read as 'Central Cement Manufacturing Hub at Koilakuntla'.

అధ్యక్షా, ఇటీవల జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఆ కేబినెట్ మీటింగ్ 01.09.2014న జరిగింది. ఆ కేబినెట్ మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయం "To locate the Capital City in the Central part of the State around Vijayawada and to go for decentralized development in the State with 3 Mega Cities and 14 Smart Cities. It is proposed to go for land pooling system to be worked out by a Cabinet Sub-Committee."

*** Expunged as ordered by the Chair

(ఈ సమయంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.)

అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాను. ఇందులో చాలా స్పష్టంగా అన్ని జిల్లాలో ఏవిధంగా సమగ్ర అభివృద్ధి చేయబోతున్నామో, అన్ని ప్రాంతాలని ఏవిధంగా అభివృద్ధి చేయబోతున్నామో, దీనిలో చాలా స్పష్టంగా స్టేట్‌మెంట్ ఇచ్చాము. జిల్లాల వారీగా ఏమేమి చేయబోతున్నామనే విషయమై కూడా చాలా స్పష్టత ఇచ్చాను. తెలుగుదేశం ప్రభుత్వ ఉద్దేశ్యం, సమగ్ర అభివృద్ధి జరగాలి, అన్ని జిల్లాల్లో అభివృద్ధి జరగాలి. (ఈ సమయంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.) అందరికీ న్యాయం జరగాలి. ఈరోజు మనం ఒక సంక్షోభంలో ఉన్నాము. వీళ్ళు (ప్రతిపక్షాలు) చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి. ఈరోజు మనం సంక్షోభంలో ఉంటే, ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సహకరించడం మాని, విధ్వంసానికి పాల్పడడం తప్పు. దీన్ని నేను చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. వీళ్ళకు సభ సాంప్రదాయాలు తెలియవు. సభలో స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత చర్చ జరుగుతుంది. మీ ఇంట్లో మీ ఇష్టప్రకారం జరుగుతుంది. కానీ, సభలో మాత్రం సాంప్రదాయాలుంటాయి. అలాంటి సాంప్రదాయాలను ఉల్లంఘించి మాటాడడం సరికాదు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడక మునుపే కర్నూలును రాజధానిగా నిర్ణయించారు. అదికూడా, టంగుటూరి ప్రకాశం పంతులు గారి ఇంట్లో కూర్చొని, కాంగ్రెస్ పార్టీ పెద్దమనుషులు నిర్ణయించారు. దాన్నే అమలు చేశారు. అదే విషయాన్ని మా నాయకుడు శ్రీ కే.ఈ.కృష్ణమూర్తిగారు ఇందాక చెప్పారు.

ఈరోజు మేము అసెంబ్లీలో ఈ అంశాన్ని ఉంచి చర్చ జరపమంటే, చర్చకు ముందుకు రాకుండా, వితండవాదం చేసే పరిస్థితికి వస్తున్నారు. సభానాయకుడిగా నాకొక బాధ్యత ఉంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రజలు స్పష్టమైన మెజారిటీతో గెలిపించారు. (ఈ సమయంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.) ఈ రాష్ట్ర భవిష్యత్తుని ముందుకు తీసుకుపొమ్మని ప్రజలు మమ్మల్ని అడిగారు. మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చొని సలహాలు ఇమ్మన్నారు. మంచి సలహాలు ఇవ్వండి. మేము అమలు చేస్తాం. మీరు చెప్పినట్లు చేయడానికి మేమిక్కడ లేము.

గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇదేమాదిరిగా నేను అభివృద్ధి చేయాలంటే, ప్రతిపక్షం అడ్డుపడింది. ఆరోజు నేను ఇంజనీరింగ్ కాలేజీలు పెడ్దామనుకున్నాను. ఇదేమాదిరిగా ప్రతిపక్షం అడ్డుపడింది. నేను ధైర్యంగా ముందుకు పోయాను. అందుకే ఈరోజు ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. మెడికల్ కాలేజీలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్‌లో ముందుకు పోగలిగింది. ప్రపంచమంతా కూడా తెలుగువారు రాణిస్తున్నారంటే, ఆరోజు మేము తీసుకున్న నిర్ణయమే కారణం. హైదరాబాద్‌లో నేను అభివృద్ధి చేస్తానంటే, ప్రతిపక్షాల వారు

అడ్డుపడ్డారు. రోడ్లు వెడల్పు చేయనీయలేదు. అదేమాదిరిగా ఎయిర్‌పోర్టు రానీయలేదు. నేను ధైర్యంగా ముందుకు పోయాను. అలా ముందుకు పోయాను కాబట్టే, ఈరోజు హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో పెట్టగలిగాం. ఐ.టి.హబ్ గా తయారుచేశామని కూడా మీకు తెలియజేస్తున్నాను.

నేను ప్రతిపక్షాలను ఒకటే కోరుతున్నాను. ఒక నూతనమైన రాజధాని ప్రకటించడం జరిగింది. చర్చకు సహకరించండి. మీకు కూడా అవకాశాలు ఇస్తాం. మీరు మాట్లాడండి. సమాధానం కూడా చెప్తాను. మీకు ఒకటే మార్గం. నేను స్టేట్‌మెంట్ తయారు చేశాను. ఆ స్టేట్‌మెంట్ మీ టేబుల్‌మీద ఉంది. మీరు చదువుకోండి. చర్చ జరపండి. మీరు రాజధానిపై శాసనసభలో చర్చ కావాలంటున్నారు. చర్చ చేయండి. మేము కూడా అదేకదా అడుగుతున్నాం. మీరు చర్చ చేయండి. రాజధాని అనౌన్స్‌మెంట్ అయిపోయింది. చర్చచేయండి. అధ్యక్షా, మేము డిస్కషన్‌కు రమ్మనే కోరుతున్నాం. చర్చ చేయమంటున్నాం. ప్రతిపక్ష నాయకుడికి ఏమి కావాలో అడగమనండి. (ప్రతిపక్షాలనుద్దేశించి) మీకేమి కావాలో చెప్పండి.

అధ్యక్షా, ఇది సభ్యత కాదు. అసెంబ్లీ నడుపుకునే విధానం ఇది కాదు. చాలామంది కొత్త ఎం.ఎల్.ఏ.లు ఉన్నారు. మీకు సభ సాంప్రదాయాలు తెలియకుండా, మీరు ఈమాదిరి ప్రవర్తిస్తే, ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వస్తుంది. అనుభవంలేని వ్యక్తులు వస్తే అసెంబ్లీలో ఇలాగే ఉంటుంది. సభ హుందాతనం తెలియదు. సభ సాంప్రదాయాలు తెలియదు. ఎక్కడికి పోతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. అధ్యక్షా, మీరు అనుమతిస్తే, నేను చర్చ ప్రారంభిస్తాను. నేను ప్రతిపక్ష సభ్యుల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన మీకు ఏమాత్రమున్నా, ఈరాష్ట్రం బాగుపడాలనుకుంటే, మీరూ సూచనలు ఇవ్వండి. బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించొద్దండి. మీరు చెప్పండి. లాస్ట్‌లో నేను సమాధానం ఇస్తాను. మీరు చర్చ చేయాలంటే, చేయండి. అడ్డంపడడం మంచిది కాదు.

(వెల్‌లో, పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యుల పెద్దపెట్టు నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది.)

(గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నంత సేపూ వెల్‌లో, పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు ముక్త కంఠంతో వియ్ వాంట్ జస్టిస్, వియ్ వాంట్ జస్టిస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది.)

(గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నంత సేపూ " *** పాలన నశించాలి; ***

*** Expunged as ordered by the Chair

పాలన నశించాలి; ఇలాంటి అధికార పక్షం ఎప్పుడూ చూడలేదు; పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు; వెన్నుపోటు రాజకీయాలు నశించాలి–ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి" వంటి నినాదాలు చేస్తూ ప్రతిపక్ష సభ్యులు సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు.)

అధ్యక్షా, ఇది ఒక సభానాయకుడిగా హుందాగా ఉండదు. అందుకని, మీరు హౌస్‌ని కంట్రోల్ చేయండి. తరువాత నేను మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్: లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు.

...

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు రాజధాని విషయంపై ప్రకటన ఇవ్వడానికి అవకాశం లేకుండా ప్రతిపక్ష సభ్యులు అడ్డుపడ్డారు. అందులోని ముఖ్యమైన అంశాలు చదవడం జరిగింది. Entire statement is placed on the table of the House. ప్రకటనపై చర్చించాలని ఉంటే చర్చించవచ్చని ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు. వారు సీట్లలో వెళ్ళకుండా పోడియంలో ధర్నాలు చేయడం మంచిది కాదు. ప్రకటనపై చర్చించమని మేము అడుగుతుంటే మాకు చర్చ కావాలని అడుగుతున్నారు, ఇదెక్కడి సంప్రదాయం అధ్యక్షా. మీరు (వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యుల నుద్దేశించి) సీట్లల్లో కూర్చొని, రాజధాని ప్రకటన విషయంలో ఏదైన సందేహాలు ఉంటే అడగండి వాటికి ప్రభుత్వం సమాధానం చెబుతుంది. మేము అడుగుతున్నా సభను స్టాల్ చేయడం సంప్రదాయం కాదు.

(ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'పట్టపగలే ప్రజాస్వామ్యాన్నిఅంతం చేశారు' 'వెన్నుపోటు రాజకీయాలు నశించాలి' అని నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: You are making noise. Please tell what do you want? All the time you want to make discussions. So please go and start the discussion. Yourself or your leader - please go and start the discussion. Are you starting your discussion on the statement? Then please wait for some time. Please go to your seats.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం కొనసాగింపు)

What do you want? Please go back to your seats. Yes, Achennaidu Garu.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి): అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు 'న్యాయం కావాలి', 'న్యాయం కావాలి' అని అడుగుతున్నారు. అంటే రాజధానిని ఇడుపులపాయలో పెట్టామంటారో వారి నాయకుడు చెప్పమనండి. నేను మూడు పర్యాయాల నుంచి ఈ శాసనసభలో ఉన్నాను. ఇటువంటి విచిత్రమైన ప్రతిపక్షాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రశ్న అడుగుతారు, సమాధానం వినకుండా సభ నుంచి వాకౌట్ చేసి వెళుతారు. ఈ రోజు వారి సభ్యులను పోడియం వద్దకు పంపించి 'రాజధాని ప్రకటనపై చర్చ కావాలి', 'రాజధాని ప్రకటనపై చర్చ కావాలి' అని నినాదాలు చేయిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు చర్చించమని కోరినా ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు వెళ్ళి చర్చ కావాలని కోరుతున్నారు. వీరికి అవగాహన ఉందా, వీరు యూనిట్‌గా పనిచేస్తున్నారా, నాయకుడు ఒక తీరులో వెళితే, సభ్యులు ఒక తీరులో వెళుతున్నారు. ఒక సమావేశం పెట్టుకొని శాసనసభలో ఎలా మెలగాలో చర్చించుకోండి. రాజధాని ప్రకటన ఈ రోజు శాసనసభలో పెట్టాం. చర్చించడానికి ఇంతకంటే మంచి సమయం రాదు. ఎన్ని గంటలు చర్చించాలో చర్చించండి. రాజధాని ఇడుపులపాయలో, పులివెందులలో కావాలంటే అడగండి. అది మంచిదా కాదా అని నిర్ణయిందాం. రాష్ట్ర ప్రజలకు, 13 జిల్లాలకు రాజధాని ఏది అనుకూలంగా ఉంటే ఆ ప్రాంతాన్ని పెట్టుకుందాం. స్వార్థం లేకుండా రాజధానిని ముఖ్యమంత్రి గారు చిత్తూరు జిల్లా కుప్పంలో పెట్టుకోవచ్చు కాని మా నాయకునికి ఆ ఆలోచన లేదు. సమగ్రమైన అభివృద్ధి జరగాలి, పరిపాలన మధ్యస్థానం నుంచి జరగాని ఉదారమైన ఆశయంతో మంచి ప్రాంతాన్ని ఎంపిక చేశారు. 13 జిల్లాల ప్రజానీకం, శాసనసభ్యుల, శాసనసభ తరుఫున ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. 13 జిల్లాలను అభివృద్ధి చేయడానికి మీరు చాలెంజ్‌గా తీసుకొని, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్‌కు తీసిపోనిది లేదనే విధంగా తీర్చిదిద్దాలని, దానికి ప్రజలందరూ సహకరిస్తారు. ప్రతిపక్ష నాయకులు దుర్బుద్ధితో, రాష్ట్రం పచ్చగా ఉండకూడదు, ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని, రాష్ట్రం ఎప్పుడూ అశాంతితో ఉండాలని వ్యవహరిస్తున్నారు. ఇది మంచి విధానం కాదు. 13 జిల్లాలలో, ఏ జిల్లాలకు ఎటువంటి అభివృద్ధి చేస్తున్నామని ఒక స్పష్టమైన విధానంతో ఈ రోజు రాజధాని ప్రకటన చేశారు. మీకు (వైఎస్సార్‌సీపీ సభ్యులనుద్దేశించి) ఆంధ్రప్రదేశ్‌పై, ప్రజలపై, అభివృద్ధిపై నమ్మకం, ఆశయం ఉంటే ముఖ్యమంత్రి గారికి సలహాలు ఇవ్వండి. వాటిని తీసుకొని అభివృద్ధిలో ముందుకు వెళ్ళడానికి ప్రయత్నం చేద్దాం. దీనికి సహకరించమని మీ ద్వారా ప్రతిపక్షానికి కోరుతున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల 'వియ్ వాంట్ జస్టీస్' నినాదాలు కొనసాగింపు)

MR.SPEAKER: Yes, Deputy Chief Minister K.E.Krishna Murthy garu.

శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి(పత్తిపాడు): అధ్యక్షా, మేము ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నాం కాబట్టి ఈ ప్రకటనను ప్రజలందరికీ తెలిసేవిధంగా ప్రెస్ పెట్టి విశదీకరించగలం కాని ఈ అల్లరిని

భరించలేకున్నాం. పాలసీ స్టేట్‌మెంట్ సభలో ప్రవేశపెట్టాలి. సభలో ఈ అల్లరిని ఓపికతో భరించి, వీరిన సముదాయించడంలో మీరు శ్రద్ధ తీసుకొని మా ప్రకటనపై చర్చించాలని కోరుతున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల 'హిట్లర్ పరిపాలన నశించాలి' అని నినాదాలు చేయసాగారు)

MR. SPEAKER: Please be seated. Mrunalini garu.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి): అధ్యక్షా, శాసనసభ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిపక్ష సభ్యులు సభను సరిగా జరగనీయడం లేదు. ఈ రోజు సభ ప్రారంభం ఉదయం 9 గంటల నుంచి ప్రశ్నోత్తరాల సమయం కూడా జరగనీయలేదు. ఎంతో విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యతయుతమైన ప్రజాప్రతినిధులమైన మనందరిపై ఉంది. ఈ రోజు ముఖ్యమంత్రి గారు రాజధాని ప్రకటన చేసిన తరువాత, చర్చించాలని ప్రతిపక్షానికి కోరినా గౌరవ శాసనసభలో రోడ్లపై చేసే విధంగా ధర్నాలు చేయడం సమంజసం కాదు. వారు నిజంగా అభివృద్ధిని కాంక్షించే వారైతే ఈ రాజధాని ప్రకటనపై చర్చించాలని కోరుతున్నాను. 13 జిల్లాలలో ఏయే జిల్లాలకు అభివృద్ధి చేశారు, అభివృద్ధి చేయాలనే విషయాలు ఈ నివేదికలో ఇచ్చారు. ఈ నివేదికను చదువుకొని గౌరవ ప్రతిపక్ష సభ్యులు చర్చించాలని కోరుతున్నాను. ఈ రోజు ఇంకా రెండున్నర గంటల సమయం ఉంది. శాసనసభ సమయాన్ని దుర్వినియోగం చేయకుండా సభా సంప్రదాయాల్ని పాటించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాల్సిందిగా గౌరవ ప్రతిపక్ష సభ్యులు  కోరుతున్నాను. ఈ రోజు ఎంతో సంతోషమైన రోజు. మనం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకోవాలి. కొత్త రాజధానిని నిర్మించుకొని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రతిపక్ష సభ్యులకు గుర్తు చేస్తున్నాను.

MR. SPEAKER: Now, the House stands adjourned for 15 minutes.

**(Then the House adjourned at 11.28 A.M. for 15 minutes)**

* * *

**(విరామం అనంతరం సభ మధ్యాహ్నం 12.04 గంటలకు మరల సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మేము ఏదైతే భయపడ్డామో అదే జరిగింది. భయపడడానికి కారణం  మీరు ఎక్కడో కేపిటల్ పెట్టారన్న దానికి భయపడలేదు. విజయవాడలో పెట్టండి లేక గుంటూరులో పెట్టండి లేక ఇంకో చోట  ఇంకో చోట  పెట్టండి. ఇక్కడెవరికీ అభ్యంతరాలు లేవు. కాని మీరు చేసిన తీరుకు భయపడ్డాము. కారణమేమంటే మేం  మొదటి నుంచీ మొట్టమొదటగా చర్చ జరగాలని, చర్చ జరిగిన తరువాత  ప్రకటన రావాలని చెబుతూవున్నాము. మేం భయపడినట్లుగానే ఇవ్వాళ మొదట ప్రకటన చేసేశారు.

తరువాత చర్చ చేయండి అని చెబుతున్నారు. ఇది డెమోక్రసీయేనా అని నేను క్వశ్చన్ చేస్తున్నాను.

అధ్యక్షా, విజయవాడలో కేపిటల్ సిటీ పెట్టడం గురించి మేం మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము. ఎస్..... కారణమేమంటే మన రాష్ట్రం ఇప్పటికే 13 జిల్లాల చిన్న రాష్ట్రమైపోయింది. 13 జిల్లాల ఈ చిన్న రాష్ట్రంలో ఒక ప్రాంతానికి ఒక పాంతానికి మధ్య చిచ్చు పెట్టడం ఇష్టం లేక మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము. అధ్యక్షా, మొట్టమొదటి నుంచి కూడా.....

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, ప్లీజ్..... ప్లీజ్..... స్టేట్‌మెంట్ మీద డిస్కషన్ స్టార్ట్ చేసే ముందు........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః ఎస్ అధ్యక్షా.... స్టేట్‌మెంట్ మీదనే మాట్లాడుతున్నాను. It will take another 3 to 5 minutes అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్ః Ok, speak.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఇవ్వాళ కూడా మేం మొదటినుంచి చెబుతున్నది ఒకటే. కేపిటల్ సిటీని మీరు ఎక్కడన్నా పెట్టండి కాని అలా పెట్టే చోట కనీసం 30వేల ఎకరాలైనా వుండాలని మేం మొదట్నుంచీ చెబుతున్నాము. ఎందుకలా చెబుతున్నామన్న దానికి కూడా కారణాలున్నాయి. ఆ కారణమేమంటే ఆ 30 వేల ఎకరాలు కూడా గవర్నమెంటు ల్యాండే వుంటే గవర్నమెంటే దాని ధరను ఇంత అని ఫిక్స్ చేసే అవకాశముంటుంది. ఇవ్వాళ చదువుకున్న వారు అక్కడ ఉద్యోగానికి వెళ్లి అక్కడ నివాసముండాలంటే అక్కడ అద్దెలు అందుబాటులో వుండాలి. అట్లాగే ఒక సామాన్యుడు అక్కడ ఒక ఫ్లాట్‌ను కొనుగోలు చేసినప్పుడు దానికి సంబంధించి అతను కట్టే ఈఎమ్ఐ అతనికి అందుబాటులో వుండాలనే ఉద్దేశంతో మేం చెప్పాము. కేపిటల్ సిటీ నిర్మాణానికి 30 వేల ఎకరాలు అవసరమవుతాయి కాబట్టి ఆ 30 వేల ఎకరాలు గవర్నమెంటుకు సంబంధించినదే అయివుంటే, ప్రభుత్వమే దాని ధరలను ఫిక్స్ చేసే అవకాశముంటుంది కాబట్టి సామాన్యులకు అక్కడ అద్దెలకు కాని, కొనుగోలుకు కాని ధరలు అందుబాటులో వుంటాయన్న ఉద్దేశంతోనే అలా చెప్పాము. ఇవ్వాళ ల్యాండ్ పూలింగ్ పద్ధతిలోనే మేం వెళుతున్నామనే మాటలు వినిపిస్తుంటే చాలా బాధ అనిపిస్తుంది. ఎందుకంటే ల్యాండ్ పూలింగ్ పద్ధతుల్లో మనంతట మనమే రియల్ ఎస్టేట్‌ను ప్రోత్సహిస్తున్నాము. మనంతట మనమే నయా జమీందార్లను ప్రోత్సహించే పరిస్థితుల్లోకి తీసుకువెళుతున్నాము.(వైఎస్సార్సీపీ సభ్యుల నుంచి షేమ్.... షేమ్... అనే మాటలు వినిపించాయి.)

అధ్యక్షా, ఇప్పుడు చంద్ర బాబు నాయుడుగారు నిర్ణయం తీసుకున్నారు కాబట్టి, డెమోక్రసీలో ఇది కరెక్ట్ కాకపోయినప్పటికీ రాష్ట్రం ఒకటిగా వుండాలని, రాష్ట్రంలో భావోద్వేగాలకు తావివ్వకూడదన్న ఉద్దేశంతో మాకు ఆయన చేసిన పద్ధతి నచ్చకపోయినా still we are participating and still we are constructively giving suggestions అధ్యక్షా. థాంక్యూ.

శ్రీ కె.ఈ. కృష్ణ మూర్తి(పత్తిపాడు)ః అధ్యక్షా, As per the procedure laid down in the book of Kaul and Shakdar , , when a statement on an important matter is made, discussion will be allowed on the same day on which the statement is made.

The other point is; it has also been held that the policy statement should be first made on the Floor of the House, when the House is in session, before releasing the same to the press. కాబట్టి వాళ్లు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత డిస్కషన్ చేస్తే చాలా బాగుంటుందని నేను కౌల్ అండ్ షక్దర్ ప్రొసీజర్స్ గురించి కోట్ చేస్తున్నాను.

...

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ఒక ముఖ్యమైన విషయం మీద మనం ఇక్కడ చర్చించుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 అమలులోకి రావడం, అదే మాదిరిగా మార్చి 1, 2014న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చింది. మన రాష్ట్రానికి నూతన రాజధాని అత్యంత అవసరం, ముఖ్యం. పరిపాలనాపరంగా, ఆర్థికాభివృద్ధిపరంగా, కల్చరల్ ఇంటిగ్రేషన్ పరంగా దీనికి చాలా ప్రాధాన్యత ఉంది. ఈ విషయంలో ఒకసారి చూస్తే, నరేంద్ర మోడీ గారు ప్రధాని గాక మునుపు ఎన్నికల ప్రచారానికి మన రాష్ట్రానికి వచ్చినపుడు చాలా స్పష్టంగా మాట్లాడుతూ న్యూఢిల్లీ కంటె మెరుగైన రాజధాని నిర్మించాలి, ప్రపంచ స్థాయి రాజధాని నగరంగా తయారుచేద్దామని, మీరు కూడా ఎక్కడెక్కడ ఎలాంటి నూతన రాజధానులు వచ్చాయో వాటినన్నింటిని పరిశీలించి, దాని ప్రకారం ముందుకు వెళ్లమని వారు కోరారు. ఈ నిర్ణయం తీసుకోక మునుపు ఒక కసరత్తు కూడా ప్రారంభించాం. ఆ విషయంలో నిపుణులైన కొందరిని సభ్యులుగా నియమించి ఏ విధంగా చేస్తే నూతన రాజధాని తెలుగువారి ప్రతిష్ట పెంచుతుందో, ఏ విధంగా చేస్తే అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగుతుందో, ఆర్థికాభివృద్ధిని పెంచుతూ రాజధానిగా ఎలా చేయగలుగుతామో అవన్నీ పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాం. ఆ విధంగా పూర్వాపరాలు చూస్తే పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం 28.03.2014లో కేంద్ర ప్రభుత్వం శివరామకృష్ణన్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు ప్రతులు అందరి దగ్గర ఉన్నాయి. ఆ నిపుణుల కమిటీ ఇచ్చిన రిపోర్టు చూస్తే "An expert committee to study various alternatives regarding the new capital for the successive State of Andhra Pradesh and make appropriate

recommendations." అని నిర్ణయించడం జరిగింది. వారు మొత్తం విషయాలను పరిశీలించి కూడా ఒక మాట చెప్పారు. వారు చెప్పిన విషయం చాలా స్పష్టంగా ఉంది. The Committee has explicitly acknowledged that decisions regarding Capital city or location of capital functions is a prerogative of the Andhra Pradesh State Government, in consultation with the Central Government. అంటే ప్రతిపక్షసభ్యులు చాలా విషయాలు మాట్లాడుతున్నారు. ఈ రోజు మీరు చర్చించడానికి ప్రభుత్వం నుంచి, అధికార పక్షం నుంచి ఎవరూ అభ్యంతరం చెప్పడంలేదు. దేని మీద చర్చ చేస్తారు? కేబినెట్ నిర్ణయించిన తరవాత ఆ నిర్ణయంపై చర్చిస్తారా, శివరామకృష్ణన్ కమిటీ నివేదికపై చర్చిస్తారా? ఆ కమిటీకి చాలా సంఘాలు, వ్యక్తుల నుంచి వినతిపత్రాలు వచ్చాయి. ఆ విషయం కూడా నేను చెబుతాను. శాసనసభకు కొత్తగా ఎన్నికైనవారు చాలా మంది ఉన్నారు. శాసనసభలో ఏ అంశమైనా, చర్చ అయినా ప్రొసీజర్ ప్రకారం జరగాలి. అందుకు శాసనసభ నియమావళి ఉంది. మీరు ప్రశ్నల రూపంలో వస్తారా, స్వల్పవ్యవధి ప్రశ్న రూపంలో వస్తారా, 344 నిబంధన నిబంధన కింద వస్తారా? ప్రభుత్వం ఏదైనా ఒక ప్రకటన చేయాలనుకున్నప్పుడు మేం ప్రకటన చేస్తాం, ప్రకటన తరవాత మీరు చర్చించవచ్చు. మీరు మంచి సూచనలు చేస్తే వాటిని ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మమ్మల్ని ప్రజలు అధికారంలో ఉంచారు, మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మీరు మంచి సూచనలు ఇస్తే మేం తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాం. మీరు రాజకీయ ప్రయోజనాలతో చెబితే దానిని తిరస్కరించి ముందుకు వెళ్లేందుకు మాకు అధికారం ఇచ్చారు తప్ప మీరు చెప్పిందే మేం చేయమని కాదని మీరు గుర్తుంచుకోవాలి. మేం ఇవన్నీ చర్చించాం. ఇంతకు ముందు వారు మాట్లాడుతూ కర్నూలును రాజధానిగా నిర్ణయించారని చెప్పారు. ఆ విషయం ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? విషయమై ఇంతకు మునుపే సీనియర్ నాయకులు చెప్పారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన తెలుగు శాసనసభ్యులు కొత్త రాజధానికోసం అప్పుడు ప్రకాశం పంతులు గారింట్లో కూర్చొని మాట్లాడినపుడు కూడా ఏకాభిప్రాయం రాలేదు. కొంతమంది విశాఖపట్నం సుందరమైన నగరమని, బ్రహ్మాండంగా ఉందని, విశాఖపట్నాన్ని రాజధాని చేయాలని వాదించారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలవారు ఎటువంటి వాదన చేయలేదు. అప్పుడు పెద్దమనుషులుగా ఉన్నారు, ఇపుడు కూడా వారు పెద్ద మనుషులుగానే ఉన్నందుకు ఆ జిల్లా వాసులను అభినందిస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన సమయంలో విజయవాడ, గుంటూరులో కమ్యూనిస్టులు బలంగా ఉన్నారు కాబట్టి విజయవాడ, గుంటూరు రాజధాని కాకుండా చేశారనే ఒక విమర్శ కూడా ఉంది అప్పుడు కూడా ఆయా ప్రాంతాలవారు తమ ప్రాంతాన్ని రాజధాని చేయాలని ఫోటోలు, వారి వాదనలకు మద్దతుగా సమాచారం కూడా తీసుకొచ్చారు. కడప కోటిరెడ్డి గారు కడపను రాజధాని చేయాలన్నారు. వారి ఆలోచనలో తప్పు లేదు. ఇంకొకపక్కన గౌతు లచ్చన్న గారు శ్రీకాకుళానికి సంబంధించిన వారైనా తిరుపతి పట్టణాన్ని రాజధానిగా చేస్తే బాగుంటుందని సూచించారు. చివరికి వారి మధ్య వచ్చిన విభేదాలతో, రాజధాని విషయమై ఏకాభిప్రాయానికి రాలేకపోతే చివరకు ప్రకాశం పంతులుగారు సాయంత్రం మూడు గంటలకు రండి, రాజధాని గురించి నిర్ణయిద్దామని చెప్పడంతో అందరూ

అంగీకరించి వెళ్లిపోయారు. సాయంత్రం మూడు గంటలకు తిరిగి వచ్చిన తరవాత గౌతు లచ్చన్న గారిని పెన్ను తీసుకోమని చెప్పగా అపుడున్న అందరూ ఆతృతతో ఎదురుచూస్తున్నారు. ఆయన టక్కున కర్నూలు అని చెప్పారు, గౌతు లచ్చన్న గారు రాశారు. ప్రకాశం పంతులుగారు ఏ ఉద్దేశంతో చెప్పారో కానీ అప్పుడు కర్నూలు తాత్కాలిక రాజధాని అయింది. అప్పటికే విశాలాంధ్ర ఏర్పాటు గురించి తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. ఆ చర్చల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడుతుందని, తెలుగువారందరూ ఒకటిగా ఉండాలని, హైదరాబాద్ రాష్ట్రం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడుతుందని అప్పుడు నిర్ణయించారు. ఆ విధంగా హైదరాబాద్ శాసనసభలో కూడా చర్చ జరగలేదు. ప్రకాశం పంతులు గారింట్లో అప్పుడు సమావేశమైన పెద్దలందరూ ఒక అంగీకారానికి వచ్చారు.

కానీ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ కూడా చర్చించి నిర్ణయం తీసుకొని ఉంటే బాగుండేది. మనలో ఐక్యత దెబ్బతీయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తే ఆ ఉచ్చులో మీరు పడిపోవద్దని మేం గౌరవ ప్రతిపక్షసభ్యులను కోరుతున్నాను. ఆ విషయం మీరు గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ పార్టీ కుట్ర, కుతంత్రాలు చేసింది. తెలుగుజాతిని అవమానపరచారు. ఎంత అవమానం చేశారంటే 125 సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్‌లో అడ్రస్ లేకుండా, డిపాజిట్లు కూడా రాకుండా చిత్తుచిత్తుగా ఓడించారంటే రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై అంత కోపం ఉంది. అన్నింటికంటె అవమానం, బాధ, ఆవేదన, కోపం ఉంది. ఆ కోపాన్ని వారు ఈ రూపేణా చూపించే పరిస్థితి వచ్చింది. నేను ఇంతకు మునుపు చదివాను. To locate the capital city in a central place of the State, around Vijayawada and to go for decentralization of development in the state with 3 mega cities and 14 smart cities. It is proposed to go for land pooling system to be worked out by a Cabinet Sub-Committee. 30 వేల ఎకరాల భూమి గురించి మాట్లాడారు. 50వేల ఎకరాలు కావాలంటే కూడా దొరుకుతుంది. అడవుల్లో రాజధాని కడితే లక్ష ఎకరాలు దొరుకుతుంది. కానీ సోషల్ లైఫ్ వస్తుందా? హైదరాబాదును నేనే అభివృద్ధి చేశానని గర్వంగా చెబుతాను.

(అధికారపక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

హైదరాబాదు ఏ విధంగా అభివృద్ధి చెందిందో అందరికీ తెలుసు. హైదరాబాద్‌లో లక్షల జనాభా ఉన్నారు. ఒక రాజధానిని అభివృద్ధి చేయాలంటే, ఆర్థికాభివృద్ధి రావాలంటే ఒక ప్రణాళిక ఉండాలి, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి, సోషల్ లైఫ్ ఉండాలి. హైదరాబాద్ అబివృద్ధి చేసినపుడు ఇక్కడ అంతర్జాతీయ విమానాశ్రయం లేదు. ఒక్క అంతర్జాతీయ విమానం కూడా హైదరాబాదుకు వచ్చేది కాదు.

...

అప్పుడు హైదరాబాద్‌లో ఒక్క ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కూడా లేదు. నేను వేరే దేశాలకు వెళ్లి మీరు హైదరాబాద్‌కు రండి అని అంటే వారు నన్ను ఎక్కడ నుంచి రావాలని అడిగారు. బాంబేకి రండి, రాత్రి 12.00 గంటలకు ఫ్లైట్ వస్తుంది, అక్కడ పడుకోండి తెల్లవారి నిద్ర లేచి హైదరాబాద్‌కు రండి. మరలా సాయంత్రం వరకూ పనిచూసుకుని బాంబేకు వెళ్లండి. అక్కడ రాత్రి 12.00 గంటలకు ఫ్లైట్ ఎక్కి వెళ్లండి అని చెబితే "హైదరాబాద్‌కు మేము ఎందుకు రావాలి, బాంబేలోనే మేము వ్యాపారం చేసుకొని పోవచ్చు కదా" అని అడిగారు. అప్పుడే దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఓపెన్ స్కై పాలసీ తీసుకుని వచ్చి నేరుగా ఫ్లైట్స్ హైదరాబాద్‌కు వచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాం. నేను తరువాత విమాన సౌకర్యం ఉంది రండని అడిగితే మీకు ఫ్లైట్ ఉంది బాగానే ఉంది అక్కడకు వచ్చాక సాయంత్రం ఏమి చేయాలని అడిగారు. సోషల్ లైఫ్ లేదు, ఎంటర్‌టైన్‌మెంటు లేదు, షాపింగ్‌మాల్స్ లేవు, హోటళ్లు లేవు మేము వచ్చి ఏమి చేస్తాము, మా సిఇఒలు ఎవరూ అక్కడకు రారు, ఎవరైనా అక్కడకు రావాలంటే ఒక గోల్ఫ్ కోర్సు ఉండాలని చెబితే వన్ బై వన్ హైదరాబాద్‌లో అన్నీ అభివృద్ధి చేసి హైదరాబాద్‌ని వరల్డ్ క్లాస్ సిటీగా అభివృద్ధి చేసిన తరువాతనే హైదరాబాద్‌లో అభివృద్ధి జరిగి అందరూ వచ్చారు. కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి.

మీరు రాజధాని దొనకొండలో పెట్టండి, ఇడుపులపాయలో పెట్టండి, కర్నూలులో పెట్టండి, తిరుపతిలో పెట్టండి.....

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకునితో సహా వైఎస్ఆర్‌సీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

అని మీరన్నారని నేను చెప్పడం లేదు బయట డిస్కషన్. మీరు కాదని చెప్పాలనుకుంటే ఆమాటే చెప్పండి. అధ్యక్షా, ఈ సభలో ప్రతీ ఒక్కరికీ వాళ్ల ఊరిలో రాజధాని కావాలని ఉంది. నాకు కూడా రాజధాని తిరుపతిలో పెడితే.....

(అంతరాయం)

మీకు అక్కడ రాజధాని పెట్టాలని లేకపోతే వదిలేయండి.

MR.SPEAKER: Please be seated. Jagan Mohan Reddy garu, please be seated.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మేము ఎప్పుడూ రాజధాని ఇడుపులపాయలో పెట్టాలని, పులివెందులలో పెట్టాలని అడగలేదు. ఈ మాదిరిగా చంద్రబాబు నాయుడు గారు లేని సత్యదూరమైన మాటలను సృష్టించి, ఆ మాటలను తన స్టైల్‌లో గోబెల్స్ ప్రచారం చేయడం ఏమాత్రం ధర్మం కాదు. ఈ మాదిరిగా చంద్రబాబు నాయుడు గారు చేయడం చాలా అన్యాయం కూడా.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, నేను ఎందుకు చెప్పానంటే ట్రిపుల్ ఐటీలు పెట్టాలనే కాన్సెప్ట్ చాలా మంచిది. ఆ కాన్సెప్ట్‌లో తేడా లేదు. ఆ కాలేజీలను తీసుకుపోయి ఒకటి ఇడుపులపాయలో మరొకటి నూజివీడులో మరొకటి బాసరలో పెట్టారు. ఆర్‌జీయుకెటి హెడ్‌క్వార్టర్స్ ఇడుపులపాయలో పెట్టారు. ఇప్పటికీ కూడా హెడ్‌క్వార్టర్స్ హైదరాబాద్ నుంచి ఇడుపులపాయలోకి పోలేదు. ఈ పని ఎవరు చేశారు? మీకు అవకాశం ఉంటే రాజధానిని కూడా ఇడుపులపాయలోకి తీసుకు వెళ్లేవాళ్లేమో. మీకు ఆ అవకాశం లేదు.

(వైసీపీ సభ్యులచే అంతరాయం)

MR.SPEAKER: Please be seated.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః ముందు నన్ను చెప్పనీయండి. నేను చెప్పిన తరువాత మీరు మాట్లాడండి. నాకేమీ అభ్యంతరం లేదు.

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ ప్రతీ మాటకు మీరు రిప్లై ఇవ్వడం సరికాదు. Please make note of the points. You will get a chance. You will get answer every point. దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారికి అసలు ట్రిపుల్ ఐటీ కాలేజీలు ఎలా వచ్చాయో కూడా తెలీదు. గ్రామీణ ప్రాంతంలో చదువుకుంటున్న నిర్భాగ్యులకు మంచి చేయడం కోసమని ఆ దివంగత నేత, ప్రియతమ నాయకులు రాజశేఖర్ రెడ్డి గారు గ్రామీణ పిల్లల కోసం తీసుకు వచ్చారు. అవి గ్రామీణ ప్రాంతంలోనే వస్తాయి. దాంట్లో సీట్లు కూడా మండలానికి సంబంధించిన పిల్లలు ఎవరైతే ఉంటారో ఆ మండలంలో అత్యధిక మార్కులు వచ్చిన వాళ్లకు అక్కడే సీట్లు ఇచ్చే విధంగా దానిని రూపకల్పన చేశారు. ముఖ్యమంత్రి గారు ఆ విషయం తెలుసుకుని మాట్లాడితే ఆనందంగా ఉంటుంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు తాతకు దగ్గులు నేర్పిస్తున్నారు. ట్రిపుల్ ఐటీని మొదటిసారి నేను పెట్టాను, మీ తండ్రి గారు కాదు. నువ్వు పాఠాలు నేర్చుకుంటే చాలా బాగుంటుంది. చేతులు ఎత్తితే లాభం లేదు. నేను హైదరాబాద్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇవ్వాలని కానిగిమెలన్ యూనివర్సిటీలో

రాజిరెడ్డి గారు పనిచేస్తూ ఉంటే ఏ కాన్సెప్ట్ క్రియేట్ చేయాలని ఆయనతో మాట్లాడిన తరువాత రంగారెడ్డి జిల్లాలో జిల్లా కాంప్లెక్సు కట్టి ఎవరూ పోకపోతే ఇండియాలోనే మొట్ట మొదటిసారిగా ఆ జిల్లా కాంప్లెక్సులో ట్రిపుల్ ఐటీ పెట్టాను. మీ తండ్రి గారు అధికారంలోకి వచ్చాక ఆ ట్రిపుల్ ఐటీ కాన్సెప్ట్‌ను విస్తరించాలని ఇడుపులపాయలో కాలేజీ పెట్టుకున్నారు. తప్పు లేదు. నేను దానిని తప్పుపట్టలేదు. ఇడుపులపాయలో ఒకటి, రెండవది బాసర, మూడవది నూజివీడు మూడు సెంటర్లు పెట్టి చివరకి హెడ్ క్వార్టర్స్ ఇడుపులపాయలో పెట్టారు. దానిని నేను తప్పు అంటున్నాను. ఇడుపులపాయ మీకు ఆనందంగా ఉండవచ్చు గానీ ఇంత వరకూ హెడ్‌క్వార్టర్స్ ఇడుపులపాయకు వెళ్లలేదు. ఇంకా హైదరాబాద్‌లోనే ఉంది. అది తప్పని చెప్పాను తప్ప ట్రిపుల్ ఐటీ తప్పని చెప్పలేదు. జగన్మోహన్ రెడ్డి గారూ చరిత్ర తెలుసుకోవాలి. మొదటిసారి మీరు ఎంఎల్ఏ అయ్యారు, సంతోషం. మీరు ప్రతిపక్ష నాయకులు అయ్యారు. సబ్జెక్ట్ నేర్చుకుంటే చాలా హుందాగా ఉంటుంది. గౌరవంగా ఉంటుంది. మా తండ్రి చేశారని చెప్పుకోవచ్చు గానీ బయట చెప్పినట్లుగా ఇక్కడ కూడా చెబితే మీ మాటలు వినడానికి మా సభ్యులు సిద్ధంగా లేరు. మాకు మీకంటే ఎక్కువ సమాచారం తెలుసు.

(అంతరాయం)

మీరు ఓపిక పట్టండి. మీరు చెప్పాలనుకున్నది చెప్పండి. అన్నీ వింటాను. మీకు కూడా సమాధానం చెబుతాను. నాకు కొత్తేమీ కాదు. చాలా మంది నాయకులను ఇదే సభలో చూశాను. చెన్నారెడ్డి గారు, విజయభాస్కర్ రెడ్డి గారు, జనార్ధన్‌రెడ్డి గారు, రాజశేఖర్ రెడ్డి గారు అందర్నీ చూశాను. మీకు కొత్త కావచ్చు గానీ నాకు కొత్త కాదు. ఓపిక పట్టండి. అప్పుడే అయిపోలేదు ఇంకా చాలా సమయం ఉంది. అన్ని విషయాలూ మాట్లాడుకుందాం. మంచి సలహాలు ఉంటే చెప్పండి.

అధ్యక్షా, శివరామకృష్ణన్ కమిటీ రాజధానికి సంబంధించి కొన్ని ఎక్సర్‌సైజులు చేసింది. రాజధాని అంశానికి సంబంధించి మొత్తం 4,728 సూచనలు ప్రజల నుంచి వస్తే విజయవాడ, గుంటూరు ఏరియాలో రాజధాని ఉండాలని 2,191 సూచనలు వచ్చాయి. అంటే 46 శాతం మంది అక్కడ కోరుకున్నారు. తరువాత విశాఖపట్టణానికి 10.7 శాతం, కర్నూలు 7.6 శాతం, ఒంగోలు 5.6 శాతం, రాజమండ్రి 2.9 శాతం, తిరుపతి 2.4 శాతం, ప్రకాశం జిల్లాలోని దొనకొండ కావాలని 2.5 శాతం, ఇతర ప్రాంతాలకు 2.2 శాతం సూచనలు వచ్చాయి. ఇది కాకుండా భారత ప్రభుత్వం ఇచ్చిన నార్మ్స్ ప్రకారం ఒక ఎక్సర్‌సైజు చేశాం. ఆ ఎక్సర్‌సైజులో Risk Mitigation Factors ఎన్ని ఉన్నాయో దానికి వెయిటేజీ ఇచ్చాము. కొత్త రాజధానికి కనెక్టివిటీ కోసం కొన్ని మార్కులిచ్చారు. నీటి లభ్యత కోసం కొన్ని మార్కులిచ్చారు. భూమి లభ్యత కోసం, డెవలప్‌మెంటు కోసం కొన్ని మార్కులిచ్చారు. ఈవిధంగా 5 ఫ్యాక్టర్స్‌ని పరిశీలనలోకి తీసుకుని మొత్తం ఒక ఎక్సర్‌సైజు చేస్తే విజయవాడు – గుంటూరు ఏరియాకి 7.23 శాతం

వచ్చింది. తరువాత గ్రేటర్ విశాఖపట్టణానికి 4.67 శాతం వచ్చింది. నెల్లూరుకి 3.95, కాకినాడకి 2.95 శాతం, ఒంగోలు 0.16, ఏలూరు -0.13 శాతం, తిరుపతి -1.27, కడప -1.55, విజయనగరం -1.67, కర్నూలు -2.97, శ్రీకాకుళం -4.15, అనంతపూర్ -4.37 వచ్చింది. అంటే ల్యాండ్, వాటర్ లాంటి లాజిస్టిక్స్‌ను బట్టి ఎక్సర్‌సైజు చేస్తే ఇది వచ్చింది.

...

ఈ సమయంలో నాకు కూడా ఒక కోరిక ఉండేది, మా ఊరిలో పెట్టుకుంటే బాగుండు, తిరుపతిలో పెట్టుకుంటే బాగుంటుందని. అంటే నాకు ప్రజలు దేని కోసం ఓట్లు వేశారు? నన్ను న్యాయం చేయమని ఓట్లు వేశారు. నేను ఈరోజు తిరుపతిలో రాజధానిని పెడితే నేను చెబుతున్నాను, ఇక్కడ చిత్తూరు జిల్లా ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు, తిరుపతి నుంచి కళ్యాణ్ డ్యామ్ వరకు సుమారు 10 వేల ఎకరాలు ఫారెస్ట్ ల్యాండ్ అందుబాటులో ఉంది. ఆ ల్యాండ్‌లో బ్రహ్మాండమైన రాజధానిని మా ఇంటి ముందర, మా ఇంటినే సిఎం ఆఫీసుగా ఉండిపోతుంది, ఎదురుగా ఉండే ఒక కిలో మీటర్ దూరంలో సెక్రటేరియట్ ఉంటుంది కాబట్టి నడుచుకుంటూ వెళ్లి పని చేసుకొని రావచ్చు.

నేను స్వార్థానికి పోలేదు. రాష్ట్ర ప్రయోజనాలను ఆలోచించి, తెలుగు వారి ప్రయోజనాలను కాపాడటం కోసం, మెజారిటీ ఒపీనియన్ ప్రకారం విజయవాడ పరిసరాల్లో ఈ రాజధాని రావాలని నిర్ణయించాను తప్ప ఇంకొకటి కాదు. ఆ విషయం అందరూ అర్థం చేసుకోవాలని మరొక్కసారి కోరుతున్నాను. ఈరోజు నేను ల్యాండ్ పూలింగ్ సిస్టం గురించి చెప్పాను. కొన్ని సక్సెస్‌ఫుల్ అయినాయి. ఈ రోజు చంఢీఘర్ యే కాకుండా నయా బాంబే మొత్తం కలిపి 50 వేల ఎకరాలు ల్యాండ్ పూలింగ్‌లో తీసుకున్నారు. ల్యాండ్ పూలింగ్ అంటే ప్రతిపక్ష నాయకుడు అన్నట్లు జమిందార్లు వస్తారని కాదు. జమిందార్లు ఎట్లా వస్తారు? ఎస్ఇజెడ్‌లు ఇస్తే వస్తారు, ఎస్ఇజెడ్‌లను ఊరికే ఇచ్చాము. త్రోవే ప్రైస్‌తో రైతుల పొట్టగొట్టి ఎస్ఇజెడ్‌లు పెట్టి ఈ మధ్య కాలంలో జమిందార్లను తయారు చేశారు. వాళ్లు నయా జమిందార్లు ఈరోజు అది కాదు, అక్కడ రైతులు ఉన్నారు, రైతులకు ఏమి చెబుతున్నాం, win-win situation, మీ భూమి ఇవ్వండి, ఆ భూమి తీసుకుంటాం, 40:60 లేకపోతే 40:40 లేకపోతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి పోయిన తర్వాత గవర్నమెంటు కొంత తీసుకొని కొంత భూమిని మీకు ఇస్తాం. ఆ రెండు విధాలుగా చేసుకొని, మాకు కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్రటేరియట్ గానీ, అసెంబ్లీకిగానీ, రోడ్లకు గానీ ఎంత కావాలో తీసుకున్న తర్వాత మిగిలిన భూమిని మీరు అమ్ముకుంటే మీకు రేటు వస్తుంది.

నేను హైదరాబాద్‌లో చేశాను. ఆ రోజు నేను ఒకటే ఆలోచించాను. రోడ్లను వెడల్పు చేయాలనుకున్నాను, వెడల్పు చేయాలంటే చాలా ఖర్చవుతుంది, ఏమి చేయాలని ఆలోచించాం. నాకు ఒక ఆలోచన వచ్చింది, ల్యాండ్‌ను ఇయర్ మార్కు చేసిన తర్వాత, ఎవరి దగ్గరైతే ల్యాండ్‌ను తీసుకుంటామో, ఇంత ల్యాండ్ కావాలి, ఈ ల్యాండ్‌ను మీరు ఇచ్చినప్పుడు మీరు

నష్టపోతారు, మీరు నష్టపోవడం మంచిది కాదు. నేను ఏదో కొద్దిగా కాంపెన్‌సేషన్ ఇస్తాను, అది మీకు చాలదు. మీకు నష్టం జరగకుండా ఎఫ్ఎస్ఐ, ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ ప్రకారం మీరు ఎంత ఇస్తారో అంత కంటే ఎక్కువ డబ్బులు వచ్చే విధంగా మీకు ఇస్తాను. మీరు కట్టుకోండి. మీకు ప్లేస్ లేకపోతే అమ్ముకోండి, మీకు నష్టం లేకుండా డబ్బులు వస్తాయని ప్రభుత్వానికి ఒక్క పైసా ఖర్చు కాకుండా ప్రజలకు నష్టం లేకుండా చేశాను.

హైదరాబాద్‌లో నేను చేసిన డెవలప్‌మెంటును మీరు చూస్తే, హైదరాబాద్ చుట్టు ప్రక్కల గవర్నమెంటు ల్యాండ్‌లో భవనాలను నిర్మించాం, కానీ ప్రక్కన ఉన్న ప్రైవేటు ఆస్తులకు విలువ పెరిగింది. రేపు ఈ ల్యాండ్ పూలింగ్ సిస్టం వల్ల రైతులకు న్యాయం జరుగుతుంది రేట్లు పెరుగుతాయి, వారు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి ఇస్తే అక్కడ ఎంప్లాయిమెంటు వస్తుంది. వారి భూముల విలువ పెరిగి వాళ్లకు 40 శాతం ఇచ్చినా వారికి గిట్టుబాటు అయ్యే విధంగా నేను క్యాబినెట్ సబ్ కమిటీని వేశాను. క్యాబినెట్ సబ్ కమిటీ అక్కడ అందరితో మాట్లాడిన తర్వాత విజయవాడ సెంట్రల్ ప్లేస్‌లో రైతులు ఎవరు ముందుకు వస్తే వారితో మాట్లాడి ల్యాండ్ పూలింగ్ సిస్టం ద్వారా ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని మంచి ఉద్దేశంతో ముందుకు పోతే, వీలైతే సహకరించండి గానీ మళ్లా అక్కడ అడ్డు పుల్ల వేసే పని చేయెద్దని మిమ్ములందరినీ కోరుతున్నాను. ఏ జమిందారికి ల్యాండ్ ఓనర్ సహకరించే పని లేదు. రియల్ ఎస్టేట్‌కి సహకరించే పరిస్థితి లేదు. నేను చాలా స్పష్టంగా ఉన్నాను. దీని వల్ల ప్రభుత్వానికి ఖర్చు తగ్గించి ఒక మంచి సిటీని నిర్మించాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను.

నేను ఇంతకు ముందే చెప్పాను. ఒక కాంప్రె న్సివ్ డెవలప్‌మెంటు జరగాలి. ఇటీవల కాలంలో చాలా మంది, ఆ రోజు నేను కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల్లో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాను. హైదరాబాద్ అభివృద్ధి అయిన తర్వాత ఈరోజు హైదరాబాద్‌లో ఆదాయం పెరిగింది, ప్రభుత్వానికి సంపద పెరిగింది. అయితే ఈరోజు విభజన జరిగిన తర్వాత కొంత మంది నన్ను విమర్శించారు. మీరు ఆ రోజు గానీ కరెక్ట్‌గా చేసుంటే చాలా బాగుండేదని విమర్శించారు. కానీ వాస్తవాలు తెలియకుండా, ఆ రోజు హైదరాబాద్‌ను డెవలప్ చేయంకుడా, మరొక ప్రాంతానికి వెళ్లినా ఇమ్మిడియట్‌గా డెవలప్‌మెంటు జరిగేది కాదు. హైదరాబాద్‌ను డెవలప్ చేసి మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి అవుతాయనుకున్నాం. అంతలోనే ఎన్నికలు రావడం ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోవడం ఇవన్నీ జరిగాయి. కానీ ఆరోజు నేను అభివృద్ధి చేశాను కాబట్టి ఈరోజు తెలంగాణా రాష్ట్రానికి మిగులు బడ్జెట్ ఉందంటే అది ఆరోజు తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి తప్ప మరొకటి కాదు. ఆ విషయం వీళ్లు గుర్తు పెట్టుకోవాలి.

మొదటి నుంచి ప్రజలకు ఒక సంకేతాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో, మొట్టమొదట తిరుపతిలో లెజిస్లేచర్ పార్టీ మీటింగు పెట్టి అక్కడ నేను ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం, అది అయిన తర్వాత గుంటూరు నాగార్జున యూనివర్శిటీ దగ్గర ప్రమాణ స్వీకారం చేయడం, అది

అవుతూనే విశాఖపట్నంలో తొలి క్యాబినెట్ మీటింగును ఏర్పాటు చేసి ఉత్తరాంధ్రాకు కూడా తగిన ప్రాధాన్యత నిస్తున్నామని చెప్పడం, అది అయిన తర్వాత మొదటి రాజధాని కర్నూలు అందుకని స్వాతంత్ర్య దినోత్సవాన్ని అక్కడ్నే సెలబ్రేట్ చేయడం, అదే మాదిరిగా ఆ రోజే రాబోయే రోజుల్లో ప్రతి సంవత్సరం ఒక్కొక్క జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఇండిపెండెన్స్ డేని సెలబ్రేట్ చేస్తామని నేను చెప్పానంటే, అక్కడికి వెళ్లినప్పుడు నాకు ప్రతి రోజు జ్ఞాపకం ఉండాలి, ఒక కాంప్రెహెన్సీవ్ డెవలప్‌మెంటు జరగాలని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలి, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలంటే అనునిత్యం జ్ఞాపకం ఉండాలనే ఉద్దేశంతో నేను ఈ కార్యక్రమాలన్నీ చేశానని నేను మీకు తెలియజేస్తున్నాను.

అయితే ఇది వచ్చే ముందు గురించి ఒక్కసారి మనం ఆలోచిస్తే, గతంలోకి వెళ్లాల్సిన అవసరం ఉంది. ఆరోజు కాంగ్రెస్ పార్టీ వారు విభజన చేశారు. ఇందులో హేతుబద్ధత లేదు, ఇది రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన విభజన, వాళ్లు తీసుకున్న కన్సిడరేషన్స్‌ని తీసుకుంటే ఆస్తులను మాత్రం లోకేషన్ల వైజ్‌గా డివైడ్ చేశారు. అప్పులను జనాభా ప్రాతిపదికన 58:42 శాతంగా తీసుకున్నారు. ఉద్యోగస్తులను కూడా 58:42 శాతంగా తీసుకున్నారు. విద్యుత్ వినియోగాన్ని మాత్రం కన్జమ్షన్ బేస్‌లో తీసుకున్నారు. ఆల్ ఇండియా సర్వీసులను మాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 జిల్లాలు ఉంటే 13 రేషియో, తెలంగాణాలో 10 జిల్లాలు ఉంటే 10 రేషియోలో తీసుకున్నారు. అంటే దీనికి ఒక హేతుబద్ధత లేదు. ఒక ప్రొసీజర్‌ని ఫాలో కాలేదు. సైన్టిఫిక్ అప్రోచ్ లేదు. ఆదాయం అక్కడ లేదు ఏమి చేద్దామని ఆలోచించలేదు. మొదటి సంవత్సరం కంబైన్డ్ బడ్జెట్ పెట్టిన తర్వాత, రాష్ట్ర విభజన తర్వాత దాదాపు రూ.16 వేల కోట్లు లోటు బడ్జెట్ వస్తుంది. దానికి ఈ సంవత్సరం ఇస్తామని చెప్పి, రాబోయే రోజుల్లో ఏమి చేయాలో కూడా చెప్పకుండా ఫైనాన్స్ కమీషన్‌కి పోతుంది, ఫైనాన్స్ కమీషన్ వారు సమీక్షలు చేసుకుంటారని చెప్పారు తప్ప ఎక్కడ కూడా దీనికి తగిన నిధులను ప్రొవైడ్ చేస్తామనో, అభివృద్ధి చేస్తామనో, లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్‌కు మేము సహకరిస్తామనో ఒక్క మాటను కూడా వాళ్లు చెప్పలేకపోయారు.

అదే మాదిరిగా స్టేక్ హోల్డర్స్‌తో మాట్లాడలేకపోయారు. కనీసం అందరినీ కూర్చోబెట్టి, తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తిని, రెండోసారి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వ్యక్తిని నాకు కూడా ఏమి తెలియకుండా డార్క్‌లో పెట్టి, ఇష్టానుసారంగా విభజన చేసే పరిస్థితికి వచ్చారు. ఫైనల్‌గా మేము అడిగినప్పుడు, నీకు ఏమన్నా కావాలంటే చెప్పమన్నారు. నేను ఆ రోజు ఒక్కటే చెప్పాను, నాకు ఏమి కావాలనేది కాదు, మీరు చేసే విభజన హేతుబద్ధంగా లేదు, తెలుగు వారిని అవమానించే విధంగా ఉంది. మీరు ఒక పద్ధతి ప్రకారం చేయమని చెబితే, ఏ మాత్రం లెక్క చేయకుండా, విభజన చేసిన తర్వాత చూస్తే అనేక సమస్యలు ఉన్నాయి. అందుకనే ఒక మ్యాండేట్‌ని కూడా ప్రజలు ఇచ్చారు. ఆ మ్యాండేట్ ప్రకారం వారి నిర్ణయం తప్పని చాలా స్పష్టంగా ఎస్టాబ్లిష్ అయ్యింది.

షెడ్యూల్డు-9 ఉంది, షెడ్యూల్డు-9లో చాలా స్పష్టంగా కార్పోరేషన్స్ అన్నీ ఉన్నాయి. దానికి ఒక కమిటీని వేశారు. 58:42 శాతం రేషియోలో మొత్తం డివైడ్ చేస్తామన్నారు. అవన్నీ ఇంత వరకు డివైడ్ చేయలేదు, చేయాలి. విభజన జరిగి 89 రోజులైన ఐఏఎస్ /ఐపిఎస్/ఎఫ్ఎస్ ఆఫీసర్లు ఎవరు ఏ రాష్ట్రానికి వస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఉద్యోగస్తుల విభజనకు సంబంధించి కమలనాథన్ కమిటీని వేశారు. ఇంత వరకు ఆ విభజన ప్రక్రియ పూర్తి కాలేదు. ఇంకో ప్రక్కన హైదరాబాద్‌లో సెక్షన్-8 ప్రకారం ఏదైతే లా అండ్ ఆర్డర్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి ఇస్తామని మొన్ననే ఆర్డర్స్ ఇచ్చే పరిస్థితికి వచ్చారు. షెడ్యూల్డు -10 ఉంది. షెడ్యూల్డు-10 ప్రకారం చూస్తే, రాష్ట్ర మొత్తంలో ఉండే ఇన్స్టిట్యూషన్స్ అన్నీ ఎంఓయులు చేసుకోమన్నారు. ఆ సైడ్ ఉన్నా ఈ సైడ్ ఉన్నా ఎంఓయులు చేసుకోమన్నారు. ఎంఓయులు చేసుకున్న తర్వాత 10 సంవత్సరాల తర్వాత ఎవరికి వస్తుందో ఆ విషయం చెప్పలేదు. వీళ్లకు తొందరపాటు తనం ఎంత ఉందంటే, ఆ రోజు ఏ మాత్రం ముందు వెనుక ఆలోచించకుండా వాళ్ల ఇష్ట ప్రకారం చేసి కొన్ని ఇన్స్టిట్యూషన్స్ ఎక్కడ ఉన్నాయో కూడా చెప్పకపోతే వాటన్నింటి గురించి ఈరోజ మనం ఆలోచించుకొని సెటిల్ చేసుకునే పరిస్థితి వచ్చింది.

అవన్ని కూడా మనమే ఆలోచించుకుని పరిష్కారం చేసుకోవాల్సిన పరిస్థితికొచ్చింది. ఒక సంవత్సర కాలం మనకు సమయం ఉంది. ఆ టైమ్ ప్రకారం ఈ ఇన్స్టిట్యూషన్‌లో కొన్ని కమిటీలేశారు. ఆ కమిటీలైనా నిర్ణయాలను తీసుకోవాలి. లేకపోతే రెండు రాష్ట్రాలు ఏర్పాడ్డాయి కాబట్టి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కూర్చోని మధ్యేమార్గంగా అన్నింటిని పరిష్కరించుకోవాలి. అలా చేసుకోలేకపోతే ఒక సంవత్సరం కాలం గడువు ముగిసిన తరువాత భారత ప్రభుత్వమే నోటిఫై చేసే పరిస్థితి వస్తుంది. అదే ఫైనల్. లేకుంటే కోర్టులకెళ్లి పరిష్కరించుకునే పరిస్థితి వస్తుంది.

ఆ ఉద్దేశంతోనే నేను మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడ చొరవ చూపించడం జరిగింది. అందుకు అనుగుణంగానే ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. విభేదాలు సృష్టించుకుని, కొట్లాటలు పెట్టుకుంటే మనమే నష్టపోతాం. విజ్ఞతతో ముందుకు పోదాం. వీలైనంత వరకు రాష్ట్ర విభజనానంతరం ఎదురైన సమస్యలను పరిష్కరించుకుని తెలుగువారి కోసం మనం కలిసి పనిచేద్దామని మేం మాట్లాడుకోవడం కూడా జరిగింది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా ఒక మాట మాట్లాడారు. రాష్ట్ర విభజన హేతుబద్ధంగా జరిగిఉంటే ఇరు రాష్ట్రాలకు ప్రయోజనం ఉండేదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన సమయంలో మెరుగైన వనరులను గత కేంద్ర ప్రభుత్వం ఇచ్చి ఉండింటే ఇంకా బాగుండేదనే విధంగా ఆయన కూడా ఒప్పుకునే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్ర విభజన ఎంత అన్యాయంగా జరిగిందనే విషయమై మనమంతా ఆలోచించాల్సిన అవసరమొచ్చింది.

పోలవరం ప్రాజెక్టు ఉంది. నేషనల్ ప్రాజెక్టుగా గుర్తించి పోలవరం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చామని గత ప్రభుత్వం చెబుతూనే, ప్రాజెక్టు ముంపు క్రింద ఉండే ఖమ్మం జిల్లా భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉంచే పరిస్థితిని ఆనాడు కల్పించారు. గతంలో భద్రాచలం డివిజన్ అంతా కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండేది. 1956వ సంవత్సరంలో భద్రాచలం డివిజన్ తెలంగాణ ప్రాంత పరిధి క్రిందకు వచ్చింది. 1959వ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ఖమ్మం జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ కన్వినియన్స్ కోసం భద్రాచలం డివిజన్‌ను కలపడం జరిగింది. ఏవైతే ముంపుకు గురయ్యే ఏడు మండలాలున్నాయో వాటిని తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చేందుకు సుముఖత వ్యక్తపర్చింది. కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి చేసింది. కానీ, ఏడు ముంపు మండలాలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఇవ్వకపోయి ఉంటే చాలా నష్టం కల్గేది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయే పరిస్థితి కల్గడంతో ఆరోజున మేమెంతో ఆందోళన చెందాం. ఆ విషయమై ఎన్నికల అనంతరం కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ఎన్.డి.ఏ. ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాం. ఈ సందర్భ ంగా గౌరవ సభ్యులు ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి.

భారత ప్రధాన మంత్రిగా శ్రీ నరేంద్రమోడి గారు మే మాసం 26వ తారీఖున ప్రమాణ స్వీకారం చేశారు. మరుసటి రోజైన 27వ తారీఖున కేబినెట్ సమావేశాన్ని ప్రధాన మంత్రి గారు ఏర్పాటుచేశారు. మొదటి కేబినెట్ మీటింగ్ పార్లమెంట్ సమావేశ ఏర్పాటు కోసం నిర్ణయం చేయాల్సి ఉంటుంది. అలాంటి నిర్ణయ కేబినెట్ సమావేశంలో చేయకుండా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తికావాలంటే ప్రాజెక్టు క్రింద ముంపుకు గురయ్యే భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపాలి, అందుకు గాను ఒక ఆర్డినెన్స్‌ను తయారుచేద్దాం, అందు నిమిత్తం భారత రాష్ట్రపతి గారిని కలవండి, కలిసి ఆయన్ను ఒప్పించండి, ఒప్పించి ముందుగా ఆర్డినెన్స్‌ను క్లియర్ చేసిన తరువాతే పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటుచేసుకుందామనే ఉద్దేశంతో ఆరోజున కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి, ప్రత్యేక చొరవ చూపి ఎన్.డి.ఏ. ప్రభుత్వమే పోలవరం ప్రాజెక్టును మంజూరుచేసిందంటే అది శుభపరిణామంగా మనం పరిగణించాలి. ఆనాడు తెలుగు దేశం పార్టీ చూపిన చొరవ కారణంగానే అది సాధ్యమైందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అదే మే మాసం 27, 28 వ తారీఖుల్లో ఆర్డినెన్స్ ఇవ్వకపోయి ఉంటే, జూన్ మాసం రెండవ తారీఖున రెండు రాష్ట్రాలు ఏర్పడేవి. మళ్లీ ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదాలొచ్చే వరకు వేచి ఉండాలంటే కేంద్రానికి చాలా కష్టమయ్యేది. తద్వారా ఉభయ రాష్ట్రాలకు కూడా చాలా సమస్యలు తలెత్తేవి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి నష్టం వచ్చేది కాదు. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ హోదాతో పోలవరం ప్రాజెక్టు దక్కింది.

ఈరోజున పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి గాను ఉన్న అడ్డంకులు తొలగించిన ఘనత ఎన్.డి.ఏ.ప్రభుత్వానికి దక్కింది. అందుకు గాను మనం మనస్ఫూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేయాల్సిన అవసరముంది. అయితే, ఈ సందర్భంలో మనం విమర్శించుకుంటూపోతే అందుకు పరిష్కారం దొరకదు. విమర్శ చేయకుండా మనం కూడా విజ్ఞతతో ఆలోచించాల్సిన అవసరముంది. ఈరోజున మనం తీవ్ర సంక్షోభంలో ఉన్నాం. నేను ఇక్కడున్న ప్రతిపక్షాన్ని కూడా కోరుతున్నాను. సంక్షోభంలో మనమున్నప్పుడు ఆలోచించాల్సింది ఏ విధంగా మనం ముందుకుపోవాలి, ఏ విధంగా మనం అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలి, ఏం చేస్తే మళ్లీ తెలుగు జాతి తలెత్తుకుతిరిగే పరిస్థితి గానీ, ప్రజల భవిష్యత్‌ను మనం ముందుకు తీసుకుపోయ్యే దశగా మనం ఆలోచించుకోవాల్సిన అవసరముంది. అందుకే తెలుగు దేశం పార్టీ ఎప్పుడు కూడా క్రైసెస్ చూస్తే భయపడే సమస్యే లేదు. క్రైసెస్ నందు చూస్తే కూడా పరిష్కారమార్గాలున్నాయి. ఆ దిశగా నేను ఆలోచించి, క్రైసెస్‌ను ఒక అవకాశంగా పరిగణించి ముందుకుపోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటైన కేవలం 89 రోజుల్లో ప్రభుత్వం ఒక ఎక్సర్‌సైజ్ చేసింది. అందులో భాగంగానే ఒక విజన్‌ను తయారుచేశాం. ఆ విజన్ ప్రకారం 7 Missions, 5 Grids and 4 campaign modes క్రింద ఒక విజన్‌ను తయారుచేసి ఆ ప్రకారంగా ముందుకుపోయ్యేందుకు నిర్ణయం తీసుకుని ఇప్పటికే ప్రణాళికను సిద్ధం చేశాం.

అందులో ప్రధానమైనది ప్రైమరీ సెక్టార్. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధరంగాలు ఒకవైపు, మరోవైపు నీటి సంరక్షణ, వాటర్ మేనేజ్‌మెంట్ తదితర వాటిని పరిగణనలోకి తీసుకుని ప్రైమరీ సెక్టార్ క్రిందకు చేర్చడం జరిగింది.

Urban Mission with smart cities - ప్రపంచం మొత్తం చూసినట్లైతే అర్బన్ ఏరియాల్లో గ్రోత్ ఎక్కువగా ఉంది. అదే విధంగా జి.యస్.డి.పి. కంట్రిబ్యూషన్ కూడా ఎక్కువగా ఉంది. ఈరోజున హైదరాబాద్ సర్‌ప్లస్ బడ్జెట్ వల్ల తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆదాయాన్ని పెంచే మార్గంతో పాటు అభివృద్ధిచేసే మార్గాలున్నాయి. అందువల్లే అర్బన్ ఏరియా పైన ఎక్కువ దృష్టిసారించాలనే ఉద్దేశంతో Urban Missionను ఏర్పాటు చేయడం జరిగింది.

అదే విధంగా ఇండస్ట్రీ సెక్టార్ క్రింద మన దగ్గర మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్ రాలేదు. వోక్స్ వ్యాగన్ కార్ల కంపెనీ ఆనాడు మన రాష్ట్రానికి వచ్చే అవకాశాలున్న గత ప్రభుత్వ పాలకుల అవినీతి కారణంగానే ఆ కంపెనీ మహారాష్ట్ర రాష్ట్రంలోని పూణే నగరానికి తరలివెళ్లింది. అదే మాదిరిగా మన రాష్ట్రానికి మరికొన్ని ఆటోమొబైల్ ఇండస్ట్రీస్ రాకుండానే పోయాయి. అన్నింటిని ఆలోచించిన తరువాత ఇండస్ట్రీస్ పరంగా ఒక మిషన్ అప్రోచ్ తీసుకుని Industrial Mission ను ఏర్పాటు చేశాం. ఇవన్ని జరగాలంటే Infrastructure Sector రావాలి. అందుకుగాను

మనకు కొన్ని అవకాశాలున్నాయి. వాటి గురించి కూడా నేను చెబుతాను. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావాలనే సదుద్దేశంతోనే ఇండస్ట్రీ మిషన్‌ను ఏర్పాటు చేశాం.

అదే విధంగా సర్వీస్ సెక్టార్. ఏదో మనం పెట్టుబడులు పెడితేనే ఆదాయం వస్తుందని అనుకుంటాం. కానీ ఆదాయం గానీ, ఉపాధి గానీ మనకు ఎక్కువగా సర్వీస్ సెక్టార్‌లో, టూరిజమ్ సెక్టార్‌లో, కన్‌స్ట్రక్షన్ సెక్టార్‌లో, రియల్ ఎస్టేట్‌లో వస్తుంది. అదే విధంగా హోటల్స్ అండ రెస్టారెంట్స్‌లో ఎక్కువ ఆదాయం రాష్ట్రానికి వస్తుంది. తద్వారా ఉద్యోగాలెక్కువగా వస్తాయి. ఆ ఉద్దేశంతోనే సర్వీస్ సెక్టార్‌ను ఏర్పాటు చేశాం.

అదే విధంగా స్కిల్ అప్‌గ్రెడేషన్. ప్రపంచం మొత్తంలో భారత దేశంలో ఎక్కువగా స్కిల్ అప్‌గ్రెడేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోంది. ఒకప్పుడు ఇక్కడే ఎన్.ఏ.సి. (National Academy of Construction) ను పెట్టి, అర శాతం ప్రతి కాంట్రాక్టర్ చేసే పనిలో డబ్బులు కేటాయించి, తద్వారా స్కిల్ అప్‌గ్రెడేషన్ కొరకు మిషనింగ్ గానీ, కార్పెంటరింగ్ గానీ, ఎలక్ట్రిషియన్ గానీ, ప్లంబరింగ్ గానీ ఎవరికి ఏ రంగంలో ఇష్టముంటే వారి ఇష్టానికనుగుణంగా స్కిల్ అప్‌గ్రెడేషన్ చేయాలని ఒక నిర్ణయం తీసుకున్నాం. ఇప్పుడు జాతీయ స్థాయిలో Skill Development Corporation వచ్చింది. 49% భారత ప్రభుత్వం కంట్రిబ్యూట్ చేస్తే, 51% private people చేసి అక్కడ నుంచి ప్రైవేట్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ మరియు ప్రైవేట్ కలిసి Skill Development కొరకు ముందుకుపోతున్నారు. అందు నిమిత్తం అన్ని శాఖల్లో స్కిల్ డెవలప్‌మెంట్ చేయడానికి Skill Development Section కు కూడా ఒక మిషన్‌ను ఏర్పాటు చేశాం.

ఇవన్నీ ఒకెత్తైతే, Social Empowerment ఒకెత్తు. ఈరోజున ప్రభుత్వం చేసే అభివృద్ధి వల్ల పేదవాడికి ఆ ఫలితాలందాలి. బడుగు, బలహీన వర్గాలకు, పేదవాళ్లకు అభివృద్ధి ఫలాలందాలి. అందుకే సోష్‌ల్ ఎంపవర్‌మెంట్ రంగాన్ని పరిగణనలోకి తీసుకున్నాం. సోషల్ ఎంపవర్‌మెంట్ క్రింద డ్వాక్రా మహిళా సంఘాలున్నాయి. ఆనాడు నేను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో డ్వాక్రా మహిళా సంఘాలకు అధిక ప్రాధాన్యానివ్వడం జరిగింది. ఆ సంఘాలు రాను రాను పెరిగాయి. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులన్నీ దెబ్బ తిన్నాయి గానీ డ్వాక్రా సంఘాలు మాత్రం సర్‌వైవ్ కాగలిగాయి. అదొక బలమైన శక్తిగా మనం అభివర్ణించవచ్చు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే సుమారు ఏడు లక్షల డ్వాక్రా సంఘాలున్నాయి. డెబ్బై లక్షలకు పైగా మహిళలు డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. సభ్యులుగా ఉన్న మహిళలంతా పేదవాళ్లే. డ్వాక్రా సంఘాల్లో ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీలు, బడుగు, బలహీన వర్గాల మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల మహిళలున్నారు. అందుకే నేను సోషల్ ఎంపవర్‌మెంట్‌కు కూడా ఒక మిషన్‌ను ఏర్పాటుచేసి టోటల్‌గా దీన్ని ఒక మిషన్ అప్రోచ్‌గా తీసుకుని ఈ కార్యక్రమానికి రూపుకల్పన చేశాం.

అధ్యక్షా, మన రాష్ట్రంలో పుష్కలంగా నీళ్లున్నాయి. ఆ విషయంలో కూడా నేను చెప్పడం జరిగింది. రాష్ట్రంలో నీళ్లున్నాయి కానీ త్రాగడానికి నీళ్లు లేవు. ఆడ బిడ్డలైతే మైళ్ల తరబడి త్రాగునీటి కొరకు వెళ్తున్నారు. మన రాష్ట్రంలోని అనంతపురం జిల్లా తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లాగా పేరొందింది. ఆ జిల్లాకు త్రాగునీరు అందించాల్సి ఉంది. అనంతపురం జిల్లాకు దగ్గర్లోనే కర్ణాటక రాష్ట్ర రాజధానైన బెంగుళూరు నగరం ఉంది. బెంగుళూరు నగరం ఈరోజున స్యాచ్యురేషన్ పరిధిలోనికి వచ్చింది. ఆ అభివృద్ధి అంతా అనంతపురం జిల్లా పైన పడే అవకాశం ఉంది. కానీ కనీసం త్రాగడానికి మంచినీళ్లైనా కూడా అనంతపురం జిల్లా ప్రజలకు ఇవ్వలేకపోయే పరిస్థితికి వచ్చాం. అందుకనే నేను ఐదు గ్రిడ్‌లను కనెక్ట్ చేశాను.

అందులో ఒకటి వాటర్ గ్రిడ్. వాటర్ గ్రిడ్ ద్వారా రిజర్వాయర్ నుంచి నేరుగా ఒక పైప్‌లైన్ తీసుకుని, నేరుగా ట్రాన్స్‌మిషన్ లైన్‌ను ఏ విధంగా మనం ఏర్పాటు చేస్తున్నామో అదే విధంగా ప్రతి ఒక పంచాయతీ దగ్గరకు, మునిసిపల్ దగ్గరకు, ఇండస్ట్రీస్ దగ్గరకు ఆ పైప్ లైన్‌ను తీసుకుపోగల్గితే అక్కడి నుంచి వారే తీసుకుంటారు. అక్కడ మీటర్ పెట్టి డిస్ట్రిబ్యూషన్ వాళ్లకివ్వడం జరుగుతుంది. నీళ్లు సరఫరా చేయడం కొరకు ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను పెట్టి వాటర్ గ్రిడ్ ఆపరేట్ చేయడం జరుగుతుంది. ఈ రాష్ట్రంలో రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఏ గ్రామానికి త్రాగునీరు లేవనకుండా పూర్తిగా త్రాగునీటి సదుపాయంతో పాటు ఇండస్ట్రీస్‌కు నీళ్లు అందించడం జరుగుతుంది. గ్రామాల్లోని ప్రజలకు త్రాగునీటి సదుపాయం కల్పించాలనేదే వాటర్ గ్రిడ్ ప్రధాన ఉద్దేశం, తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ ఉద్దేశం.

రెండవది పవర్ గ్రిడ్. ఈరోజు నాగరిక ప్రపంచంలో కరెంటు లేకుంటే మనుగడ లేదు. 2004వ సంవత్సరంలో నేను విద్యుత్‌కు సంబంధించిన సంస్కరణలను తీసుకువచ్చాను. ఈ దేశంలో సంస్కరణలను తీసుకువచ్చింది ఆనాటి మా పార్టీ ప్రభుత్వంలోనేనని నేను గర్వంగా చెప్పుకోగలను. సంస్కరణలు తీసుకురావడంతో పాటు రెగ్యులేటరీ కమీషన్‌ను ఏర్పాటు చేశాం. జనరేషన్ కంపెనీలను, ట్రాన్స్‌మిషన్ కంపెనీలను, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ఏర్పాటు చేశాం. మిగులు బడ్జెట్ తీసుకువచ్చి, మిగులు కరెంటును తీసుకొస్తే, వినియోగదారులకు నాణ్యమైన కరెంటును ఆనాడు సరఫరా చేస్తే, అది కూడా ఈనాడు అస్తవ్యస్తంగా తయారై ఇటీవల కరెంటు ఎప్పుడొస్తుందో, ఎప్పుడుపోతుందో తెలియని పరిస్థితి దాపురించింది. దానికి అదనంగా గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయం ప్రకారం కంజమ్షన్ ప్రకారం కరెంటు ఇవ్వడం వల్ల ఇంకా ఇబ్బందుల పాలైనాం. అందుకే నేను అధికారం చేపట్టాక కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లి, సంబంధిత మంత్రి గారితో మూడు, నాలుగు సమావేశాలను ఏర్పాటు చేసుకుని కరెంటు విషయంలో సంప్రదింపులు జరపడం జరిగింది. దేశ రాజధానైన ఢిల్లీ, మరియు రాజస్థాన్ రాష్ట్రం ఈ రెంటికి కూడా 24X7 కరెంటు ఇవ్వాలనే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటే, కాదు మా రాష్ట్రానికి కూడా అదే విధానం వర్తించే విధంగా చూడాలని సంబంధిత మంత్రిని

గట్టిగా కోరడం వల్ల దేశంలోని మూడవ రాష్ట్రంగా మన రాష్ట్రానికి 24X7 క్రింద 24 గంటలు కరెంటు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇంక్లూడ్ చేయించాం. రూ.16,000.00 కోట్ల కేంద్ర సహకారం అందుతోంది.

…

కాదు మా రాష్ట్రానికి కూడా ఇవ్వమని గట్టిగా అడిగి దేశంలో మూడవ రాష్ట్రంగా 24x7 24గంటలు కరెంట్ ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్‌ను ఇంక్లూడ్ చేపించాం. రూ.16000 కోట్లు కేంద్రం సహకారం ఇస్తున్నారు. పవర్ సేవింగ్ బల్బ్‌లు కానీ, పంప్ సెట్స్ ఏవైతే ఉనాయో అవి రీప్లేస్ చేస్తున్నాం. రైతులకు ఒక్క పైసా నష్టం లేకుండా వాళ్ల పంప్ సెట్స్ తీసి పవర్ సేవింగ్ పంప్‌సెట్స్ ఏవైతే ఉన్నాయో ఆ ఎఫిషియంట్ పంప్‌సెట్స్ ఇవ్వడానికి ఒక కార్యక్రమం తయారు చేసుకున్నాం. అన్నీ బల్బ్‌లు కూడా రీప్లేస్ సేసి, muncipality తో మొదలు పెట్టి ఎల్ఇడి. వంటి బల్బ్‌లు ఇచ్చి అందులో కరెంట్ సేవ్ అయ్యే బల్బ్‌లతోనే ఆ బల్బ్‌లు రీప్లేస్ చెయ్యాలని అనుకున్నాం. ఇప్పటికే difference చూసి ఉంటారు.

(అధికార పార్టీ సభ్యులు చప్పట్లు )

24x7 ఇంకా పూర్తిగా అమలు చేయక మునుపే 24 గంటలు కరెంట్ ఇవ్వగలిగాం. Industry కి 24 గంటలు కరెంట్ ఇస్తున్నాం. 7 గంటలు వ్యవసాయానికి కరెంట్ ఇస్తున్నాం. ఇక నుంచి 9 గంటలు కరెంట్ ఇస్తాం. దానిని కూడా త్వరలోనే announce చేస్తాం. కేంద్రంతో మాట్లాడిన తరువాత కొంత పవర్ తేడాతో NTPC ప్రాజెక్టును తీసుకు వచ్చాం. నేను ఒక కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నాను. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. NTPC సింహాద్రిలో, విశాఖపట్నంలో ప్లాంట్ పెట్టాలంటే 1000 మెగావాట్స్ పెట్టమన్నాను, పెట్టారు. ఆరోజు 1000 మెగా వాట్స్ కూడా total గా ఆంధ్రప్రదేశ్‌కే dedicate చేసేట్లుగా నేను పోరాడి తీసుకువస్తే, అదే ప్రాజెక్టు ఇంకొక 1000 మెగా వాట్స్ వస్తే, మీ నాయకుణ్ని ఇప్పుడు మీరు పొగుడుతున్నారు. నాకేమి బాధ లేదు కానీ మీ నాయకుణ్ని మీరు పొగుడుకోవాలి. కానీ ఆయన వచ్చిన తరువాత ఆ 1000మెగావాట్స్ విద్యుత్‌ను 4 రాష్ట్రాలకు పంచేశారు.

మళ్లీ ఈరోజున నేను 4000 మెగా వాట్స్ తో NTPC ద్వారా అదే విశాఖపట్నంలో పెట్టిస్తున్నాం. 85 శాతం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చి, మిగిలిన 15 శాతం వేరే రాష్ట్రానికి ఇచ్చేట్లు తీసుకు వచ్చాం. మనసు ఉంటే, కమిట్‌మెంట్ ఉంటే మార్గాలు ఉంటాయి తప్ప మన ఇష్ట ప్రకారం చేస్తే జరగదు. అదే ఈరోజు చూపిస్తున్నాం. అందుకనే పవర్‌ను అన్నీ గ్రామాలకు తీసుకువస్తాం. ఏ గ్రామంలో ఏ పేదవాడికి కూడా కరెంట్ లేదనకుండా 24X7 కరెంట్ ఇచ్చే వరకు ఒక గ్రిడ్ రూపేణా దీన్ని ఏర్పాటు చేస్తామని కూడా మీకు తెలియజేస్తున్నాను. రెండవది ఏమనగా, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. చాలా సమస్యలు వస్తున్నాయి. గ్రామాలనుండి

మేయిన్ రోడ్‌లోకి రాలేము. అందుకనే ఈరోజు రోడ్ గ్రిడ్ పెట్టి ప్రతి గ్రామంనుండి తారు రోడ్ ద్వారా MIX రోడ్‌కు కనెక్ట్ కావాలి.

రద్దీనీ బట్టి, ట్రాఫిక్‌ను ఎక్కడికి అక్కడ 2 లైన్ కానీ, 4 లైన్స్ కానీ, 8 లైన్స్ కానీ, National Highways కు కానీ integrate చేయాలనుకుంటున్నాం. ఆరోజు NDA హయాంలో Golden Quadrilateral Road, రోడ్ వచ్చిందంటే, ఆరోజు చూపించిన చొరవే. చిన్న చిన్న దేశాలు రోడ్స్ వేసుకుంటున్నప్పుడు మనం వేసుకోలేక పోతున్నప్పుడు ఆనాటి ప్రధానమంత్రి గారు ముందుకు వచ్చి దానికి శ్రీకారం చుట్టారు. ఈరోజు National Highway వచ్చింది. ఈరోజున Chennai to calcutta చూస్తే Itchapuram వరకు 4 లైన్ రోడ్ ఉంది. రేపో ఎల్లుండో 6 లైన్ అవుతుంది, 8 లైన్, 10 లైన్ కూడా అవుతుంది. అలాంటి రోడ్స్ రావాలనేది నాకోరిక. రోడ్ గ్రిడ్ ద్వారా ప్రతిఒక్క హాబిటేషన్‌కు బిటి.రోడ్ కనెక్ట్ చేసే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటామని కూడా మీకు హామీ ఇస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులచే చప్పట్లు )

ఆ విధంగానే మనకు గ్యాస్ ఉంది. Natural Gas ఉంది. ఆ గ్యాస్‌ను మనం ఉపయోగించుకోలేకపోయాము. ఈరోజు dispute వచ్చింది. ఆరోజే Infrastructure Development Corporation పెట్టి Gail and Infrastructure రెండూ కలిపి పైప్‌లైన్ ద్వారా గ్యాస్ తీసుకు రావాలనుకుంటే అది కూడా defunct అయింది. 32 లక్షల డ్వాక్రా సంఘాలకు LPG gas ఒకప్పుడు డ్వాక్రా సంఘాల పేదవాళ్లు గ్యాస్‌తో వంట చేస్తామని అనుకోకపోతే, కాదు ఈ కట్టెల పొయ్యితో మీరు బాధ పడడం కరెక్ట్ కాదని ప్రతిఒక్క ఇంటికి LPG Gas ఇవ్వాలని 32,00,000వంట గ్యాస్ కనెక్షన్స్ ఇప్పించాను. ఆ 32,00,000 కనెక్షన్స్ కూడా stove ఉచితంగా ఇచ్చాం. గ్యాస్ కనెక్షన్‌కు ఒక పైసా ఖర్చు లేకుండా ఉచితంగా ఇచ్చాం. ఈరోజు మళ్లీ కేంద్రంతో మాట్లాడాను . ఒకటే ఆలోచించాం గ్యాస్ గ్రిడ్ ద్వారా రెండు LPGs , LNGs పెట్టాం. ఒక LNG ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే నిర్ణయం చేశాం. గంగవరంలో ఒకటి, ఇంకొక LNG కాకినాడలో పెట్టాం. ఈరోజు చూస్తే కాకినాడ నుండి విజయవాడకు పైప్‌లైన్ ఉంది. ఆ పైప్‌లైన్ విశాఖపట్నం తీసుకువెళుతున్నాం. అదే పైప్‌లైన్ విజయవాడ నుండి తిరుపతి తీసుకువస్తున్నాం.

ఈరోజు మరోప్రక్క Gujarat నుండి ఒక పైప్‌లైన్ తీసుకొని బెంగళూరు తీసుకొచ్చారు. అది కూడా అనంతపూర్, చిత్తూరు జిల్లా తిరుపతి కనెక్ట్ చేస్తున్నాం. కడప, కర్నూల్, ఇవన్నీ కూడా కనెక్ట్ చేసి టోటల్ గ్యాస్ గ్రిడ్ ద్వారా ప్రతి ఒక్క ఇంటికి PNG ద్వారా గ్యాస్ ఇవ్వాలనీ, Industry పెట్టుకోవాలంటే LNG ద్వారా గ్యాస్ ఇవ్వాలనీ, వెహికల్స్‌కు CNG ద్వారా గ్యాస్ ఇవ్వాలని ఒక ప్రణాళిక తయారు చేసుకున్నాం. రాగల ఐదు సంవత్సరాల్లో ప్రతిఒక్క ఇంటికి

LPG ద్వారా వంటచేసుకునే విధంగా ఈ ప్రభుత్వం ఒక ప్రణాళిక తయారు చేస్తున్నాం. ఒక గ్యాస్ గ్రిడ్ కుడా ఏర్పాటు చేస్తున్నాం. దీనిద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ముందుకుపోతున్నాం.

ఈరోజు ఇంకోప్రక్కన చూస్తే "optic broad band" నిన్ననే ప్రధానమంత్రి ప్రకటించారు. "Digital India " ప్రతి ఒక్క ఇంటికి ఫైబర్ కనెక్టివిటీ రావలి. ఈరోజు 4G వస్తోంది. ఇంగా అనేక విధాలుగా సర్వీసెస్ వస్తున్నాయి. ప్రతి ఒక్క ఇంటికీ Optic broad band connectivity ఇప్పించాలని ఉంది. అందుకోసం అన్నీ వస్తున్నాయి. wi-fi వస్తుంది. content వస్తుంది. ఇంట్లో కూర్చుంటే, ప్రపంచంలో ఏం జరుగుతుందో మీ టివీ. ద్వారా మీరు చూసుకునే పరిస్థితే కాకుండా ఏ content కావాలన్నా మన ఇంట్లో మనం చూసుకునే పరిస్థితి వచ్చింది. అలాంటి పరిస్థితుల్లో ఈ 5 Grids ద్వారా ఒక పక్క మంచినీళ్ళు, ఒక ప్రక్క కరెంట్, ఒక ప్రక్క గ్యాస్, ఒక ప్రక్క రోడ్, ఒక ప్రక్క Fibre optic broad band ఈ ఐదు connectivities ఇస్తే మిగిలిన activities అన్నీ వాళ్లు stock చేసుకుంటారనే ఉద్దేశ్యంతో దీనికి గ్రిడ్స్ తయారు చేస్తున్నాం.

ఈ కార్యక్రమాలను ఒక పద్ధతి ప్రకారం తీసుకున్నాను. ఈ గ్రిడ్స్, మిషన్స్ కాకుండా ఒక కాంపెయిన్ మోడ్‌లో తీసుకోవాలి. ప్రజల్ని ఎప్పటికప్పుడు చైతన్యం చేయాలనే ఉద్దేశ్యంతో పేదరికంపై గెలుపు. ఈ ప్రభుత్వం ఏ ప్రోగ్రామ్ చేసినా పేద వాళ్లను దృష్టిలో ఉంచుకొని చేస్తాం. ఏ కార్యక్రమంలోనూ, పేద వాళ్లను దృష్టిలో పెట్టుకుంటాం. పేదరికంపై గెలుపు అనే కార్యక్రమం ద్వారా పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడం తెలుగుదేశం పార్టీ ఒక సిద్ధాంత పరంగా పెట్టుకున్నాం. దానికోసం ఈ కార్యక్రమాన్ని campaign mode లో తీసుకువెళ్తాం. నేను పిలుపు ఇస్తున్నాను, డ్వాక్రా సంఘాల్లో ఎవరైనా మెంబర్లుగా లేకపోతే వారు కూడా చేరండి. వాళ్లను కూడా చేర్చుకుంటాం. ఏ విధంగా చేస్తే వారి ఆర్థిక వనరులు పెరుగుతాయో, వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయో, వాళ్ల కష్టాలు తీర్చడానికి ముందుకు పోతాం. ఇవి చేయడం పెద్ద సమస్య కాదు. ఎందుకంటే ఈ రోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి గారు పాజిటివ్‌గా ముందుకు పోతున్నారు. ఆ అభివృద్ధిలో మనం కూడా చేయికలిపి concentrate చేస్తే, నూరు శాతం సాధ్యమవుతుంది. చేస్తాం, చేసి చూపిస్తాం.

"పొలం పిలుస్తోంది". ఈ రోజు రైతులున్నారు, ఇబ్బందుల్లో పడ్డారు. చాలా సమస్యలున్నాయి. 10 సంవత్సరాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ఈ రోజు దేశంలో, రాష్ట్రంలో రైతాంగం చితికిపోయింది. అన్నదాత చాలా ఇబ్బందుల్లో పడ్డారు. నేను పాదయాత్రకు వెళ్లిన సందర్భంలో చూశాను. రాత్రి 2 గంటల సమయంలో మిషన్ వేయడానికి వచ్చి రోడ్‌మీద కూర్చొని చలిమంట వేసుకొని తద్వారా ఎప్పుడు కరెంటు వస్తుందా అంటూ జాగారం చెసిన సంఘటన చూశాను. నేను నిజామాబాద్‌లో చూశాను, అక్కడ బి.ఇ. చదివిన అబ్బాయి

చలిమంట వేసుకుంటూ నాతో చెప్పారు. మానాన్న నన్ను బిఇ. చదివించారు, నాకు ఉద్యోగం రాలేదు, ఆయన రుణం తీర్చుకోడానికి కరెంటు ఎప్పుడొస్తుందో అప్పడు మిషన్ వేయడానికి వచ్చాను అన్నారు. అయినా నాకు భయంగా ఉంది, ఎందుకంటే ఈ మిషన్ దగ్గర పాములుంటాయి వైర్లు సరిగా లేవు షాక్ కొడుతుందని భయంగా ఉంది అని చెప్పారు. అయినా నా తండ్రి రుణం తీర్చుకునేందుకు వచ్చాను అన్నారు. అలాంటి దృశ్యాలు నా కళ్లముందు కనపడుతున్నాయి. 208 రోజులు 2817 కిలో మీటర్లు తిరిగాను. నాకు ఇవన్నీ గుర్తున్నాయి. ఏమిచేయాలి అని ఆలోచించినప్పుడు "పొలంపిలుస్తుంది" అనే కార్యక్రమం ఇచ్చాం. రుణాలు మాఫీ అసాధ్యం అని చాల మంది చెప్పారు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

నేను 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 10 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకునిగా పనిచేశాను. ఇవన్నీ నాకు తెలుసు, మీ దగ్గర నేను పాఠాలు నేర్చుకోవాల్సిన పనిలేదు.

...

నేను ఎకనామిక్ స్టూడెంట్ని. నాకన్నీ తెలుసు. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఇంకా ఏమైనా ఉంటే కొత్తగా స్కూలుకెళ్లి నేర్చుకొని రండి. తర్వాత మాట్లాడుకోవచ్చు. సమైక్యరాష్ట్రంగా ఉన్నప్పుడు రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఇది అనాగరికం, బాధాకరం. అందుకే ఆలోచించి రైతు రుణమాఫీ గురించి చెప్పాను. పంట రుణాలను పూర్తిగా మాఫీ చేస్తానన్నాను. అదేవిధంగా ఆడబిడ్డల బాధలను చూసిన తర్వాత, వాళ్లు తీసుకున్న పంట రుణాలను, బంగారంపై తీసుకున్న రుణాలను కూడా మాఫీ చేస్తానన్నాను. ఆ మాటకు కట్టుబడే, ఈరోజు ఇబ్బందులున్నా, రైతుల బాధలను చూసిన తర్వాత, వాళ్ల కష్టాలు వాళ్లవి కావు, నేను భరిస్తానని, వాళ్ల కష్టాలను నా భుజ స్కందాలపై పెట్టుకోవాలనే ఉద్దేశంతోనే రైతుల రుణాలను మాఫీ చేశాను. కసరత్తు చేస్తున్నాం. తప్పకుండా చేస్తాం. చేయడమే కాదు, చేసి చూపించి, మీరు "కాదు అనుకున్నది నేను చేశానని'' చేసి చూపిస్తాను. (ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు) ఇది జరుగుతుంది. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీరు ఏదో నాకు పాఠాలు చెప్పడం కాదు. అది కష్టం. అది నాకు తెలుసు. కానీ మనం రైతుల రుణం తీర్చుకోవాలి. ఒక రైతు కుటుంబంలో పుట్టాం. ఆ రైతు పడే ఇబ్బందులు చూసిన తర్వాత, ఆ రైతుకు న్యాయం చేయాలి అనే ఉద్దేశంతోనే నేను ఈ నిర్ణయం తీసుకున్నాను. ఇప్పటికే అన్ని ప్రణాళికలను తయాయచేసుకున్నాం. ఎన్యుమరేషన్ అవుతోంది. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీరు చెబితే నేను చేయలేదు. మీరు వద్దంటే నేను మానలేదు. నేను దృఢ సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నాను. ఈ నిర్ణయాన్ని అమలు చేస్తాను. చేయడమే కాదు, వ్యవసాయాన్ని లాభసాటిగా తయారుచేసేవరకు ఈ "పొలం పిలుస్తోంది'' కార్యక్రమంతో ముందుకు వెళ్తాం. (ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు) ఆ నమ్మకాన్ని నామీద

పెట్టుకున్నారు. నేనైతే మొండితో చేస్తాననే ఉద్దేశంతోనే ప్రజలు ముందుకొచ్చారు. అందుకే ఇది చేసి నిరూపిస్తాం.

అదే విధంగా, పేదవాళ్లకి కూడా ఇబ్బందిలేకుండా ఉండాలనే ఉద్దేశంతో, డ్వాక్రా సంఘాలలో ఒక్కో సంఘానికి రూ.1 లక్ష రుణ మాఫీని అనౌన్స్ చేశాను. కొన్ని సంఘాల్లో ఎక్కువ మంది ఉన్నారు. అలా ఎక్కువ మంది ఉండటం వల్ల మంజూరైన రుణంలో తమకు తక్కువ భాగం వస్తుందని ఆయా సంఘాల వారు బాధపడుతున్నారు. వీలైతే అలాంటి సంఘ సభ్యులందరికీ డ్వాక్రాలో న్యాయం జరిగేలా మేం పాలసీని తీసుకుని ముందుకెళ్తాం అని కూడా మీకు తెలియజేస్తున్నాను. (ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు)

అదే విధంగా, "బడి పిలుస్తోంది'' కార్యక్రమం. ఈరోజు పేద పిల్లలు స్కూళ్లకు వెళ్లలేకపోతున్నారు. నేను గతంలో బ్రిడ్జి స్కూల్స్ పెట్టాను. 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలు స్కూల్లో ఉండాలని, ఆడుకుంటూ, పాడుకుంటూ చదువుకోవాలి. అలాంటి వయసులో ఎక్కడికో లేబర్‌గా వెళ్లటం, లేక చైల్డ్ లేబర్‌గా తయారుకావడం చాలా బాధాకరమైన ఉద్దేశంతో ఆరోజు నేను ఇన్సెంటివ్‌గా ఆ ప్రోగ్రాంను తీసుకొన్నాను. ప్రతీ ఒక్క కిలోమీటరుకు ఎలిమెంటరీ స్కూలును, 3 కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను, 5 కిలోమీటర్లకు ఒక హైస్కూల్‌ను, మండలాల్లో జూనియర్ కాలేజీలను, రెవెన్యూ డివిజన్‌లలో ఇంజనీరింగ్ కాలేజీలను, జిల్లాల్లో మెడికల్ కాలేజీలను పెట్టడం జరిగింది. ఆరోజుల్లో మేం తీసుకున్న చొరవ వల్ల, ఈరోజు రాష్ట్రంలో నాలెడ్జ్‌లో చూస్తే... ఏ రెండు రాష్ట్రాలలో చూసినా హయ్యర్ ఎడ్యుకేషన్‌లో మన రాష్ట్రమే ముందు ఉంది. ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను మాత్రం నాశనం చేసి, భ్రష్టు పట్టించారు. ఈరోజు మన రాష్ట్రం 31వ స్థానంలోకి వచ్చింది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపనేత శ్రీ జ్యోతుల నెహ్రూ గారు (మైకు లేకుండా) బడ్జెట్ పై ఉపన్యాసం ఇవ్వండి సర్ అని అన్నారు)

కాసేపు ఓపిక పట్టండి. ఇవన్నీ మీకు అవసరం.

అదేవిధంగా, "బడి పిలుస్తోంది'' అనే కార్యక్రమం ద్వారా, రాష్ట్రంలో ప్రతీ ఒక్కరినీ చదివించాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నాం. గతంలో "నీరు – మీరు'' కార్యక్రమాన్ని పెట్టాం, ఇప్పుడు "నీరు – చెట్టు" కార్యక్రమం ద్వారా వాటర్ కన్జర్వేషన్, ఎన్విరాన్‌మెంట్‌ని ప్రొటెక్ట్ చేసి, ఎప్పుడూ కూడా కరవు లేకుండా, కరవు రహిత ప్రాంతంగా చేయాలని అనుకొంటున్నాం. కృష్ణా, గోదావరి, పెన్న, వంశధార, నాగావళి నదులున్నాయి. ఈ నీటిని సరిగా ఉపయోగించుకుని, వర్షపు నీటిని సక్రమంగా ఉపయోగించుకుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కరవు అనే మాట రాదు. నేను అందుకే ఆలోచించాను. ఆంధ్రప్రదేశ్‌కు అన్ని పద్ధతులూ ఉపయోగించుకుని వాటర్ కన్జర్వేషను,

వాటర్ మేనేజ్‌మెంట్, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ అన్నీ చేసి, కరవు మనల్ని చూస్తే భయపడాలనే ఉద్దేశంతో, ఈరోజు "నీరు–చెట్టు" కార్యక్రమాన్ని పెట్టాం. (ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు) ఇది జరుగుతుంది, (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీరు నోటి మీద చెయ్యి వేసుకుంటూ ఉండండి, మీకు ఆశ్చర్యమే కలుగుతుంది. ఇదే విధంగా గతంలో నేను చెబితే, మీలాంటి అమాయకులే, ఈయన ఏదో కథలు చెబుతున్నాడు, ఇవన్నీ జరుగుతాయా? అని అనుకుంటే, 10 సంవత్సరాల తర్వాత దేశం అంతటా నేను చెప్పిందే కరెక్ట్ అని అభినందించే పరిస్థితి వచ్చింది. (ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు) అపోజిషన్ పార్టీ వాళ్లు ఎప్పుడూ అపోజిషన్ పార్టీగానే ఉంటారు. ఏ బాధా లేదు. (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ ఆర్. శివ ప్రసాదరెడ్డిని ఉద్దేశించి) పాపం ఒక ఎం.ఎల్.ఏ. అయితే దణ్ణం పెడుతున్నాడు. శ్రీ వెంకటేశ్వర స్వామి దగ్గరకి వెళ్లి దణ్ణం పెట్టాల్సి వస్తాది తమ్ముడూ. ఆ విషయం గుర్తు పెట్టుకో. నా ఆత్మ స్థైర్యం ముందు మీరెవ్వరూ తట్టుకోలేరు. (ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు) ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోండి. మీరు మైండ్ గేం ఆడాలనుకొంటున్నారు. మీ మైండ్ గేమ్‌కు వందరెట్లు మైండ్ గేం ఆడే సత్తా నాకుంది తమ్ముడూ, కూర్చో. ఏం బాధ లేదు, నువ్వు కూర్చో. నీ కథ చూస్తాను, కూర్చో. నీలాంటి వాళ్లకు కొన్ని లక్షలమందికి సమాధానం చెప్పాను తమ్ముడూ కూర్చో. నేను చెప్పినవన్నీ ఈ రాష్ట్రంలో జరగకపోతే, నువ్వు ఈ రాష్ట్రంలో ఉండటానికి అర్హతే ఉండదు. ఆ మాట గుర్తు పెట్టుకో. నేను చేసి చూపిస్తాను, అప్పుడు నువ్వొచ్చి నాతో మాట్లాడు.

మన రాష్ట్రం గురించి ఒక ప్రణాళిక ప్రకారం ఆలోచిస్తున్నాను. ఈ ప్రణాళిక ప్రకారం రాష్ట్ర స్థూల జిడిడిపిని పెంచాలి. జిఎస్‌డిపినే కాకుండా, రాష్ట్ర స్థూల ఉత్పత్తే కాకుండా, రాష్ట్రంలోనే కాకుండా జిల్లాలో కూడా డిడిపి పెరగాలి. ఆ డిడిపి పెరగాలంటే ఏవిధంగా చేయాలో ఆలోచించి, దానికొక నిర్దిష్టమైన కార్యక్రమం పెట్టుకున్నాం. రెండవదేమంటే పెర్ కేపిటా ఇన్‌కమ్‌ను పెంచుకోవలసిన అవసరం ఉంది. నేను చెప్పినట్లు నీళ్లు అయితే చాలా ఉన్నాయి. మన రాష్ట్రానికి ఉన్నంత మినరల్ వెల్త్ ఏ రాష్ట్రానికి కూడా లేదు. బాక్సైట్ ఉంది. Act 1 of 1970 ఉంది. గతంలో అంతా ఒక తతంగం చేశారు. గిరిజన హక్కులను పూర్తిగా దెబ్బ తీశారు. గిరిజన హక్కులను కాపాడి, అవసరమైతే, ఆ వనరులను గిరిజనులే ఉపయోగించుకుంటే, ఉపయోగపడుతుంది. అలాంటి బాక్సైట్ ఒకవైపు ఉంది.

గోదావరి, కృష్ణాలో గ్యాస్ బేసిన్ ఉంది. ఇటీవల, చింతలపూడి ఏరియాలో బొగ్గు కూడా ఉంది. గ్రానైట్, బెరైటీస్, ఐరన్‌ఓర్, లైమ్‌స్టోన్, బీచ్ సాండ్ ఉన్నాయి. ఇలాంటి వనరులు, భూగర్భ ఖనిజ సంపద ఒరిస్సా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తప్ప, ఎవరికీ లేవు. అబండెంట్ గ్రౌండ్ మినరల్ వెల్త్ మనకు ఉంది. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలు ముందున్నాయి. ఆ రాష్ట్రాలకు అటువంటి సంపద లేదు. అలాంటి సంపద మన రాష్ట్రానికుంది. దీనిని ఉపయోగించుకుంటే బ్రహ్మాండంగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది.

అదేవిధంగా ఈరోజు టెక్స్‌టైల్స్ కూడా మనకు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. కర్నూలు, అనంతపూర్, గుంటూరులో కాటన్ పండుతుంది. ఈ కాటన్‌ను ఆధారంగా చేసుకుని టెక్స్‌టైల్ పార్కులను క్లస్టర్స్‌గా అభివృద్ధి చేసి, టెక్స్‌టైల్స్ మిల్లులు గాని, గార్మెంట్స్ గాని తయారుచేసి మాగ్జిమమ్ ఉద్యోగాలు కల్పించడానికి ఏమేమి చేయాలో, ఇవన్నీ చేయడానికి ముందుకెళ్తున్నాం.

అదేవిధంగా, హార్డ్‌వేర్ పార్క్‌లను, ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీకోసం చాలా అవకాశాలున్నాయి. 2020వ సంవత్సరం నాటికి 400 బిలియన్ $ import చేసుకోబోతున్నాం. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఇవన్నీ మీకు చెబితే లెక్కల్లో పాపం.. మళ్లీ మీకు ఆశ్చర్యం వేసి తిరిగి నవ్వడం, అటువంటివి ఏవో చేసే పరిస్థితికి వస్తారు. ఇప్పుడు మీరు చూస్తే, గౌరవ ప్రధానమంత్రి ఎక్కడికి వెళ్లినా Made in India కావాలని చెబుతున్నారు. దానిని ఒక స్ఫూర్తిగా తీసుకోవాలి. నిన్న జపాన్‌ను చూస్తే, రాబోయే 5 సంవత్సరాల్లో 36 బిలియన్ $ ను భారతదేశంలో పెట్టుబడులు పెడతామంటున్నారు. ఇవన్నీ చూసిన తర్వాత జిల్లాకి ఒక హార్డ్‌వేర్ పార్క్, ఎలక్ట్రానిక్ పార్క్‌ను పెడితే పెద్ద ఎత్తున మనం ఉపయోగించుకోవచ్చు. ప్రారంభంలో కష్టంగా ఉంటుంది. నేను ఐ.టి. గురించి మాట్లాడినప్పుడు చాలామంది ఇదేవిధంగా మాట్లాడారు. ఆరోజు ఎగతాలి చేసిన వాళ్లు, ఈరోజు ఐ.టి. గురించే ఎక్కువగా మాట్లాడే పరిస్థితికి వచ్చారు. అలాంటి హార్డ్‌వేర్‌పైన ఎం.ఎల్.ఏ.లు అందరూ దృష్టి పెట్టండి. జిల్లాకి ఒక హార్డ్‌వేర్ పార్క్, ఎలక్ట్రానిక్ పార్క్‌ను ఇస్తాం. ఇప్పటికే పాలసీలను తయారుచేశాం. One of the best Policy. దేశంలో ఎక్కడా లేని పాలసీలను మనం క్రియేట్ చేశాం. దీన్ని కూడా ఇంకా మార్కెట్ చేసుకోగలిగితే, జపాన్, తైవాన్, సౌత్ కొరియా ఇలాంటి దేశాలన్నీ హార్డ్‌వేర్‌లో, ఎలక్ట్రానిక్ రంగంలో బలంగా ఉన్నాయి. ఆ దేశాలకు కూడా ఆహ్వానం పంపిస్తున్నాం, రమ్మంటున్నాం, మార్కెటింగ్ చేస్తున్నాం, దీనివల్ల ఉపయోగం ఉంటుంది.

రెండోదేమంటే, వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి, మెగా ఫుడ్ పార్క్‌ను ప్రతీ జిల్లాలో పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫుడ్ పార్క్‌వలన అగ్రో ప్రాసెసింగ్ వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ప్రతీ జిల్లాకు వ్యవసాయ ఫుడ్ పార్క్‌ను ఇస్తున్నాము.

...

మన రాష్ట్రంలో పర్యాటక రంగానికి కావల్సినన్ని వనరులు చాలా ఉన్నాయి. 7 దేవాలయాలున్నాయి. కడపలో దర్గా ఉంది. దేశంలో ఎక్కడా లేని సంపద మన రాష్ట్రంలో ఉంది. పర్యాటక రంగం జి.ఎస్.డి.పి. కాంట్రిబ్యూషన్ 14 శాతంగా ఉంది. కేరళలో 17.5 శాతం ఉంటే, దాని తరువాత రెండవ రాష్ట్రంగా మన దగ్గర 14 శాతం జి.ఎస్.డి.పి. ఉంది. ఈ రంగాన్ని ఇంకా అభివృద్ధి పరచగలిగితే ఆదాయం ఇంకా పెరుగుతుంది. మనకి తిరుమల తిరుపతి దేవస్థానం ఉంది. శ్రీవేంకటేశ్వరస్వామి, ఒక పవర్‌ఫుల్ గాడ్. ఆ ఊరి దగ్గరలో నేను పుట్టడం నా అదృష్టంగా

భావిస్తున్నాను. ఎంత పవర్‌ఫుల్ గాడ్ అంటే, శ్రీ వేంకటేశ్వర స్వామికి హాని తలపెట్టినవారెవ్వరూ, బాగుపడలేదు అని ఒక ప్రతీతి ఉంది. ఆవిధంగా, ఆ దేవుడు ఎస్టాబ్లిష్ చేసుకున్నాడు. ఈరోజు ఆ దేవుని పేరు మీద రూ.8500 కోట్లు ఫిక్స్డ్ డిపాజిట్ ఉంది. 5300 కిలోల బంగారం ఉంది. దాని విలువ రూ.1500 కోట్లు. అంటే శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆదాయం, ఫిక్స్డ్ డిపాజిట్‌లు కలిపి రూ.10,000 కోట్లు ఉన్నాయి. సంవత్సర ఆదాయం ఇంకా ఎక్కువ వస్తుంది. కేవలం తిరుమల తిరుపతి దేవస్థానం వల్లనే తిరుపతి పట్టణం ఇంతగా అభివృద్ధి చెందింది.

మనకి రూ.25000 కోట్లు ఆదాయాన్నిచ్చే దేవాలయాలు ఏడు ఉన్నాయి. ఈ ఆదాయాన్ని మన రాష్ట్రంలో ఉపయోగించుకోవడానికి బ్రహ్మాండంగా అవకాశముంది. అదేవిధంగా, కడపలో ఒక దర్గా ఉంది. ఈ దర్గాకు దేశమంతటి నుండి భక్తులు వస్తుంటారు. అటువంటి పవర్‌ఫుల్ దర్గా మనదగ్గర ఉంది. ఇవన్నీ ఉపయోగించుకుంటూనే, మన పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయడానికి చాలా అవకాశాలున్నాయి. అలాంటి అవకాశాలన్నీ ఉపయోగించుకోవాలనుకుంటున్నాం. బీచ్ రిసార్ట్స్ ఉన్నాయి. ఎకో టూరిజానికి అవకాశాలున్నాయి. బ్రహ్మాండమైన సమ్మర్ రిసార్ట్స్ కోసం, లంబసింగి, అరకు వంటి మంచి ప్రదేశాలున్నాయి. వాటిని ఏవిధంగా అభివృద్ధి చేయాలో, ఆవిధంగా అభివృద్ధి చేసి మార్కెటింగ్ ఇవ్వగలిగితే, తప్పకుండా 20, 25 శాతం పర్యాటకం అభివృద్ధి చెందుతుంది, డబ్బులు వస్తాయి, ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది. దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం. ఈ ప్రాధాన్యత ప్రకారం ముందుకు పోతాం. అందరూ కూడా ఈవిషయమై ఇంటరెస్ట్ చూపాలి. ఎందుకంటే, రాష్ట్రంలో శాంతి, భద్రతలు లేకపోతే పర్యాటకులు రారు. ఢిల్లీలో ఒక మహిళపైన అత్యాచారం జరిగితే, ప్రపంచం అంతా భయపడే పరిస్థితి వచ్చింది. నేను గౌరవ శాసనసభ్యుల్ని ఒక్కటే అడుగుతున్నా. పరిస్థితులు మారుతున్నాయి. ***వల్లగానీ, అరవడం వల్లగానీ, 'లా' బ్రేకింగ్ వల్ల గానీ లాభం లేదు. రాష్ట్రం బాగుపడాలంటే, అందరం కూడా కలిసి శాంతి, భద్రతలను కాపాడడం ద్వారా ప్రపంచానికి ఒక సంకేతం ఇవ్వగలిగితే, టూరిజం, ఇండస్ట్రీస్ వంటివి పెద్దఎత్తున వస్తాయి. దానివల్ల ఆదాయం వస్తుంది. ఉద్యోగాలు వస్తాయి.

ఈరోజు సిమెంట్ ఇండస్ట్రీస్‌కు కావలసిన వనరులు మనదగ్గర చాలా ఉన్నాయి. బిర్లా, మద్రాస్ సిమెంట్స్ కంపెనీల వారు ఇటీవల నా దగ్గరకు వచ్చి, నన్ను ఒకటి అడిగారు 'మీరు కొలిమికుంట్లకి 20 కి.మీ. మేర రైల్వే ట్రాక్ వేయిస్తే మేమొక ఐదారుమంది అక్కడ సిమెంట్ ఫ్యాక్టరీలు పెడతాం. అక్కడ లైమ్‌స్టోన్ ఉన్నందున, 15 నుండి 20 మిలియన్ టన్స్ కెపాసిటీ గల సిమెంట్ ఫ్యాక్టరీలు పెడతామ'ని ముందుకు వచ్చారు. అంటే, ఒక చిన్న పనిచేస్తే మనకు ఎంత వస్తుందో మనం గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. దాన్ని కూడా నేను వర్క్‌ఔట్ చేస్తున్నా. వీలైనంత తొందరలోనే దాన్ని పూర్తి చేస్తామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అదే

*** Expunged as ordered by the Chair

మాదిరిగా మచిలీపట్నం –వన్ ఆఫ్ ద బెస్ట్ పోర్ట్స్, వచ్చే అవకాశం ఉంది. దాని కోసం 5 సంవత్సరాలపాటు పోరాడారు. కానీ, పోర్టు మాత్రం రాలేదు. అక్కడ ఆయిల్ రిఫైనరీ, క్రాకరీ యూనిట్స్ వస్తే, వాటి అనుబంధ పరిశ్రమలు కూడా వస్తాయి. దానికి కూడా వర్క్అౌట్ చేస్తున్నాం.

ఇంకొకటి, కాకినాడ–పాండిచ్చేరి 'వాటర్–వే' ఉంది. అక్కడ ఓల్డ్ బకింగ్‌హామ్ కెనాల్ ఉంది. ఈ ఓల్డ్ బకింగ్‌హామ్ కెనాల్‌ను మనం పునరుద్ధరించుకుంటే, తక్కువ ఖర్చుతో కూడిన రవాణా మార్గంగా ఉపయోగపడుతుంది. పర్యాటకానికి కూడా ఉపయోగపడుతుంది. పోలవరం ప్రాజెక్టు వస్తోంది. రాజమండ్రి నుండి పోలవరం ప్రాజెక్టు ద్వారా భద్రాచలం వరకు కూడా ఆ 'వాటర్–వే' ను పొడిగించుకునే అవకాశం ఉంది. మనకి ఈ వనరులు ఉన్నాయి. అదేవిధంగా ఇబ్బందులుకూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం కొన్ని కమిట్‌మెంట్స్ ఇచ్చింది. ఆ విషయం కూడా మనం ఈ హౌస్‌లో గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వం మనకి, వెనుకబడిన ప్రాంతాల కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ప్యాకేజ్ ఇచ్చారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలకు, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు ఈ స్పెషల్ ప్యాకేజ్‌ను ఇచ్చారు. ఇండస్ట్రీస్ కోసం స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇచ్చారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాంచల్ రీతిలో ఈ ఇండస్ట్రీస్ ఇన్సెంటివ్స్ ఇస్తామని చెప్పారు. మరొకప్రక్క స్పెషల్ స్టేటస్ ఇచ్చారు. ఈ స్పెషల్ స్టేటస్ ప్రకారం మనం భారత ప్రభుత్వం ఇచ్చే ఫండ్స్ గానీ, లేకపోతే ప్రపంచంలో ఎక్కడినుంచైనా మనం అప్పు తెచ్చుకుంటే, ఆ అప్పులో 90 శాతం భారత ప్రభుత్వం భరిస్తుంది. 10 శాతం మాత్రమే మనం కట్టుకోవాల్సివుంటుంది. ఈ స్పెషల్ స్టేటస్ 5 సంవత్సరాలు ఉంటుందని ఆనాటి ప్రధానమంత్రి చెప్పారు. ఆనాడు అరుణ్‌జైట్లీ 10 సంవత్సరాలు స్పెషల్ స్టేటస్ కావాలని గట్టిగా పోరాడారు. ఇప్పుడు ప్రస్తుతం ఉన్న ఎన్.డి.ఏ. ప్రభుత్వం కనుక 10 సంవత్సరాలు స్పెషల్ స్టేటస్ ఇస్తే, ఇరిగేషన్ ప్రాజెక్టులు గానీ, రోడ్ల ప్రాజెక్టులు గానీ, ఏ ప్రాజెక్టులు వచ్చినా మనకు 90 శాతం గ్రాంట్ వచ్చే అవకాశం ఉంటుంది. ఈ ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ వస్తే, ఆటోమేటిక్‌గా నేను చెప్పిన ఇండస్ట్రీస్ అన్నీ, సులభంగా మన రాష్ట్రానికి వచ్చే అవకాశముంటుంది. ఇది మనం సాధించుకోవాల్సిన అవసరముంది.

అదేమాదిరిగా, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్‌లో షెడ్యూల్ 13, సెక్షన్ 93లో, అగ్రికల్చర్ యూనివర్శిటీ–1, ఐ.ఐ.ఎం.–1, ఐఐఐటి–1, ట్రైబల్ యూనివర్శిటీ–1, ఎన్ఐటి–1, సెంట్రల్ యూనివర్శిటీ–1, ఏఐఎంఎస్–1, ఎన్ఐడిఎం(డిజాస్టర్ మేనేజ్‌మెంట్), అదేమాదిరిగా ఐజర్(IISER)–1, ఐఐటి–1, పెట్రోలియం యూనివర్శిటీ, ఇవన్నీ ఇచ్చారు. నేను ఏయే జిల్లాలకు ఇచ్చానో కూడా చెప్తాను. నా ఉద్దేశం ఒక్కటే. దీన్నంతా ఉపయోగించుకుని, మన రాష్ట్రాన్ని ఒక ఎడ్యుకేషనల్ హబ్‌గా తయారుచేసుకునే అవకాశముంది. ఎందుకంటున్నానంటే, దేశంలో మొట్టమొదటిసారిగా ఇక్కడ చదువుకున్న వాళ్ళు అమెరికాకు వెళ్ళారు. మన రాష్ట్రం నుంచి డాక్టర్లు వెళ్ళారు, తరువాత ఇంజనీర్లు వెళ్ళారు. చాలామంది చదువుకున్నవాళ్ళున్నారు.

హయ్యర్ ఎడ్యుకేషన్‌లో మనం నెం.1 స్థానంలో ఉన్నాము. ఇప్పుడైతే ఇన్‌స్టిట్యూషన్స్ లేవు గానీ, కేంద్రం ఇచ్చే ఈ ఇన్‌స్టిట్యూషన్స్ తీసుకుని, మనం కూడా కొంత ముందుకు పోగలిగితే, ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చెయ్యొచ్చు. మెడికల్ హబ్‌గా కూడా తయారు చేసుకోవచ్చు. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఉండే ఎంటర్‌ప్రెన్యుయర్స్ చైన్ ఆఫ్ హాస్పిటల్స్ పెట్టారు. అపోలో, కేర్, సిమ్స్, మెడ్‌సిటీ, మెడ్విన్, కామినేని, గ్లోబల్, ఇలా ఏ హాస్పిటల్ చూసినా మన రాష్ట్రంలో పెట్టారు. వీళ్ళే వేరే రాష్ట్రాల్లో కూడా ఈ హాస్పిటల్స్‌ను పెట్టారు. వీళ్ళందర్నీ ప్రోత్సహించి, ఆంధ్రప్రదేశ్‌ను ఒక మెడికల్ హబ్‌గా తయారుచేయడమే నా ఉద్దేశం. మనవాళ్ళు చదువుకోవడానికి అమెరికాకు పోతున్నారు. వేరే దేశాలనుంచి, అక్కడి విద్యార్థులు మన రాష్ట్రానికి వచ్చి చదువుకోవాలన్నది నా ఆశ, నా ఆలోచన. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను తెలియజేశారు.) దీనికి కావలసిన విధంగా వరల్డ్‌క్లాస్ స్టాండర్డ్స్ అందిస్తామని నేను మీకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, విశాఖపట్నం–చెన్నై కారిడార్; బెంగుళూరు–చెన్నై కారిడార్ వయా కృష్ణపట్నం కూడా ఇచ్చారు. దీనికి ఐదారు నోడ్స్ కూడా పెట్టారు. విశాఖపట్నం–చెన్నై కారిడార్‌లో, శ్రీకాకుళంలో పైడి భీమవరం, విశాఖపట్నం, కాకినాడ, గన్నవరం, కంకిపాడు, కాళహస్తి దగ్గర ఏర్పేడు; అదేమాదిరిగా బెంగుళూరు–చెన్నై కారిడార్‌లో హిందూపురం, చిత్తూరు, కృష్ణపట్నం పారిశ్రామిక ప్రాంతాలున్నాయి. దీనికి కూడా జె.ఐ.సీ.ఏ. కింద జపనీస్ ఎయిడ్ ఇవ్వడానికి కూడా ప్రతిపాదనలు ఉన్నాయి. అవన్నీ వర్క్‌ఔట్ చేస్తున్నాం. మన దేశానికి వెస్ట్‌కోస్ట్‌గా గుజరాత్, ఈస్ట్‌కోస్ట్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలున్నాయి. వెయ్యి కిలోమీటర్ల మేర తీరప్రాంతముంది. ఎవ్వరికీ లేనటువంటి అడ్వాంటేజ్ మనకుంది. ఈ వెయ్యి కిలోమీటర్లలో 14 పోర్టులు రానున్నాయి. డీప్‌వాటర్ పోర్టులు మనకే ఉన్నాయి. ఈరోజు డీప్‌వాటర్ పోర్టులు గానీ, డెవలప్ చేయగలిగితే, తద్వారా భారతదేశానికి రావలసిన ఎగుమతులు, దిగుమతులు మన పోర్టుల ద్వారా జరిగే పరిస్థితి ఉంటుంది. బొగ్గు తదితరాల ఎగుమతులు, దిగుమతుల కొరకు మచిలీపట్నంపోర్టు మాకు అవసరముందని, ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి కోరే పరిస్థితి వచ్చింది. ఇప్పుడున్న నాలుగు పోర్టులని జాతీయ రహదారులతో అనుసంధానం చేయడంతోపాటు, రాష్ట్రంలో 14 పోర్టులను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం.

…

గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం పోర్టులకు అదనంగా కృష్ణపట్నంలో పోర్టు వస్తుంది. మచిలీపట్నం, దుగ్గరాజపట్నం, భావనపాడు, రామయ్యపట్నం, మేఘవరం, నక్కపల్లి, కళింగపట్నం, భీమునిపట్నం, నరసాపూర్ పోర్టులు అనుసంధనం చేయడమే కాకుండా ఇక్కడ నుంచి ఇంటర్‌ల్యాండ్‌కు తీసుకోపోగలిగితే, మన రాష్ట్రానికే కాదు ఢిల్లీ నుంచి ఎడమవైపు ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, పార్ట్ ఆఫ్ కర్నాటక, ఈ ప్రాంతాలలో నుంచి సీకార్గో రావాలంటే మన రాష్ట్రానికి రావాలి. దానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను ఒక లాజిస్టిక్ హబ్‌గా తయారుచేయానుకుంటున్నాం. హైదరాబాదులో ఐటీని

జీరోతో ప్రారంభించాం. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌ను జీరోతోనే ప్రారంభిస్తున్నాం. లాజిస్టిక్ హబ్‌గా తయారుచేసుకోవాల్సిన రాష్ట్రంలో అవకాశాలున్నాయి. మన రాష్ట్రంలో చాలా పోర్టులున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, పుట్టపర్తి ఎయిర్‌పోర్టులున్నాయి. కడప ఎయిర్‌పోర్టు త్వరలో ప్రారంభమవుతుంది. కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, కుప్పంలో కూడా పెడతాం. కుప్పంలో ఎయిర్‌పోర్టు ఎందుకు పెడుతున్నామంటే ఒక ప్రక్క కృష్ణ గిరి, మరొక ప్రక్క కోలార్, వాడంపాడు ఉన్నాయి. కర్నాటకకు, తమిళనాడుకు కుప్పం మధ్య ప్రాంతం. కనుక కుప్పంలో కూడా డిమాండ్ ఉంటుంది. దానికి ఇప్పుడు జాతీయ రహదారులు అనుసంధనం అవుతున్నాయి. ఇవన్నీ ప్రయివేటు సెక్టార్ వస్తాయి.

రోడ్లను కూడా అనుసంధనం చేయవలసి ఉంది. అన్ని జిల్లాలను కలుపుకుంటూ జాతీయ రహదారులున్నాయి. రాయలసీమ జిల్లాలలో కొంత కనెక్టివిటిని అభివృద్ధి చేసుకోవాలి. హైదరాబాదు నుంచి బెంగళూరుకు వెళ్ళే రోడ్డు కడప, కర్నూలు ప్రాంతాలను కనెక్ట్ చేస్తుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని నేరుగా కర్నూలు నుంచి శ్రీశైలం, వినుకొండ కొత్త రాజధానికి ఒక రోడ్డును, ఇంకొక రోడ్డును నంద్యాల, గిద్దలూరు, ఒంగోలు జాతీయ రహదారిలో కలపడం, మరొక రోడ్డును తిరుపతి, రేణిగుంట, కడప అక్కడి నుంచి కర్నూలు లేదా నంద్యాల రోడ్డుకు కలిపితే నేరుగా రాజధానికి వెళుతుంది. అన్నింటికన్నా దూరంగా ఉండే జిల్లా అనంతపురం. రాజధానికి దూరంగా శ్రీకాకుళం, చిత్తూరు, అనంతపురం, కర్నూలు ఉన్నాయి. అందుకే అనంతపురం నుంచి తాడిపత్రి, అక్కడి నుంచి నంద్యాల రోడ్డుకు కలిపి, అక్కడి నుంచి శ్రీశైలం లేదా గిద్దలూరు లేదా దోర్నాల నుంచి వినుకొండకు తీసుకొని వెళ్ళి కొత్త రాజధానికి కలుపుతాం. అనంతపురం నుంచి తాడిపత్రికి వచ్చి పోరుపామిళ్ళ ద్వారా కృష్ణపట్నానికి కలుపుతాం. మొత్తం రాయలసీమ జిల్లాల నుంచి జాతీయ రహదారులు కలుపుకొని నాలుగులైన్ల రోడ్ల ద్వారా రాజధా నికి కలపాలి.

రాబోయే రోజుల్లో చెన్నై నగరానికి, విజయవాడకు, కృష్ణపట్నానికి కనెక్టివిటీ ఇవ్వాలి. ఇవన్నీ ఇస్తే చాలా బ్రహ్మాండంగా ఉంటుంది. ఆ అభ్యాసము కూడా చేస్తున్నాం. మంత్రితో కూడా మాట్లాడా ను. వంద శాతం ఇది సాధ్యమవుతుంది. ఇది చేయగలిగితే రాయలసీమ ఒక మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారవుతుంది. అక్కడ అన్ని సౌకర్యాలున్నాయి కాని ఒక్క 'లా అండ్ ఆర్డర్' లేదు. (సభలో నవ్వులు) ఆ ఒక్కటి నియంత్రించగలిగితే రాయలసీమను మించిన సెంటర్ ఈ దేశంలోనే ఉండదు. నీళ్ల విషయంలో రాయలసీమకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి కరువు రహిత ప్రాంతాలుగా చేసే వరకు, బిందు, తుంపర్ల సేద్యానికి నీటి వనరులను ఉపయోగించుకొని, పరిశ్రమలకు ఎంత నీరు కావాలంటే ఇబ్బంది లేకుండా కొత్త పట్టణాలకు కూడా నీరు ఇస్తామని తెలియజేస్తున్నాను.

మెట్రో విషయానికి వస్తే విశాఖపట్నం, విజయవాడ మెట్రో మంజూరు అయ్యాయి. సాధ్యాసాధ్యాల నివేదిక గురించి కన్సల్టెంట్ శ్రీధర్ రెడ్డి గారికి నిన్ననే చెప్పాను. తిరుపతి మెట్రో కోసం సాధ్యాసాధ్యాల నివేదికను తయారుచేయమన్నాను. గతంలో నేను హైదరాబాదుకు మెట్రో తీసుకొని వస్తే గత ప్రభుత్వం స్వార్థంతో కాలయాపన చేసి, శ్రీధర్ రెడ్డి గారిని అవ మానించి ఆ ప్రాజెక్ట్‌ను నిర్వీర్యం చేసి 15 సంవత్సరాలు అయ్యింది. ఎన్ని సంవత్సరాలలో ఈ మెట్రోను పూర్తి చేస్తారని శ్రీధర్ రెడ్డి గారిని అడిగితే, ముడున్నర, నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికలలోపు పూర్తి చేయాలని నేను షరతు పెట్టాను. దానికి ఆయన ఒప్పుకున్నారు. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు) దీనికి నేను గర్వంగా ఫీల్ అవుతు న్నాను. మెట్రో ప్రాజెక్టును ఏ విధంగా పూర్తి చేయాలో చేస్తాం.

పోలవరం ప్రాజెక్ట్ ఒక మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్. నిర్ధుష్ట కాలంలో పూర్తి కావాలని టైం పెట్టుకున్నాం. దీనిని నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాను. కేంద్ర ప్రభుత్వం కూడా సుముఖంగా ఉంది. ఇది పూర్తి అయితే ఒక చరిత్రగా ఉండిపోతుంది.

వెనుకబడిన జిల్లా శ్రీకాకుళం. ఆ జిల్లాలో అన్ని వనరులు ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేని ప్రమాదాలు ఆ జిల్లాలో జరుగుతున్నాయి. జీడీపి తక్కువ. హైదరాబాదులో కూకట్‌పల్లికి వెళితే శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. చెన్నై, ఢిల్లీలలో కూడా శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతం వారే ఉంటారు. శ్రీకాకుళం జిల్లాను ఒక చాలెంజ్‌గా తీసుకొని కొత్త పారిశ్రామిక నగరంగా అభివృ ద్ధి చేయాలను కుంటున్నాం. భావనపాడు, కళింగపట్నం పోర్టులు, పైడి భీమవరం ఇండస్ట్రియల్ నోడ్, శ్రీకాకుళం స్మార్ట్ సిటి, ఫుడ్ పార్క్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, వంశధార, నాగావళి అన్నీ సదుపాయలు, అవకాశాలు ఉన్నాయి. కాని వారి దురదృష్టం, వ్యవసాయానికి నీరు ఇవ్వలేకపోయారు. అందుకే నేను ఒక చాలెంజ్‌గా తీసుకొని నీటి ప్రాజెక్టును శ్రీ మద్దువలస వెంగళరావు ప్రారంభిస్తే నేను పూర్తి చేస్తే దానికి కాలువలు తీయలేకపోయారు. రూ.95,000 కోట్లు ఖర్చు పెట్టిన జలయజ్ఞం ఏమయిందో నాకు తెలియదు. ఒక ప్రాజెక్ట్‌కు నీరు ఇవ్వలేకపో యారు. వంశధార, నాగావళి నదుల ద్వారా శ్రీకాకుళం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. టూరిజం సర్క్యూట్స్ ఉన్నాయి. తేలినీలాపురంలో బర్డ్ శాంక్చుయరి వస్తుంది. బుద్దిస్ట్ మాన్యుమెంట్స్ ఉన్నాయి. శ్రీకూర్మం, అరసవెల్లి దేవాలయాలున్నాయి. బారువ బీచ్ ఉంది. వీటన్నింటినీ ఉప యోగించుకొని నాగర్జున సాగర్ నుంచి శ్రీకాకుళం వరకు బుద్దిస్ట్ సర్క్యూట్లను తయారుచేయా లనుకుంటుంన్నాం. చాలా మంది బౌద్ధులు వచ్చే అవకాశముంటుంది. ఓపెన్ యూనివర్సిటీ పెట్టడం, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్‌వేర్ పార్క్‌ను ఏర్పాటు చేసి శ్రీకాకుళం జిల్లాను ఆదుకుంటాం.

చాలా మంచి వ్యక్తులు ఉన్న జిల్లా విజయనగరం జిల్లా, కాని పేదరికం ఎక్కువగా ఉంది. విశాఖపట్నం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు వస్తే ఆ జిల్లా వైపు చేయాలని ఆలోచిస్తున్నాం. పారిశ్రామి కంగా కూడా అభివృద్ధి చేస్తాం. తోటపల్లి రిజర్వాయర్‌ను నేను ప్రారంభించి రెండేళ్లలో పూర్తి

చేస్తానంటే 12 సంవత్సరాలైన పూర్తి కాలేని పరిస్థితి ఉంది. తోటపల్లి రిజర్వాయర్‌ను ఒక సంవత్సరంలోపు పూర్తి చేసి నీరు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. రూ.300 కోట్లు, రూ.400 కోట్లు ఖర్చు అయినా మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేసి ఆ జిల్లా ప్రజలకు అండగా ఉంటాం. అంతేకాకుండా మెగా అగ్రికల్చర్ ఫుడ్ పార్క్, గిరిజన విశ్వవిద్యాలయం, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ పార్క్ పెడతాం. ఈ జిల్లాను స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేస్తాం. పోర్టును అభివృద్ధి చేస్తాం. మ్యూజిక్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ అకాడమిని ఏర్పాటు చేస్తాం. ఘంటసాల, సుశీల ఇక్కడ పాటలు నేర్చుకున్నవారే. మానస ఫౌండేషన్ తరఫున మెడికల్ కాలేజ్ ఏర్పాటుచేస్తాం.

బ్రహ్మాండమైన సిటి విశాఖపట్నం. ఈ సిటీపై నాకు అభిమానం. ఇక్కడికి వెళితే నేను ప్రపంచాన్ని మరచిపోతాను. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు) ఈ జిల్లాలో మంచి వనరులు ఉన్నాయి. భారతదేశానికే ఆర్థిక రాజధాని కాగల సత్తా ఉన్న జిల్లా విశాఖపట్నం, అందులో సందేహం లేదు. రెండవ బాంబేగా తయారుచేసే అవకాశాలున్నాయి. మెగా సిటి, విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, విఐసీసీ ఇండస్ట్రియల్ నోడ్, మెట్రో రైల్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, మెగా ఐటీ హబ్, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ హబ్, ఇన్నోవేషన్ అండ్ ఇగ్యుజేషన్ హబ్, ఫుడ్ పార్క్ మరియు ఎగ్జిబీషన్. హైటెక్ సిటీ కంటే మెరుగైనవి కట్టడానికి సిద్ధంగా ఉన్నాం. హైదరాబాదుకు ఒక ప్రత్యేక గుర్తింపుగా హైటెక్‌సిటీని అందరూ చెప్పుకుంటారు. దీనికంటే ఉత్తమ మాన్యుమెంట్ విశాఖపట్నంలో చేయాలని నా ఆలోచన. గంగవరానికి ఎల్ అండ్ జి ఇచ్చాం. రైల్వే జోన్ రావాలి. ఏటికొప్పాకాను ఒక చేతివృత్తుల గ్రామంగా తయారుచేసి, టూరిజం స్పాట్‌గా తయారుచేస్తాం. సంప్రదాయాలను మరచిపోతే మనకు కష్టాలు వస్తాయి. ఎగ్జిబిషన్ కమ్ కన్వేన్షన్ సెంటర్‌కు ఒక అకాడమి పెట్టాలని అనుకుంటున్నాం.

...

మొన్ననే హైదరాబాదులో ఎగ్జిబిషన్ పెడితే నేను వెళ్లాను. అక్కడికి ఆల్ ఇండియా ఎగ్జిబిషన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వచ్చారు. ఆల్ ఓవర్‌ది వరల్డ్ ఎగ్జిబిషన్స్ అసోసియేషన్ ప్రెసెడెంటు కూడా వచ్చారు. నేను వాళ్లతో మాట్లాడాను. మీరు ఏం చేయగలరని నేను వాళ్లనడిగితే ఒక అకాడమీ ఎగ్జిబిషన్ కమ్ కన్వెన్షన్ సెంటర్‌కి మీరు ప్రోత్సాహమిస్తే వస్తామని వాళ్లు చెబితే ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా మా విశాఖపట్నం బ్రహ్మాండమైన సిటీ మీరు అక్కడ పెట్టండి పూర్తిగా సహకరిస్తామని చెబితే వరల్డ్ ఎగ్జిబిషన్ అసోసియేషన్, ఆల్ ఇండియా ఎగ్జిబిషన్ అసోసియేషన్, సింగపూర్ ముగ్గురు కలిసి ఈ అకాడమీ పెట్టడానికి ముందుకొచ్చారు. ఆ విధంగా అది విశాఖపట్నంలో వస్తుంది. డెఫినిట్‌గా చేస్తాము.

ఈస్ట్ గోదావరిలో పెట్రోలియం యూనివర్సిటీ, పోర్ట్, ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ పార్కు, కాకినాడ పిసిఐసి కారిడార్, పెట్రోలియం కారిడార్, తెలుగు యూనివర్సిటీ, అక్కడుండే కొబ్బరి చెట్లను సరిగా వినియోగించుకోలేకపోతున్నాము. అందుకే అక్కడ కాయర్ బేస్డ్ పరిశ్రమలు

పెట్టడానికి చర్యలు తీసుకుంటాము. అమలాపురం పోతే ఎంతో బ్యూటిఫుల్‌గా వుంటుంది. కోనసీమ అందాల సీమ మనకు. అలాంటి అందాల సీమను మనం ఉపయోగించుకోలేకపోయామంటే చాలా బాధ కలుగుతుంది. అందుకనే ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరికి ఒక విధంగా ప్రభుత్వపరంగా కాకుండా తెలుగు దేశం పార్టీ పరంగా కూడా రుణపడి వున్నాము. ఎందుకంటే ఎంతో బాగా వాళ్లు నా మీద ఒక అభిమానం, నమ్మకం చూపించారు. అందుకనే అధ్యక్షా, ఈ సందర్భంలో ఔటాఫ్ ది వే అనుకోకపోతే వెనుకబడిన తరగతుల వారికి నష్టం లేకుండా కాపులను కూడా బీసీల జాబితాలో చేర్చడానికి కేబినెట్‌లో డెసిషన్ తీసుకున్నాము. ఆ డెసిషన్‌తో ముందుకుపోతున్నాం. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాలకున్న సంపద దేశంలో ఎక్కడా లేదు. కాటన్ గారి ఫోటో ఇప్పటికి కూడా ప్రతి ఇంట్లో పెట్టుకుంటారంటే ఆయన ఆ రోజున ధవలేశ్వరం ఆనకట్ట కట్టారు కాబట్టి ఆయనకు అక్కడి ప్రజలు ఈ రోజున కూడా వర్షిప్ చేసే పరిస్థితి వుంది. ఈ రేపు అక్కడ పోలవరం వచ్చిందంటే అక్కడ కరువే వుండదు. కాని పోలవరంతోనే నేను తృప్తి పడడం లేదు. వ్యవసాయంతోనే ఆదాయం రాదు. అక్కడ యావరేజ్ ఇన్‌కం మాత్రమే వుంది. అందువల్ల పేదరికం వుంది. ఎక్కువ ఇన్‌కమ్ రావాలంటే అక్కడ ఇండస్ట్రీస్‌రావాలి. అక్కడ గ్యాస్ వుంది. పోర్టులున్నాయి. బ్రహ్మాండమైన పంటలున్నాయి. టూరిజమ్‌ను డెవలప్ చేయాలి మీరు. ప్రపంచం నలుమూలల నుండి వస్తారు. తూర్పు, పశ్చిమ గోదావరిల్లో మంచి వాళ్లున్నారు. ఎక్కడా పోలీసులే అవసరం లేదు ఆ జిల్లాల్లో. అలాంటి అందమైన స్థలం అది. అందుకే అధ్యక్షా డెఫినెట్‌గా టూరిజం, ఇన్‌ల్యాండ్ వాటర్స్ డెవలప్ చేయవచ్చు. ఇంకొకపక్కన చూస్తే రాజమండ్రి బ్రహ్మాండమైన ప్లేస్. రాజమండ్రిని బ్రహ్మాండమైన ఐటీ హబ్‌గా తయారు చెయ్యాలి. మరి కాకినాడలో ఎల్అండ్ జీ టెర్మినల్ వస్తోంది. నిన్ననే నాదగ్గరకు ఒకాయన వచ్చి ఒక మాట చెప్పాడు. తుని దగ్గర డీప్ వాటర్ వుంది కాబట్టి షిప్ బిల్డింగ్ యూనిట్ పెడతామన్నాడు. షిప్ బ్రేకింగ్ యూనిట్ కాదు. షిప్ బ్రేకింగ్ యూనిట్ అయితే కొంత పొల్యూషన్ వస్తుంది. కాని షిప్ బిల్డింగ్ యూనిట్ పెడతానంటే నేను ఆహ్వానించాను. దాని వల్ల బ్రహ్మాండంగా ముందుకుపోయే పరిస్థితి వస్తుంది. దానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నాము. ఇక ఆక్వా కల్చర్ విషయానికొస్తే ఈస్ట్ గోదావరి,వెస్ట్ గోదావరి, కృష్ణా కొంత, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో చేపలు, ప్రాన్స్ ఎక్కువగా వుంటాయి. దానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. దానికొక ప్రత్యేకమైన పాలసీ, ప్రాజెక్టు తీసుకొస్తాం. అదే మాదిరిగా వెస్ట్ గోదావరి జిల్లా విషయానికొస్తే.. ఇక్కడ రాజకీయాలు మాట్లాడకూడదనుకున్నా కూడా వాళ్ల రుణం నేను తీర్చుకోలేను. వాళ్లు లేకపోతే నేను ఇక్కడ కూర్చోలేను. ఎవరైనా సరే రాజకీయాలకు కూడా ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరమున్నది. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాల్సివున్నా నా మీద నమ్మకం పెట్టుకున్న వారి రుణం తీర్చుకోవలసిన అవసరముంది. వెస్ట్ గోదావరి చూస్తే 15 అసెంబ్లీ సీట్లకుగాను 15 సీట్లూ మమ్మల్ని గెలిపించారు. మూడు పార్లమెంట సీట్లూ గెలిపించారు. 46 జడ్‌పీటీసీలకు గాను 43 గెలిపించారు. అన్ని మునిసిపాలిటీలనూ గెలిపించారు. వాళ్ల రుణం ఎలా తీర్చుకోవవలన్నది నాకైతే అర్థం కావడం లేదు. డెఫినెట్‌గా ఈ జిల్లాకు ప్రాధాన్యతనివ్వడంలో తెలుగుదేశం పార్టీగా

ముందుంటాము. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైనార్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ లాంటివి ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తాము. నర్సాపూర్ ఎమ్మెల్యే తమ్ముడు నాయుడు వున్నాడు. అక్కడ మంచి లేసులు తయారు చేస్తారు. మొన్ననే నాకు ఆల్ ఇండియా ఎగ్జిబిషన్స్ ఆఫ్ క్రాఫ్ట్స్‌కు సంబంధించిన వాళ్లు కనపడి అక్కడ ఒక అకాడమీ లేదా ఒక ఇన్‌స్టిట్యూట్ పెడతామంటే నేను వెల్‌కమ్ చేశాను. నర్సాపూర్ ప్రాంతాన్ని ఒక టూరిజమ్ హబ్‌గా తయారు చేసే అవకాశముంది. అదే మాదిరిగా ఒక పోర్టుకూడా నర్సాపురంలో పెట్టాల్సిన అవసరముంది. వెస్ట్ గోదావరి జిల్లా నర్సాపురంలో ఒక పోర్టువస్తుంది. తాడేపల్లి గూడెంలో ఒక ఎయిర్‌పోర్టు, అక్కడ 'క్లే' ఎక్కువగా వస్తుందికాబట్టి ఒక సెరామిక్ ఇండస్ట్రీ, అట్లాగే ఆయిల్ పామ్ ఎక్కువగా వస్తుంది కాబట్టి పామాయిల్ ఇండస్ట్రీ, మలేషియా కంటే ఎక్కువగా మనం అక్కడ ఆయిల్ పామ్ డెవలప్ చేసే అవకాశముంది. అవి చూసి నేను ఒక మాట చెప్పాను. ఏవైతే వెస్ట్ గోదావరి జిల్లాలో అప్‌ల్యాండ్స్ వున్నాయో అక్కడ డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ ఇచ్చి మీ రుణం తీర్చుకుంటానని చెప్పాను. దానికి కూడా కార్యక్రమాలు తయారు చేస్తున్నాము. అలాగే టూరిజమ్ సర్క్యూట్స్ విషయానికొస్తే కొల్లేరు లేక్ వన్ ఆఫ్ ది బెస్ట్‌లేక్‌గా వుంటుంది. దానిని టూరిజమ్ స్పాట్‌గా తయారు చేస్తాము. వాటర్ వేస్ట్ డెవలప్‌మెంట్ చేస్తాము. ఇప్పుడు చింతలపూడిలో బొగ్గు కూడా దొరికే పరిస్థితి వచ్చింది. చాలా సంతోషం. ఈ కష్ట పరిస్థితుల్లో వున్నప్పుడు మనకు కొంత అదృష్టం కూడా కలిసి వచ్చినట్లయింది. దాని నుంచి పవర్ జనరేషన్ చేసుకోవడానికి మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్‌తో ముందుకు పోవచ్చు. దానిని కూడా ఎక్స్‌ప్లోర్ చేస్తాము. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాము. కాయర్ బేస్‌డ్ ఇండస్ట్రీ పెడతాము. అదే మాదిరిగా ఇక్కడ ఆక్వా కల్చర్‌కు ఎక్కువ అవకాశముంది కాబట్టి అది పెడతాము. హార్టికల్చర్ రీసర్చ్ సెంటర్, యూనివర్సిటీ వుంది. వాటిని ఇంకా బాగా అభివృద్ధి చేస్తాము. క్రిష్ణా జిల్లాలో ప్రస్తుతమున్న ఎయిర్‌పోర్ట్‌ను ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు స్థాయికి ఎక్స్‌పాన్షన్ చేస్తాం. నేను ఇంతకుముందే చెప్పినట్లుగా మచిలీపట్నంను వన్ ఆఫ్ ది బెస్ట్ ఆయిల్ రిఫైనరీగాతీర్చిదిద్దుతాం. ఇంకోపక్కన క్రాకర్ యూనిట్... ఈ రెండు రాగలిగితే అక్కడ బ్రహ్మాండంగా అభివృద్ధి అవుతుంది. విజిటిఎమ్ మెట్రో రైల్ ఒకటి, ఆటోమొబైల్ లాజిస్టిక్స్ ఒకటి.. ఎందుకంటే అక్కడున్నన్ని లారీలు దేశంలోనే ఎక్కడా లేవు. అక్కడ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా తయారు చేసే అవకాశముంటుంది. ఫుడ్ పార్కు వస్తుంది. మెగాసిటీ, స్మార్ట్ సిటీ వస్తుంది. ఆక్వా కల్చర్‌ను అభివృద్ధి చేస్తాము. అక్కడున్న భారత్ ఎలక్ట్రానిక్స్ వారు మొన్ననే ఎక్స్‌ప్యాన్షన్ కోసం వచ్చారు. ఇమ్మీడియట్‌గా అనుమతిస్తామని చెప్పాం. అది కూడా వస్తుంది. వాళ్లు ముందుకెళ్తున్నారు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తాం. భవాని ఐల్యాండ్స్ వన్ ఆఫ్ ది బెస్ట్ ఐల్యాండ్స్. దానిని టూరిజమ్ స్పాట్‌గా చేయడానికి ముందుకు పోతాం. అవనిగడ్డలో మిసైల్ పార్కు ఒకటి వస్తుంది. విజయవాడలో ఐటీ హబ్ తయారు చేస్తాం. ఎక్కడికి పోయినా కూచిపూడి డాన్స్ చేస్తారు. కాని అది ఎక్కడ పుట్టిందో అక్కడ మరిచిపోయే పరిస్థితికొచ్చాం. అందువల్ల కూచిపూడిలో కూచిపూడి అకాడమీ ఏర్పాటు చేస్తాం. అక్కడ వన్ ఆఫ్ ది బెస్ట్ టూరిజమ్ స్పాట్‌గా తయారు చేసి ముందుకెళ్తాం. కొండపల్లిలో బొమ్మలున్నాయి. వాటిని

ఉపయోగించుకోవాలి. అలాగే నూజివీడులో వున్న మ్యాంగో ఎక్కడా లేదు. అక్కడ లక్షా 64 వేల ఎకరాల్లో మ్యాంగో గార్డెన్స్ వున్నాయి. అక్కడొక రీసర్చ్ స్టేషన్ పెట్టాల్సిన అవసరముంది. అక్కడొకటి, రాయలసీమలో మరొక రీసర్చ్ స్టేషన్లు పెట్టి మామిడి పంంట ప్రాసెసింగ్‌కు సంబంధించి అధిక దిగుబడి రావడానికి సంబంధించి అవసరమైన పరిశోధనలు చేసి వాటిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గుంటూరులో విజిటిఎమ్ మెట్రో రైలు, అగ్రికల్చరల్ యూనివర్సిటీ, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, టెక్స్‌టైల్ పార్క్స్, స్మార్ట్ సిటీ, ఫుడ్ పార్కు, నాగార్జున సాగర్ నుంచి అమరావతి ఏరియాలన్నీ కలుపుతూ టూరిజమ్ సర్క్యూట్స్, నాగార్జున సాగర్ ఎయిర్‌పోర్టు, నాగార్జున సాగర్ థీమ్ పార్కు, సోలార్ ఎనర్జీని వుపయోగించుకొని గుంటూరు జిల్లాను డెవలప్‌చేయాల్సిన అవసరముంది. గుంటూరు జిల్లాలో వచ్చే అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడా లేవు. కొండవీడు పోర్టును పోర్టుగాను, టూరిజమ్ ప్లేస్‌గాను బ్రహ్మాండంగా డెవలప్ చేసే అవకాశముంది. ఈ జిల్లాలో పండే మిరపను భారతదేశం మొత్తానికీ సరపరా చేసే పరిస్థితి వుంది. గుంటూరు మిరప చాలా కారంగా వుంటుంది. అలాంటి మిరప కాయలు గుంటూరులో వచ్చే పరిస్థితి వుంది. దానిని ఉపయోగించుకొని అక్కడ ఎన్నో కోల్డ్ స్టోరేజీలొచ్చాయి. అదేవిధంగా అక్కడ టెక్స్‌టైల్స్ పార్కు మరియు స్పైసెస్‌కు సంబంధించి స్పైసెస్ పార్కు, ఇంకా ఏమేమి చేయాలో వాటన్నిటినీ ఇంటిగ్రేట్ చేసి గుంటూరు జిల్లా ఎకానమీని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో ఆ విధంగా ముందుకుతీసుకు పోతాం.

ఇక ప్రకాశం జిల్లా విషయానికొస్తే, దొనకొండను ఇండస్ట్రియల్ సిటీగా చేయాలి. ఎప్పుడు కూడా మా సిద్ధా రాఘవ రావు గారు ప్రాక్టికల్‌గా వుంటారు. అవతల వాళ్లు దొనకొండ రాజధాని అంటున్నారు. మా సిద్ధా రాఘవరావు గారు మాత్రం మొదట్నుంచి దొనకొండను ఇండస్ట్రియల్ సిటీ కింద చేస్తే నేను ఇండస్ట్రీస్ డెవలప్ చేసుకుంటాననిఅడుగుతుంటే వాళ్లుమాత్రం ఎందుకడిగారో నాకైతే అర్థం కాలేదు కాని వదిలిపెట్టండి.. నేనూ వదిలిపెట్టేస్తున్నాను. కాని దొనకొండలో 25/30 వేల ఎకరాల ల్యాండుంది. నీళ్లున్నాయి. ఎప్పుడో వేసిన చిన్న ఎయిర్ పోర్టు స్ట్రిప్ కూడా వుంది.

Donakonda can have one of the most best Airport, స్మార్ట్ సిటీ, ఇండస్ట్రియల్ సిటీగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు కూడా తయారుచేయమన్నాను, తయారు చేస్తారు. యూనివర్సిటీ ఆఫ్ మైన్స్ అండ్ మినరల్స్ వంటివన్నీ ఒంగోలులో ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఒంగోలు దగ్గర కూడా ఒక ఎయిర్‌పోర్టు వస్తుంది. నేషనల్ ఇన్‌వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ కనిగిరి దగ్గర ఏర్పాటు చేస్తున్నాం. రామాయపట్నం పోర్టు వస్తుంది. ఫుడ్ పార్కు వస్తుంది.

అదేవిధంగా వెలుగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశాను. గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెంలు మెట్ట ప్రాంతాలు కాబట్టి ఆ ప్రాంతాలకు సాగునీరు అందాలి. నీటికోసం ఆ ప్రాంతవాసులు చాలా బాధలుపడేవారు. నేనొకసారి అక్కడికి వెళితే వారు చెప్పిన మాటలేమిటంటే నీళ్లు లేకపోయినా పరవాలేదు నాలుగు సంవత్సరాలకొకసారి నీళ్లు ఇవ్వండి, మాకు ఒక్కసారి ఇస్తే మేం నాలుగు సంవత్సరాలు బ్రతుకుతామని, లేదంటే మేం వలసపోతామని వారంటే అప్పట్లో నేను శంకుస్థాపన చేయడం జరిగింది. కానీ, గత ప్రభుత్వాలు పది సంవత్సరాలు గడచినా ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారు. It is one of the most required project. వెలుగోడు ప్రాజెక్టులో టన్నెల్‌ను పూర్తి చేస్తే గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరితోబాటు నెల్లూరు జిల్లాలో ఉదయగిరి, కడప జిల్లాలో కొంత భాగానికి అనగా బద్వేల్ ప్రాంతానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి వెలుగుగోడు ప్రాజెక్టును పూర్తిచేయడానికి అధిక ప్రాధాన్యతనిస్తాం. మొదటి దశకు అవసరమైన నిధులు వెచ్చించి పూర్తి చేస్తాం. ఈ ప్రాజెక్టుకు అప్పట్లో నేనే శంకుస్థాపన చేశాను కానీ గత ప్రభుత్వాలు పూర్తి చేయలేకపోయాయి కాబట్టి మళ్లీ నేనే ఇనాగ్యురేషన్ చేసి ఈ సంవత్సరం పూర్తి చేయిస్తాను. ఈ విషయంలో ఇప్పటికే ఆ శాఖ మంత్రికి ఆదేశాలిచ్చాను. తప్పకుండా పూర్తి చేస్తాం. ఇవే కాకుండా ఒంగోలు నగరాన్ని స్మార్ట్ సిటీనే కాకుండా అక్వా కల్చర్, ప్రాసెసింగ్ యూనిట్లను పెద్దఎత్తున పెట్టబోతున్నాం.

నెల్లూరు అభివృద్ధికి ఏ పట్టణానికి లేనన్ని సానుకూల పరిస్థితులున్నాయి. నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం పోర్టు ఉంది. దుగ్గరాజపట్నం పోర్టు కూడా వస్తుంది. విశాఖపట్నం–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వి.సి.ఐ.సి), అదే మాదిరిగా బెంగళూరు–చెన్నై కారిడార్‌లు నోట్స్ వచ్చే అవకాశముంటుంది. అంతే కాకుండా ఆటోమొబైల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారు చేసుకోవచ్చు. ఎయిర్‌పోర్టును సాధించాం. పులికాట్ లేక్‌ను ఇప్పటికే టూరిజం పాయింట్‌గా గుర్తించాం. కృష్ణపట్నాన్ని ఇప్పటికే స్మార్ట్ సిటీగా ప్రకటించడం జరిగింది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వస్తుంది. మెరైన్ ఇన్‌స్టిట్యూట్ వస్తుంది. అదే మాదిరిగా ఫర్టిలైజర్ ప్లాంటును ఏర్పాటు చేయడానికి కూడా ప్లాన్ చేస్తున్నాము. ఇవన్నీ అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తే నెల్లూరు జోన్ పూర్తిగా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాను.

చిత్తూరు మా జిల్లా అయినప్పటికీ నేను స్వార్థంగా ఆలోచించడం లేదు. కొంత మంది నాయకులు వారి జిల్లా అభివృద్ధి జరిగితే చాలు అనుకుంటారు కానీ నేను మాత్రం రాష్ట్రం మొత్తం అభివృద్ధి కావాలనుకుంటున్నాను. చిత్తూరులో తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఏర్పేడులో NIMZ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్, చిత్తూరులో అపోలో హెల్త్ సెంటర్, హార్టికల్చర్ హబ్, మెగా సిటీ తిరుపతిని, మెగా ఫుడ్ పార్కు, తిరుపతిలో మెట్రో రైలు, రెలిజియస్ టూరిజం సర్క్యూట్‌లో శ్రీకాళహస్తి, తిరుపతి, కాణిపాకంలను, తిరుపతిని ఐ.టి హబ్‌గా తయారుచేయాలని

నిర్ణయించుకున్నాం. ఇంతకు ముందు చెప్పినట్లుగా కుప్పంలో కూడా ఒక ఎయిర్‌పోర్టును ఏర్పాటుచేయడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నాం. చిత్తూరు జిల్లాలో నీటి సౌకర్యం లేకపోయినప్పటికీ భగవంతుడు మాత్రం బ్రహ్మాండంగా ఆశీర్వదిస్తున్నారు. తిరుపతి వెంకటేశ్వరస్వామిని ప్రతి ఒక్కరూ సందర్శించుకుంటారు. తిరుపతి చాలా పవిత్రమైన స్థలం కాబట్టి దానికి తగినట్లుగా అభివృద్ధి చేయాలి కాబట్టి దానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

కడప జిల్లాలో మా పార్టీకి ఒకే ఒక్క సీటు వచ్చినప్పటికీ ఆ జిల్లా అభివృద్ధిని విస్మరించడంలేదు. దానిని కూడా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాపై ఉన్నది కాబట్టి అక్కడ స్టీల్ ప్లాంటు రావాలి, సిమెంట్ ఫ్యాక్టరీలకు అనువైన ప్రదేశం. మినరల్ బేస్డ్ ఇండస్ట్రీలు ఎక్కవగా వస్తాయి. అదే మాదిరిగా కడప ఎయిర్‌పోర్టు తొందరలోనే ఆపరేట్ చేస్తున్నాం. అక్కడ అరటి పంట ఎక్కువగా పండే అవకాశమున్నది. అక్కడ మెగా ఫుడ్ పార్క్‌ను ఏర్పాటుచేసి ఇంకా అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం. సోలార్ మరియు విండ్ పవర్‌తో ముందుకు వెళతాం. సిమెంట్ మరియు గార్మెంట్ క్లస్టర్లు ఏర్పాటుచేసినచో చాలా మంది చేనేత కార్మికులను ఎంకరేజ్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. అదే మాదిరిగా కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కడప జిల్లాలో క్యాటిల్ బ్రీడింగ్ సెంటర్ పెట్టారు కానీ దానివల్ల ఫలితాలు రాలేదు. దానిని మళ్లీ రివైవ్ చేసి ఏ విధంగా అభివృద్ధి చేయాలా అని ప్రణాళికలు తయారు చేస్తున్నాం. రాజంపేట తాళ్లపాక అన్నమయ్య జన్మస్థలం కాబట్టి దానిని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకోవచ్చు. ఒంటిమిట్టలో కోదండ రామాలయం ఉన్నది. అది రెండో భద్రాచలంగా ప్రసిద్ధి చెందినది కాబట్టి బాగా అభివృద్ధి చేయవచ్చు. కడప దర్గా చాలా ప్రాముఖ్యత కలిగినది. కడప అనగానే దేవుని గడప గుర్తుకొస్తుంది. అదే విధంగా నందలూరులో శోభనాథస్వామి, భక్త కన్నప్ప జన్మ స్థలం రాజంపేట దగ్గర ముత్తుకూరులో ఉన్నది. భక్త పోతన జన్మ స్థలం ఒంటిమిట్ట రాజంపేట. ఇటువంటి జిల్లాను టూరిస్టు హబ్‌గా, మినరల్ బేస్డ్ ఇండస్ట్రీలను అభివృద్ధి చేసి, స్టీల్ ప్లాంటును ఏర్పాటుచేసి, ఉర్దూ యూనివర్సిటీని కూడా ఏర్పాటుచేసినట్లయితే కడప జిల్లా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. కడప జిల్లాను కూడా స్మార్ట్ సిటీగా అభివృద్ధిగా చేస్తాం.

అనంతపురం జిల్లాను డ్రౌట్ ప్రూఫింగ్ కోసం నూరు శాతం డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ ద్వారా హార్టికల్చర్ ఏర్పాటుచేయిస్తాం. అంతే కాకుండా హార్టీకల్చర్ హబ్‌గా మార్చాలని నిర్ణయించాం. హార్టీకల్చర్ ఎక్కువగా అనంతపురం జిల్లా నుంచి వస్తున్నది. సెంట్రల్ యూనివర్సిటీనిచ్చాం. శాటిలైట్ సెంటర్ ఆఫ్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. న్యూ ఇండస్ట్రియల్ సిటీ బెంగళూరుతో సమానంగా అభివృద్ధి చెందుతుంది. బెంగళూరు నుంచి అనంతపురం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌తోబాటు, భవిష్యత్తులో బెంగళూరు నుంచి హైదరాబాదు వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌గా చేస్తే మనకు రెండు జిల్లాలు కవర్ అవుతాయి. హిందూపూర్‌లో బెంగళూరు–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ వస్తుంది. టెక్స్‌టైల్ పార్కు, ఫుడ్ పార్కు, ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్‌వేర్ క్లస్టరు వస్తుంది. సోలార్

అండ్ విండ్ పవర్‌కి ఎంత భూమి కావాలంటే అంత భూమి కేటాయించే అవకాశమున్నది. ఇండియాలో ఎక్కడా లేనిది పెనుగొండలో ఏర్పాటు చేయాలని చెప్పాను. వాళ్లు కూడా ఒప్పుకున్నారు. దీనికి సుమారు రెండు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడతామన్నారు. ఈ మధ్యనే భారత్ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌ను కూడా అక్కడ ఏర్పాటుచేస్తామని ముందుకొచ్చారు. ఈ యూనిట్ ఏర్పాటుచేస్తే పెద్దఎత్తున ఉద్యోగావకాశాలొస్తాయి. పుట్టపర్తిని కూడా one of the most important spiritual centresగా తయారు చేస్తున్నాం. పుట్టపర్తిలో ఉండే ఎయిర్‌పోర్టును ఉపయోగించుకొని Repair and Overhaul Airport Centre కింద తయారు చేయాలనుకుంటున్నాం. దీనివల్ల కొన్ని వేల మందికి ఉద్యోగావకాశాలొచ్చే అవకాశముంటుంది. కుద్రేముఖ్ ఐరన్ ఓర్ ప్రాజెక్టు వస్తుంది. వీటన్నింటిని ఏర్పాటుచేసి ఆ జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అనంతపురం జిల్లాలో పూర్తి ఆధునిక సదుపాయాలతో స్మార్ట్ సిటీని బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు దగ్గరగా అనంతపురం జిలా సరిహద్దులో ఏర్పాటుచేయాలనుకుంటున్నాం. ఆ విధంగా ఒక పద్ధతి ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ప్రయత్నిస్తున్నాం. అవసరమైతే రెండు, మూడు టీఎంసీల నీరు అందించి పరిశ్రమలకు ప్రాధాన్యత కల్పిస్తే బ్రహ్మాండంగా పరిశ్రమలు వస్తాయి, అభివృద్ధి జరుగుతుంది. అనంతపురం జిల్లా వాసులు కూడా జిల్లాలో ఉన్న ఎయిర్‌పోర్టు పుట్టపర్తిలో ఉన్నందున అనంతపురం పట్టణానికి సమీపంలో ఎయిర్‌పోర్టు కావాలంటున్నారు. అదే విధంగా తాడిపత్రి-నంద్యాల రోడ్డు, పోరుమామిళ్ల నుంచి కొత్త రాజధానికి జాతీయ రహదారి కింద రోడ్డు నిర్మించడానికి చర్యలు తీసుకుంటాం. కర్నూలు జిల్లాలో హంద్రీ-నీవా ప్రాజెక్టు కింద భూములకు ఈ సంవత్సరం నీరిచ్చాం. గత ప్రభుత్వం చేసిన తప్పులవల్ల అక్కడ రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. అయినా కూడా ఇప్పటికే పంపింగ్ చేస్తున్నాం. దానిలో మొదటి దశను పూర్తి చేసే బాధ్యత నేను తీసుకుంటున్నాను. ఆ ప్రాజెక్టును ఎన్టీ రామారావు గారు ప్రారంభించారు. నేను పూర్తి చేస్తున్నాను. అది ఆ ప్రాంతంలోని రైతులందరికీ శుభవార్త. ఆ బాధ్యత పూర్తిగా నేను తీసుకుంటున్నాను. ఆ ప్రాజెక్టును పూర్తి చేసి అనంతపురం, కడప, చిత్తూరు, కర్నూలు జిల్లాలు కరవుపీడిత ప్రాంతాలు కావున అందుబాటులో ఉన్న నీటిని పూర్తిగా వినియోగించేందుకు హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తి చేయడంతోబాటు గాలేరు-నగర సుజల స్రవంతి ప్రాజెక్టు కూడా కాగితాలపై ఉండే పరిస్థితి వచ్చింది.దానిని కూడా పూర్తి చేస్తాం .

కర్నూలు జిల్లాకు అన్ని వనరులున్నాయి. మా కృష్ణమూర్తి గారు కూడా ఇక్కడే ఉన్నారు. మొన్ననే నేను కర్నూలు జిల్లా సమీక్ష చేసినపుడు జిల్లాకు అన్ని వనరులున్నాయని చెప్పారు. మన రాష్ట్రానికి మొదటగా స్మార్ట్ సిటీని కేంద్రం మంజూరు చేస్తే ముందుగా కర్నూలుకే ఇస్తానని నేను ఆ సందర్భంగా హామీ ఇచ్చాను. అది జరుగుతుంది. కర్నూలు నగరానికి పక్కన 8 కి.మి.లోని ఓర్వకల్లులో 30,000ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అక్కడ విమానాశ్రయం ఏర్పాటుచేసి ఇండస్ట్రియల్ సిటీ అభివృద్ధ చేయాలని నిర్ణయించడం జరిగింది.

...

అధ్యక్షా, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్సుకి సంబంధించి నాచారంలో ఒక యూనిట్ ఉంది. అలాంటి యూనిట్ ఒకటి కర్నూలులో పెడతామన్నారు. నేను కూడా ల్యాండ్ చూడమన్నాను. నిన్ననే ఒక టీమ్ అక్కడకి వెళ్లింది. వాళ్లు అక్కడ రూ.2000 కోట్లు లేదా రూ.3000 కోట్లతో పెట్టుబడి పెడతారు. దాని వలన ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ ఐదారు వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది. అది కూడా వర్కవుట్ చేస్తాము. హైదరాబాద్ నుంచి బెంగుళూరుకి ఇండస్ట్రియల్ కారిడార్, టెక్స్‌టైల్ క్లస్టర్‌ని ఆదోని – ఎమ్మిగనూరు ఏరియాలో పెట్టడం, సిమెంటు మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్ కొలిమిగుండ్లలో పెట్టాలని భావిస్తున్నాం. అక్కడ 20 కిలోమీటర్ల మేరకు రైల్వే ట్రాకు వేస్తే బ్రహ్మాండంగా ఉంటుంది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇనఫర్మేషన్ టెక్నాలజీ కర్నూలుకి ఇచ్చాము. సిమ్స్ తరహా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని కర్నూలులో పెడతాము. కర్నూలు జిల్లాలో చాలా దేవాలయాలున్నాయి. శ్రీశైలంలో ఒకప్పుడు చాలా మంది డబ్బులు రావు, అక్కడకు పోతే విభూది మాత్రమే దొరుకుతుంది, వైష్ణో దేవాలయాలకు పోతే ప్రసాదమన్నా దొరుకుతుంది అని అనేవాళ్లు. కానీ ప్రస్తుతం రూ.60 కోట్లు శ్రీశైలంలో ఆదాయం ఉంది. కర్నూలు జిల్లాలో అక్కడ చాలా టెంపుల్స్, కేవ్స్ ఉన్నాయి. వాటన్నింటినీ బేస్ చేసుకుని టూరిజమ్ సర్క్యూట్ తయారు చేస్తాము. అక్కడ వైల్డ్ లైఫ్‌కు అవకాశాలు ఉన్నాయి. సోలార్ విండ్ పవర్ కూడా బ్రహ్మాండంగా వస్తుంది. లైవ్ స్టాక్ రీసెర్చ్ సెంటర్ కూడా అక్కడే పెడదామనుకున్నాం. పాలిటెక్నిక్ సెంటర్ కూడా ఇస్తున్నాం. భారతదేశం లోనే కర్నూలులో ఉత్పత్తి అయ్యే సీడ్ మరెక్కడా లేదు. అక్కడ నంద్యాలను కేంద్రంగా చేసి సీడ్ కేపిటల్‌గా చేయడానికి తెలుగుదేశం పార్టీ ముందుకుపోతున్నది. అక్కడ ఉండే అగ్రికల్చర్ యూనివర్సిటీ కాలేజీని అప్‌గ్రేడ్ చేస్తాం. సీడ్ అంటే కర్నూలు జ్ఞాపకం వచ్చేలా సీడ్ ఉత్పత్తి చేయడానికి ముందుకు పోతామని తెలియ చేసుకుంటున్నాను. రైల్వే వ్యాగన్ రిపేర్ ఫ్యాక్టరీ ఉంది. మైనింగ్ స్కూలు కూడా పెడుతున్నాం. ఫుడ్ పార్కు పెడతాం. ఇంకా కొన్ని హామీలు ఇచ్చాను.

శ్రీ బి.రాజశేఖర్ రెడ్డి (శ్రీశైలం)(మైకు లేకుండా)ః గుండిరేవుల రిజర్వాయర్ గురించి చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః గుండిరేవుల రిజర్వాయర్‌కి 20 టిఎంసీల నీళ్లు వస్తాయి. ఎల్ఎల్‌సీ ఇబ్బంది తగ్గుతుంది. కెసి కెనాల్‌కు సమస్య పోతుంది. నాకు ఐడియా ఉంది. మొన్ననే సమీక్ష చేశాను. గుండ్రేవుల రిజర్వాయర్ వస్తే 20 టిఎంసీల నీళ్లు వస్తాయి. కెసికెనాల్ కూడా మోడర్నైజేషన్ చేసుకోవచ్చు. ఆయకట్టు మొత్తం స్టెబిలైజ్ అవుతుంది. తప్పకుండా గుండ్రేవుల రిజర్వాయర్‌కి ప్రాధాన్యత ఇచ్చి ఎట్టి పరిస్థితుల్లో దానిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని మీకు హామీ ఇస్తున్నాను. గురు రాఘవేంద్రస్వామి లిఫ్టు ఇరిగేషన్ కూడా ఉంది. దానిని కూడా మనం పూర్తి చేస్తామని మీకు తెలియచేస్తున్నాను.

డా.దేశాయి తిప్పారెడ్డి (మదనపల్లి) (మైకు లేకుండా): సార్, మదనపల్లి గురించి చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అనంతపూర్‌కి ఏ ప్యాకేజీ ఇస్తున్నామో అదే ప్యాకేజీ మదనపల్లికి ఇస్తున్నాం. అనంతపూర్ జిల్లాలోని హార్సిలీ హిల్స్ చాలా మంచి పర్యాటక ప్రాంతం. ఇంకా ఏమన్నా ఉంటే సలహాలు ఇవ్వండి తప్పనిసరిగా చేస్తాం.

అధ్యక్షా, మనం డీసెంట్రలైజ్డ్ అడ్మినిస్ట్రేషన్‌లో ముందుకు పోవలసిన అవసరం ఉంది. అయితే నేను ముందే చెప్పాను. రాయలసీమ నుంచి హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, విజయవాడ యొక్క కొత్త రాజధాని, కృష్ణపట్నం పోర్టు ఇలాంటి వాటన్నింటికీ నేషనల్ హైవేస్ ద్వారా రోడ్డు కనెక్టివిటీ, రైలు కనెక్టివిటీ, ఎయిర్‌పోర్టు సౌకర్యాన్ని ఇంటిగ్రేట్ చేయగలిగితే బ్రహ్మాండంగా అభివృద్ధి అవుతుంది. దానికి కట్టుబడి ఉన్నాం. నా ఆలోచన ప్రకారం విజయవాడ నుంచి నేరుగా కలకత్తా, చెన్నై రోడ్డు ఉంది. మధ్యలో భువనేశ్వర్ వస్తుంది. అది నేచురల్‌గా పెరుగుతుంది. ప్రస్తుతం ఒక బుల్లెట్ ట్రైన్ ఇచ్చారు గానీ రాబోయే రోజుల్లో ఒక బుల్లెట్ ట్రైన్ కలకత్తా – చెన్నైకి వస్తుంది. అది వచ్చే వరకూ వదిలి పెట్టం. ఖచ్చితంగా అది వస్తుంది. బెంగుళూరు – హైదరాబాద్ కి ఒక బుల్లెట్ ట్రైన్ వస్తుంది. అయినా రెండు జిల్లాలు మిస్ అవుతాయి. చిత్తూరు, కడప జిల్లాలను అవసరమైతే ఏవిధంగా కవర్ చేయాలో మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. విజయవాడని కలకత్తా, భువనేశ్వర్, చెన్నై, చత్తీస్‌గడ్ ద్వారా నేరుగా ఢిల్లీకి తీసుకు వెళ్లగలిగిలా నేరుగా ఒక లైను బాంబేకి వచ్చి బెంగుళూరుకి కనెక్ట్ చేయగలిగితే ఆ విధంగా విజయవాడ నుంచి అన్ని నగరాలకు కనెక్ట్ చేయగలిగితే బ్రహ్మాండమైన భవిష్యత్తు ఉంటుంది. నాకు ఏ మాత్రం అనుమానం లేదు. ప్రపంచంలో మీరెక్కడైనా చూడండి. మొట్ట మొదట తీర ప్రాంతం అభివృద్ధి అవుతుంది. చైనాలోని తీర ప్రాంతంలో నాలుగురెట్లు పర్‌క్యాపిటా ఇన్‌కమ్ ఎక్కువ వస్తుంది. 25 శాతం ఇంటర్నల్ ల్యాండ్‌లో ఆదాయం వచ్చే పరిస్థితి ఉంది. That is a very rich place. దానిని మనం ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. అందుకనే మొత్తం విజయవాడని ఒక లాజిస్టిక్ హబ్‌గా, పోర్టులన్నీ లాజిస్టిక్ హబ్‌గా చేసుకుని మొత్తం దేశానికంతా కనెక్ట్ చేయాలనుకుంటున్నాం.

అధ్యక్షా, ప్రధానమంత్రి గారు కూడా ఇండియాని ప్రపంచమంతా పెద్ద యెత్తున ప్రమోట్ చేస్తున్నారు. మనం ఒకప్పటికీ ఇప్పటికీ చూస్తే ప్రపంచమంతా భారతదేశానికి గుర్తింపు వచ్చింది, గౌరవం వచ్చింది. ఒక నమ్మకం వచ్చింది. ఇండయాలో పెట్టుబడులు పెడితే బ్రహ్మాండంగా ముందుకు పోతామనే ఒక ఆశ కూడా వచ్చింది. మనం గానీ మంచి వాతావరణం క్రియేట్ చేయగలిగితే చాలా సులభంగా ముందుకు పోయి అభివృద్ధి చేసే అవకాశం వస్తుంది. అందుకనే నేను ఈ సభ ద్వారా ఒక్కటే కోరుతున్నాను. ఇంకా ఎవరైనా సలహాలు ఇవ్వాలనుకుంటే రాసివ్వండి.

నూతన రాష్ట్రంలో అన్నీ ప్రాంతాలకి సమదూరంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో నిర్మాణమయ్యే రాజధాని రాష్ట్ర ప్రగతి చక్రాలకు ఇరుసుగా ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. రాజధాని నిర్మాణంలో ప్రజల ప్రాతినిధ్యం ఉండే విధంగా చూడాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇందుకోసం రాజధాని నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణ నిమిత్తం వివిధ పద్ధతులను మంత్రి వర్గం ప్రతిపాదించింది. భూసమీకరణకు సహకరించే భూమి యజమానులు గరిష్టంగా ప్రయోజనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. రాజధాని ఏర్పాటయ్యే ప్రాంతంలోని భూమి యజమానులు, స్థానిక ప్రజలు, ప్రభుత్వం పరస్పర సహకారంతో నూతనంగా ఏర్పాటయ్యే రాజధాని ప్రజా రాజధానిగా వర్ధిల్లగలదని రాష్ట్ర ప్రభుత్వం మనస్ఫూర్తిగా నమ్ముతుంది.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

నూతన రాజధాని నగరం మన రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభివృద్ధికి మరియు రాష్ట్ర వికాసానికి ప్రాతిపదిక కాగలదని రాష్ట్ర ప్రభుత్వం నమ్ముతోంది. ప్రపంచ దేశాల అనుభవాలు తీసుకున్నా ఒక రాజధాని ఆ దేశం, ఆ రాష్ట్ర అభివృద్ధి, సాంస్కృతిక పునరుజ్జీవనం ప్రజల అభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని రుజువైంది. ఆ రాజధాని అక్కడి ప్రజల గౌరవానికి ఒక చిహ్నంగా ఉంటుంది. నూతన రాజధాని నిర్మాణానికి అవసరమైన విధానపర, ఆర్థిక మరియు పరిపాలన సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందించగలదని రాష్ట్ర ప్రభుత్వం దృఢంగా విశ్వాసం వ్యక్తం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూపుదిద్దుకోనున్న ఆంధ్రప్రదేశ్ రాజధాని దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక బలమైన కేంద్రంగా నిలబడగలదని ప్రభుత్వం భావిస్తున్నది. అందుకనే నేను ఈరోజు ఒక్కటే కోరుతున్నాను. సమగ్రాభివృద్ధికి ముందుకు పోవాలి. భారత ప్రభుత్వ సహకారం కూడా కావాలి. ఆ సహకారం మనం తీసుకోవాలి. మనం కూడా కాంట్రాడిక్షన్స్ కాకుండా ప్రజలకు మేలు జరిగే విధంగా డీసెంట్రలైజ్డ్ డెవలప్‌మెంటుతో అన్ని ప్రాంతాలను డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది. అందుకనే నేను ఒక కేంద్ర ప్రభుత్వానికి ఒక తీర్మానం పెడుతున్నాను. దీనికి అందరూ సహకరించాలని కోరుతున్నాను.

(అధికార పక్ష సభ్యులచే హర్షధ్వానాలు)

…

**SRI NARA CHANDABABU NAIDU: Sir, with your permission, I beg to move:**

**1. "That the Andhra Pradesh Legislative Assembly records its disapproval of the process adopted for bifurcation of Andhra Pradesh State without adequate consultation with and concurrence of the major Stakeholders; and without proper consideration for several adverse consequences.**

**2. The Assembly affirms it's abiding commitment to the wellbeing of the people of Andhra Pradesh through accelerated and balanced development of the State.**

**3. As the Council of ministers decided that the integrated and equitable development of the state can be best served by locating the Capital City at a central place around Vijayawada, the Assembly requests the Government of India to provide the resources required for the establishment of the world class capital city for the state of Andhra Pradesh.**

**4. The Assembly further resolves to request the Government of India to allocate 20 TMs of water for the Capital City of Andhra Pradesh.**

**5. The Assembly resolves to request Government of India that all provisions of Andhra Pradesh Re-organisation Act, 2014 relating to the progress and economic development of the State and the assurances made in the Parliament by the then Prime Minister shall be implemented in letter and spirit of the earliest to enable us to build the new Andhra Pradesh.**

**6. The Assembly resolves to request the Government of India to take all measures required to create a level playing field for the state of Andhra Pradesh by compensating for the dis-equilibrium created by bifurcation.**

**7. The Andhra Pradesh resolves to request the Government of India to provide necessary financial and policy support for faster and equitable development of the State.**

**8. The Assembly further resolves to request the Government of India to make all necessary steps for completion of Polavaram Project within a period of four years.**

**9. The Assembly resolves to request the Government of India to rectify the anomaly in allocating the number of seats in the AP Legislative Council and hence enhance the number of seats to 58 in accordance with the Constitutional Provisions.**

**MR. SPEAKER : Motion Moved.**

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, ఈ తీర్మానాన్ని సభ్యులందరూ పూర్తిగా బలపరచాల్సిందిగా కోరుకుంటూ ఈ అవకాశమిచ్చిన మిమ్మల్ని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.**

శ్రీ బి.రాజేంద్రనాథ్‌రెడ్డి(డోన్) : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి సుదీర్ఘ ప్రసంగం తర్వాత జాగ్రత్తగా చూసినట్లయితే, మన రాష్ట్రానికి సంబంధించిన రాజధాని ఎక్కడ నిర్మించబోతున్నామనే విషయం చాలా క్లుప్తంగా కేవలం రెండు చోట్ల మాత్రమే స్టేట్‌మెంట్లో కనిపిస్తోంది.

1. To locate the Capital City in the Central part of the State around Vijayawada and to go for decentralised development of the State with 3 Mega Cities and 14 Smart Cities. It is proposed to go for land pooling system to be worked out by a Cabinet Sub-Committee.

2. Nearly 50% of the representations received by the Committe favoured Vijayawada Guntur region as the best location for the Capital area.

ఈ రెండింటినీ జాగ్రత్తగా పరిశీలించినట్లయితే, దీని బ్యాగ్రౌండ్ మొత్తం కూడా శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టు వైపుకు వెళుతుంది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత As an act of

Parliament గా ఏ కమిటీనైతే నియమించారో, to suggest and also to advise both the State Government and the Central Government for a proper capital in a proper location in a proper way. దాని ఇంట్రడక్షన్ చూసినట్లయితే.. Particular attention may be drawn to the second part of the Terms of Reference. అంటే ఎప్పుడైతే ఈ విధివిధానాలను వాళ్లు సజెస్ట్ చేశారో, దాంట్లో టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులు ఉన్నాయి. దాంట్లో The committee has been asked to consider issues like least possible dislocation to existing agricultural systems, preservation of local ecology, providing environmentally sustained growth, vulnerability assessment from natural disasters, minimising the cost of construction and acquisition of land, etc.. మరి ఇక్కడ ఒక విషయాన్ని ముందుగా సభకు తెలియజేస్తున్నాను. మేము గానీ మా పార్టీ తరపున గానీ, ఈ ప్రదేశము క్యాపిటల్‌కు కావాలనిగానీ, ఒద్దని గానీ ఎవరమూ చెప్పడం లేదు. మా వాదనంతా ఒక్కటే, ఏదైతే డిసైడ్ చేస్తారో అది అందరికీ ఆమోదయోగ్యంగా ఉండాలి. మరిముఖ్యంగా బడుగుబలహీన వర్గాల వారికి, మధ్య తరగతి వారికి, ఎందుకంటే క్యాపిటల్ ఎంపిక అనేది ఒక్క అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియెన్స్ మాత్రమే కాకుండా, భావతరాల భవిష్యత్తు కూడా దాని పైన ఆధారపడి ఉంటుంది. మరియు దీని మీద ఎంతో కొంత ఎమోషనల్ వ్యాల్యూ కూడా అటాచ్‌మెంటు ఉందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. దీంట్లో బ్రీఫ్ బ్యాగ్రౌండ్‌కు వెళ్లినట్లయితే ..

MR. SPEAKER: Please be brief.

శ్రీ బి.రాజేంద్రనాథ్‌రెడ్డి (డోన్): అధ్యక్షా, ఇది ప్రాముఖ్యత కలిగిన అంశం. కనీసం 10 నిమిషాల సమయమైన కేటాయించకపోతే దీనిని ఎక్స్‌ప్లెయిన్ చేయలేము. .. I am coming only to the technical points. దీంట్లో బ్రీఫ్ బ్యాగ్రౌండుకు వెళ్లినట్లయితే, నేను చెప్పే పాయింట్స్ అన్నీ స్పష్టంగా రిపోర్టులో పొందుపరచినవే చెబుతున్నాను. ఏవి కూడా ఆధారాలు లేకుండా నేను మాట్లాడటం లేదు. ఇవన్నీ రిపోర్టులో ఉన్నాయి. బ్రీఫ్ బ్యాగ్రౌండ్ చూసుకున్నట్లయితే .. These perceptions need to be substantively engaged within and through both political engagement and public discourse. Else, the risk of repeating a mass movement for a seperate State of Rayalaseema remains, which would deepen the political, economic and social turmoil, that erstwhile state of AP has witnessed over the last two years. ఇంత ఇంపార్టెంట్ నిర్ణయం తీసుకునేటప్పుడు ఎంతో కొంత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంటెలెక్చువల్స్ ఒపీనియన్, ప్రజాస్వామ్యంలో భాగస్వాములుగా ఉన్న ప్రజల ఒపీనియన్, వివిధ జిల్లాల వారి ఒపీనియన్, ముఖ్యంగా హైయస్ట్ బాడీ లెజిస్లేచర్ ఒపీనియన్ కూడా తీసుకున్నట్లయితే బాగుండేది. ఇప్పుడు అందరికీ ఏమి సందేహం కలుగుతుందంటే, Unless there is a hidden Agenda, ఈ ప్రాసెస్‌ని ఎందుకింత స్పీడప్ చేస్తున్నారు అనే సందేహం కలుగుతుంది. ఎందుకంటే మనకు 10 సంవత్సరాలు టైమ్ ఉందినే విషయాన్ని సభా దృష్టికి తీసుకొస్తున్నాను.

ముఖ్యంగా శివరామకృష్ణన్‌గారు వారి రిపోర్టులో రెండు మోడల్స్ గురించి చెప్పారు. ఒకటి డిస్ట్రిబ్యూటరీ డెవలప్‌మెంటు మోడల్. డిస్ట్రిబ్యూటరీ డెవలప్‌మెంటు మోడల్ అంటే ప్రధానంగా మూడు ప్రాంతాలుగా మన రాష్ట్రాన్ని గుర్తించారు. అందులో ఒకటి వైజాగ్ రీజియన్. అక్కడ It is appropriate that Offices relating to Industry, fisheries and employment whether they are called directorates or otherwise, which are presently located in Hyderabad should also be located in the Vizag Zone which will put them in closure contact and interaction with the people and institutions of the area. Infact, Kurnool was the Capital of Andhra when the state was initially formed by seperating it from Tamilnadu. Eventually, the Capital was shifted to Hyderabad. There is a strong feeling in Kurnool, Ananthapur that its claims to be the seat for Capital were surrendered in favour of Hyderabad. The Rayalaseema people feel that this has been a serious historical mistake which should be addressed. As mentioned before, చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు, ఢిల్లీకి యాక్సెస్ ఉన్నప్పుడు, రాయసీమకు ఎందుకు ఉండదనే వాదనను వినిపిస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఇండిపెండెన్స్ డే రోజున గౌరవ ముఖ్యమంత్రి గారు కర్నూలుకు రావడం జరిగింది. ఆ రోజున వారేమన్నారంటే, 30 వేల ఎకరాల భూమి ఇక్కడ అందుబాటులో ఉంది, ఈ 30 వేల ఎకరాలలో మేము ఇండస్ట్రియల్ పార్క్‌ను, విమానాశ్రయాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. అయితే దాని మీద చిన్న క్లారిఫికేషన్ ఏమంటే, ఈ 30 వేల ఎకరాల భూమి వివరాలను బహుశా రెవెన్యూ అధికారులు పేపర్ మీద రాసిచ్చి ఉండవచ్చు, కానీ ఈ 30 వేల ఎకరాల భూమి It is completely Mineral bearing area. Entire 30000 acres consists of Quartzite. మరి ఖనిజం అనేది భూమిలో ఉన్న ఏరియాను ఇండస్ట్రియల్ హబ్‌గా క్రియేట్ చేస్తామని ప్రభుత్వం చెప్పడం ఎంత వరకు ఆ సమాచారం కరెక్ట్ అనే విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. మూడవ అంశం వచ్చేసి నడికుడి అండ్ శ్రీకాళహస్తి స్పైన్ అంటాడు. దాంట్లో భాగంగా శివరామకృష్ణన్ గారు చెప్పే విషయమేమంటే, The Kalahasthi spine will serve both its own alignment as well as the Southern coastal area of Andhra Pradesh. It is clarified that along the spine, their lines potential for green field development of Nodal cities. This potential however must be explored as is the case of VGTM, without disturbing the existing agricultural lands. ఎక్కడైనా వీలైనంత వరకు వ్యవసాయ భూములకు మినిమమ్ డిస్టబెన్స్ ఉండాలి, మ్యాగ్జిమమ్ అమౌంట్ ఆఫ్ గవర్నమెంటు ల్యాండు అందుబాటులో ఉండాలనేది శివరామకృష్ణన్ గారి రిపోర్టు యొక్క సారాంశం. ఎక్కడైనా గాని వీలైనంతవరకు అగ్రికల్చర్ ల్యాండ్స్‌కు మినిమమ్ డిస్టబెన్స్ ఉండాలి మరెక్కడైనా గానీ మనకు maximum amount of Government lands అవకాశం ఉండాలనే శివరామకృష్ణన్ కమిటీ చెప్పే సారాంశం.

...

రెండవ పాయింట్‌కు వచ్చే సరికి distributed development కాకుండా మనం ఒకవేళ single source Green field capital విషయానికొచ్చినట్లైతే శివరామకృష్ణన్ కమిటీలో

చాలా క్లియర్‌గా తెలియపర్చబడింది. The AP Government and the Chief Minister from time to time have indicated their desire to have a World Class City. They have also appointed a committee under the Chairmanship of the Minister of Urban Development, Government of AP to examine possible locations for a Capital and subsequently decide on design aspects. ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. శివరామకృష్ణన్ కమిటీ నందు చాలా మంది నిపుణులు సభ్యులుగా ఉన్నారు. Sivaramakrishnan Committee, is the Committee which consists of చాలా మంది నిపుణులున్నారు. And it is the Committee formed by an Act of Parliament. ఒకవైపు రాష్ట్ర రాజధాని అన్వేషణ కొరకు ఆ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా పర్యటిస్తుంటే, దానికి ప్యారలల్‌గా మనం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇంకో లోకల్ కమిటీని ఏర్పాటుచేయడం సబబేనా. లోకల్‌గా మనకేదైతే కమిటీ ఉందో అది ఓవర్‌ల్యాప్ అవుతుందా, లేదా అనే విషయాన్ని తమరి దృష్టికి తెస్తున్నాను. దాని వెనుకున్న అజెండా ఏమిటన్నది కూడా మనం ఒకసారి గమనించాల్సిన అవసరముందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అదే విధంగా The Committee does not consider a single large Capital City as a feasible option available in Andhra Pradesh as of now. The existing concentration in Hyderabad of the Legislature, Courts and Executives comprising numerous Ministries, Departments, Commissionarates and Directorates has happened over the years. This concentration itself has been a major bone of contention in the process of bifurcation.

ఎప్పుడైతే మనం ఒక రాజధాని నగరాన్ని ఏర్పాటుచేసుకుని కంప్లీట్ స్ట్రెస్ అంతా అక్కడ పెట్టామో, యాక్చువల్‌గా బైఫర్‌కేషన్ జరగడానికి గల ముఖ్యమైన కారణం ఇదని కూడా శివరామకృష్ణన్ కమిటీలోని అబ్జర్వేషన్‌లో చాలా స్పష్టంగా చెప్పబడింది. ఏది ఏమైనా కూడా యాక్చువల్‌గా గ్రీన్ ఫీల్డ్ క్యాపిటల్ విషయానికొచ్చేసరికి ఎనిమిది చోట్ల శివరామకృష్ణన్ గారు ఐడెంటిఫై చేశారు. అందులో 1) ముసునూరు; 2) పులిచింతల; 3) అమరావతి; 4) మాచర్ల; 5) బొల్లపల్లి; 6) వినుకొండ; 7) మార్టూరు; మరియు 8) దొనకొండ. అందులో మరొక ముఖ్యమైన అబ్జర్వేషన్ పెట్టారు. for all these locations, the department of Town and Counrty planning has furnished information about the extent of cultivated land, degrated forest land, land under agriculture, etc. However, the Urban Development Department of AP Government informed us that these proposals are informal and have not been endorsed by the State Government. Our Committee therefore did not examine these sites in detail, though the extent of Government lands are available because of the AP Government's indication that these are merely informal proposals. టౌన్ అండ్ కంట్రి ప్లాన్ అధికారులు చాలా నీట్‌గా ఎనిమిది లొకేషన్స్‌ను రాజధానికి అనువైన ప్రాంతాలుగా ఎంపికచేసినప్పుడు, merits and demerits of every single location.. ఎందుకు చూడలేదు? అందుకు అనుగుణంగా ప్రకాశం జిల్లాకలెక్టర్ గారిచ్చిన రిపోర్ట్‌ను మనం ఒకసారి గమనించినట్లైతే ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఎందుకంటే ఇక్కడ different locations ఏవైతే సజెస్ట్ చేశారో ఒక్కొ లొకేషన్‌కు మెరిట్ అండ్ డి మెరిట్‌ను మనం గమనిస్తున్నాం.

నివేదికలో ప్రకాశం జిల్లా కలెక్టర్ గారు చెప్పేదేమిటంటే, ఇంచుమించు 68 వేల ఎకరాల ప్రభుత్వ భూమి గానీ లేదా డి నోటిఫైడ్ చేయగల్గిన ఫారెస్ట్ ల్యాండ్ గానీ ఉందనే మాటను చెబుతున్నారు. అంతేగాకుండా ముఖ్యంగా కొత్త ట్రాన్స్‌పోర్ట్ పద్ధతులకు మనం అధిక ప్రాధాన్యతనిస్తున్నాం కాబట్టి దొనకొండలో ఉండే airstrip లో ఒక ప్రత్యేకత ఉంది. ఈ విషయంలో కూడా నేను ఏం చెబుతున్నానంటే, We are not suggesting one location or not suggesting one location. Merits and demerits have already been suggested by the Committee. Then why have they not been taken into cognizance.. ఆ విషయాన్నే నేను ప్రస్తావిస్తున్నాను. దొనకొండలో ఉన్న airstrip గురించి ఎవరైనా flyers ఉంటే వాళ్లకు ఐడియా ఉంటుంది. జనరల్‌గా ఏ ఎయిర్‌పోర్ట్ అయినా కూడా మనకు ఫ్లైట్ పాత్ డివియేషన్ ఉంటుంది. ఉదాహరణకు మనం ఫ్లైట్‌లో చెన్నైకి గానీ, ముంబాయ్‌కి గానీ వెళ్తే సముద్రంలోకి వెళ్లి తిరిగి వాపస్ వస్తాం. అదే విధంగా వైజాగ్ ఎయిర్‌పోర్ట్ నందు కూడా అదే సమస్యే. కానీ దొనకొండ ఎయిర్‌స్ట్రిప్‌కు మాత్రం ఒక ప్రత్యేకత ఉంది. Latitudes and longitudes position, it is considered to be one of the safest landings for any aeroplane in India. ఆ విషయాన్నే నేను సభాముఖంగా వివరించాను.

MR SPEAKER: Give in brief Rajendranath garu. You mention only the contents.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి(డోన్): అధ్యక్షా, నేను బ్రీఫ్‌గానే ఇస్తున్నాను. చాలా ముఖ్యమైన అంశం కాబట్టి కొంత సమయం తీసుకోవాల్సివస్తోంది.

అధ్యక్షా, Four different locations ను కూడా శివరామకృష్ణన్ కమిటీ సజెస్ట్ చేసింది. అందులో 1) విజయవాడ - గుంటూరు; 2) గ్రేటర్ విశాఖపట్టణం; 3) నెల్లూరు; 4) శ్రీకాళహస్తి - తిరుపతి రాయలసీమ ప్రాంతం. శివరామకృష్ణన్ కమిటీ అబ్జర్వేషన్స్ గురించి ప్రస్తావిస్తాను. There has been a strong tendency in undivided Andhra Pradesh to benchmark the imagination of particular development tragedies to international examples such as South Korea or Singapore. These are positive aspirations but, economic, social and political reality of Andhra Pradesh is so different from these middle high income countries that drawing a direct relationship from their experience and current status would be handled with serious caution.

మనం పదే పదే ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ మరియు సింగపూర్ టెక్నాలజీ గురించి ఏదైతే చెబుతున్నామో, అవన్నీ కూడా మనకున్న పొలిటికల్ మరియు ఫైనాన్షియల్ పరిస్థితులకు అంతగా కాన్ఫిడెంట్‌గా, అనుగుణంగా ఉండవని, మనమింకా more practical గా ఉండాలనే విషయాన్ని శివరామకృష్ణన్ కమిటీలో సజెస్ట్ చేస్తున్నారు. అదే విధంగా మరో అబ్జర్వేషన్

విషయమై, మనం గ్రీన్ ఫీల్డ్ క్యాపిటల్‌కు పోయినట్లైతే, Vijayawada and Guntur are among the less comfortable locations in the State from temperature and humidity. దానితోపాటు, main problem ఏమిటంటే, how best to accommodate the common man. ఒక సామాన్య మానవుడు రేపొద్దున ఎంత కంఫర్టబుల్‌గా, ఎంత కాన్ఫిడెంట్‌గా అన్ని రకాల భరోసాలతో క్యాపిటల్ సిటీలో ఉండగల్గుతాడనేదే పాయింట్.

The range of effective costs of land accruing the Government from 1.96 Crores to 8.49 Crores per acre indicates the need for a careful analysis before the choice of Green field site of area where land prices are expected to be very high in the case of VGTM. The imagination that Andhra Pradesh could have multiple capital Zones for different core capital functions i.e., industrial development, services and knowledge development, Administration and governance; speaks to a 21st century network.

శివరామకృష్ణన్ కమిటీలోని ఇంకో అబ్జర్వేషన్ ఉంది. గ్రీన్ ఫీల్డ్ క్యాపిటల్‌తోపాటు మనం ఒకవేళ డిఫరెంట్ జోన్స్‌లో, డిఫరెంట్ లొకేషన్స్‌లో మనం అన్ని రకాలుగా అడ్మినిస్ట్రేషన్‌ను ఏర్పాటు చేసుకోగల్గితే కొత్తగా మనకొచ్చిన కమ్యూనికేషన్ సిస్టమ్స్ ప్రకారం, it becomes quite easy and also more comfortable, అనే విషయాన్ని కూడా శివరామకృష్ణన్ కమిటీ నివేదికలో తెలియపరుస్తున్నారు.

Government of Andhra Pradesh is assessing suitability of land assembly options to consolidate.. ఇది చాలా ఇంపార్టెంట్ అంశం. ఎందుకంటే, ఇక్కడ basic problem of land acquisition in one particular expensive area అనేది ఇక్కడ మొదలవుతుంది. 1458 ఎకరాల భూమి అవసరమవుతుందని, Government of Andhra Pradesh has suggested. కాకపోతే, it could be scaled up to 5,000 to 10,000 Acres of land కావాల్సివస్తుందనేది ప్రధానమైన అంశం. Land Acquisition కు ప్రభుత్వం పోవాల్సివస్తే, ప్రధానంగా మూడు పద్ధతులను శివరామకృష్ణన్ కమిటీ సజెస్ట్ చేసింది. అందులో 1) Direct Land Acquisition; 2) మనకు అందుబాటులో ఉన్న పి.పి.పి. మాడల్ (Public Private Partnership); and 3) ల్యాండ్ పూలింగ్ సిస్టమ్. మూడు పద్ధతుల్లో కూడా కమిటీ అబ్జర్వేషన్ క్రింద చెప్పిన అంశం ఏమిటంటే, Land acquisiton may quickly become a very expensive optiion given that the base cost of land in Vijayawada Guntur is already expensing very high. దానితో పాటు land aggregation possibility. ఈరోజున చాలా కాన్ఫిడెంట్‌గా కమిటీ అబ్జర్వేషన్‌లో ల్యాండ్ పూలింగ్ సిస్టమ్ అని చెబుతున్నారు. ఆయన అబ్జర్వేషన్ ఏమిటంటే, this observation is made after studying five to six cities in India i.e. Navi Mumbai, Chandigarh, Ahmedabad

etc. దేశంలోని ఐదు మహా నగరాలను సందర్శించి పూర్తిగా స్టడి చేసిన తరువాత ఉదాహరణలతో సహా శివరామకృష్ణన్ కమిటీ అబ్జర్వేషన్‌లో చెప్పడం జరిగింది. There are no comparable instances in the country where land assembly at the scale necessary for the development of new city has been attempted using either the LARR or Land Pooling Technique. Town planning schemes a version of land pooling approach is typically implemented over 500 to 1000 acres.

ఐదు వందల నుంచి వెయ్యి ఎకరాల భూమి మాత్రం అది కూడా ఓన్లీ ప్రైవేట్ ఎంటర్‌ప్రైజ్ చేశారు గానీ ఈ scale of land acquisition through land pooling system అనేది చాలా ఇబ్బందనే విధంగా శివరామకృష్ణన్ కమిటీ అబ్జర్వేషన్ క్రింద చెప్పడం జరిగింది. పైగా మనం అందులోని advantages and disadvantages చూసినట్లైతే, Whether it is Land Acquisition; Whether it is Land Pooling; or P.P.P. based model. ఎటువైపు చూసినా కనీసం మూడు నుంచి నాలుగు సంవత్సరాల కాలం పడుతుంది. వారు సజెస్ట్ చేసినట్టుగా కనీసం మూడు నుంచి నాలుగు సంవత్సరాల కాలం భూసేకరణకే పట్టినట్లైతే ఏ విధంగా మనకు already Government land available గా ఉండే లొకేషన్స్‌ను మనం చూసుకోలేకపోయామనే విషయాన్ని గమనించాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఏది ఏమైనప్పటికి కంప్లీట్‌గా శివరామకృష్ణన్ కమిటీ అబ్జర్వేషన్స్‌లోని సారాంశమేమిటంటే, Land Acquisition is very difficult అనే మాటను కమిటీ నివేదికలోచెప్పడం జరిగిందనేది మొదటి అంశం.

రెండవ అంశమేమిటంటే, assessed based land ఉన్న చోట మనం ఎందుకు ఇంతవరకు తీసుకోలేదు. యాక్చువల్‌గా మనం నివేదికలోని సారాంశాన్ని బాగా గమనించినట్లైతే, శివరామకృష్ణన్ కమిటీ నివేదికలో చెప్పినట్టుగా మూడు మాడల్స్ కాకుండా ఇక్కడ ప్రభుత్వం నూతనంగా కొత్త మాడల్‌ను ఇంప్లిమెంట్ చేసే పనిలో ఉంది. That is called S.P.P. model. కొత్త మాడల్ అంటే ఏమిటంటే, Secret Private Partnership అని మాకు అర్థమవుతోంది. పి.పి.పి. కాదు కానీ ఎస్.పి.పి. మాడల్. (సభలో నవ్వులు) ఎందుకు ఈ సీక్రెట్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అంటే, ఇంతకు ముందు కూడా మనం చూశాం. ఈ సిక్రెట్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ ద్వారా మనం ఇంతకు ముందు కూడా ఒక విషయాన్ని గమనించాం. గోపన్నపల్లి, మెడ్చెల్‌లో గమనించాం, అదే విధంగా పఠాన్‌చెరు వైపు గమనించాం. అన్ని చోట్ల కూడా ఈ సిక్రెట్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ కొనసాగుతోంది. మనం గుర్తుపెట్టుకోవాల్సిందేమిటంటే, future generations together depend అయ్యే లొకేషన్, future generations together ఉండవల్సిన ప్లేస్‌ను చూడాలి గానీ కేవలం ఎవరో few people ను ఆనందపర్చేందుకు చేసే ప్రయత్నం ఎంత వరకు కరెక్ట్ అనే విషయాన్ని సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

MR SPEAKER: Please conclude.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్): అదే విధంగా చెబుతున్నారు. Due to the above it must be concluded that it would be both imprudent and incorrect to assume that Central assistance would automatically come. సెంట్రల్ నుండి కాంట్రిబ్యూషన్ అంతంత మటుకే వస్తుంది కాబట్టి దానిమీదనే మనం బేస్ కాకుండా ఒక need based capital పెట్టుకుంటే బెటర్ అని చెబుతున్నారు. అయినా to make use of the existing Government lands లో క్లియర్‌గా చెబుతున్నారు. First priority is to make use of existing government lands, any general indicator about the quantum of lands available should be carefully checked in regard to location, access to services, possible impact on infrastructure, land ownership including constraints such as land assigned to landless labourers. ఇవన్నీ చూసినట్లైతే, ఇప్పుడు ఏ లొకేషన్ అయితే చూస్తున్నారో ఆ లొకేషన్ లో ఎంత మంది displace కాబోతున్నారో, ఎంతమంది ఇబ్బంది పడబోతున్నారో అని మనం ఒక్కసారి గమనించాల్సిన అవసరం ఉంది.

...

ఈరోజున మనం ఒక విషయం గుర్తు తెచ్చుకోక తప్పదు. మన ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డి గారు ఉండగా, రెండు పక్కా accomplishments ఉన్నాయి. ఒక accomplishment ఏమంటే ఆరోజు తాను వీలైనంత మటుకు .. Rural migration to urban areas... ఎప్పుడూ కూడా encourage చేయలేదు. ప్రతి ఒక్కరూ కూడా సుభీక్షంగా వాళ్ల ఊళ్లల్లో ఉండేందుకు ప్రయత్నం చేశారు. అదేవిధంగా single city development ద్వారా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామో మనం గమనిస్తున్నాం. తమిళనాడు రాష్ట్రం ఒక్కోక చోట ఒక్కొక రకంగా అభివృద్ధి చెందింది. వెల్లూరు – ఎడ్యుకేషన్, శీలం–స్టీలు, ట్యుటికోరన్–పోర్ట్ తో అభివృద్ధి చెందింది.

ఎందుకు Green field capital అంటే Green field capital లో మనకు Investment వస్తుందని. investment వస్తుందని చెప్పి ఒక పెద్ద capital చేసుకున్నట్లైతే మళ్లీ ఈ ఇబ్బందుల్ని ఎదుర్కోమని ఏమన్నా confirmation ఉందాని అడుగుతున్నాను. (బెల్) గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయాలపై నేను రెండు మూడు observations చెబుతాను. social life ఉండదు అన్నారు. Government land ఉన్నచోట social life ఉండదు అంటున్నారు. (అధికార పార్టీ సభ్యులచే అంతరాయం )

MR.SPEAKER : Put your clarifications. Please be brief.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్): social life కు వచ్చినట్లైతే దుబాయ్ 20 సంవత్సరాల క్రితం ఎంత social life ఉండింది అని నేను అడుగుతున్నాను. పైగా దుబాయ్ గురించి, సింగపూర్ గురించి మన గౌరవ ముఖ్యమంత్రి గారికి మంచి అవగాహన ఉంది కాబట్టి

ఖచ్చితంగా ఇది observe చేస్తారని చెప్పి కూడా మీ అందరికీ తెలియజేస్తున్నాను. public opinion విషయానికి వస్తే,

MR.SPEAKER : Ok, last one minute please.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్)ః public opinion విషయానికి వస్తే 5 కోట్ల ఆంధ్రుల అభిప్రాయం తీసుకోకుండా సెల్‌ఫోన్‌లో వచ్చే ఓట్లు అంటారు, కేవలం 5000 అంటే ఈరోజు మనకు సెల్‌ఫోన్‌లో టీవి.లల్లో వచ్చే ప్రతి ఛానల్స్‌లో మీ అభిప్రాయమేమి అంటారు. ఓట్లు కేవలం అభిప్రాయం ఇచ్చినంత మాత్రానా 100 మంది సెల్‌ఫోన్ సిగ్నల్స్ పంపిస్తే అది అభిప్రాయం కిందకు వస్తుందా అని నేను అడుగుతున్నాను.

(అధికార పార్టీ నుంచి అంతరాయం)

MR.SPEAKER : Please conclude.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్)ః ఈరోజు ఒక tablulation తీసుకొని this is the best area అంటే, సినీ ఫీల్డ్‌కు పోతే అమితాబచ్చన్ బెస్ట్ యాక్టర్ అధ్యక్షా, అన్నీ రోజులు అమితా బచ్చన్ బెస్ట్ యాక్టరుకు suit అవుతాడా అని నేను అడుగుతూన్నాను.

(అధికార పార్టీ నుంచి అంతరాయం)

MR.SPEAKER : Please conclude.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్)ః Navi Mumbai Example తీసుకున్నారు. Navi Mumbai చేయగలిగినారంటే అక్కడ land లేదు. అక్కడ agricalture land లేదు. అదంతా Marshal land. Marshal land ఎవరికీ పనికి రాదు కాబట్టి వాళ్లు acquire చేయగలిగారు. లేకుంటే observation అంత easy కాదు.

MR.SPEAKER : Ok

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్)ః Conclusion అధ్యక్షా, ఎక్కడైనా capital పెట్టండి, మనకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఆమోదయోగ్యమే. కాకపోతే పబ్లిక్ అందరికీ దాంట్లో భాగస్వామ్యం ఉండాలని మాపార్టీ కోరిక, మా నాయకుని కోరిక. అదే విధంగా ఇంత ముఖ్యమైన నిర్ణయం తీసుకునేటప్పుడు కనీసం discussion, debate అనేది లేదా, ఇంత ముఖ్యమైన నిర్ణయం తీసుకునేటప్పుడు Legislature లో కనీసం చర్చ లేదా. ఈరోజు 15 నిమిషాల సమయం కూడా కేటాయించలేక పోతున్నారంటే ఎంత ధారుణం అనేది ఒక్క సారి గమనించాలి. (అధికార పార్టీ నుంచి అంతరాయం) ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ కూడా

intigrity ఉండే వారికి విలువ ఇస్తారు. మాకు విలువ ఇస్తారు, ఏం problem లేదులే. అధ్యక్షా, Last observation, అసలు శివరామ కృష్ణన్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌ను ఈరోజు మనం కేవలం discussion కు కూడా తీసుకు రాలేక పోతున్నాం. who is the Sivarama Krishna Comittee అని చూసినట్లైతే Sivarama Krishnan is a Former IAS Officer, one of the most integrated officers in the country, Former Secretary, Urban Development, అదే విధంగా Ratin Roy గారు.. (మైక్ కట్ చేయబడింది. )

మిస్టర్ స్పీకర్ ః ఆకుల సత్యనారాయణ గారు..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు మైక్ ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

(అధికార పార్టీ నుంచి అంతరాయం)

MR.SPEAKER: There is no need to go to the biography of Sivarama Krishnan. Please tell what do you want. You are going to the biography of Sivarama Krishnan. Now please be seated. Dr. Satyanarayana Garu. ఆకుల సత్యన్నారాయణ గారు..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి, గౌరవ సభాపతి గారికి నమస్కారం తెలుపుతూ సభనుండి బయటకు వెళ్లారు. వారివెంట ఆపార్టీ సభ్యులు సర్వశ్రీ చెవిరెడ్డి భాస్కర రెడ్డి, జలీల్ ఖాన్, కొడాలి శ్రీవెంకటేశ్వరరావు సభనుండి బయటకు వెళ్లారు. )

(ఈ దశలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు మైక్ ఇవ్వాల్సిందిగా కోరడంతో సభకు అంతరాయం.)

MR.SPEAKER : Be seated Please.. ఆకుల సత్యన్నారాయణ గారు.

శ్రీ ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి సిటీ)ః అధ్యక్షా, ఏదైతే ఈ వేళ ముఖ్యమంత్రిగారు రాజధాని ప్రకటించడం వలన ఆయన ముందుగా అన్న మాట ఏదైతే Decentralised development 13 జిల్లాలను అభివృద్ధి చేస్తామని మెదటి నుండి చెబుతున్నారో ఆ మాటకు కట్టుబడి ఇవాళ ప్రకటన ఇవ్వడం జరిగింది. అందుకు భారతీయ జనతా పార్టీ తరుఫున, మా తరఫున ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. )

(వైఎస్ఆర్. పార్టీ సభ్యులచే ఆ పార్టీ సభ్యునికి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరుతూ, సభకు అంతరాయం. )

మిస్టర్ స్పీకర్ : మీరు రిపోర్ట్‌లో content గానీ, మీ opinion గానీ చెప్పవచ్చు కానీ, వారి biography మీకు అవసరమా ఇప్పుడు. Yes, please conclude..

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్) : కమిటీని పక్కన పెట్టేసి మనం కూడా ఒక కమిటీని వేసుకున్నాం. అధ్యక్షా, ఎవరూ ఆ కమిటీ అంటే ఒకరు విత్తనాల కంపెనీ, ఒకరు రియల్ ఎస్టేట్, ఒకరు వచ్చేసి బ్యాటరీలు అధ్యక్షా. మరి వ్యాపారస్తులందరు కూడా మనకు ఖచ్చితంగా వారి సలహాలు అవసరం. కాకపోతే ఒక రాజధాని ఎక్కడకి పోతున్నాం అనే దానికోసం 7 మందిని కమిటీ వేస్తే దాంట్లో 6 మంది వ్యాపారస్తులున్నారంటే, అజెండా ఏమనది ఒక్క సారి మీ దృష్టికి తెస్తున్నాను. (అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం )

MR.SPEAKER : Ok, please be seated.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్) : అదే కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారిది మా రాయలసీమ. మా రాయలసీమ అయినప్పుడు సహజంగా ఎవరైనా కానీ తమ ప్రాంతానికి ఎంతో కొంత ప్రాణం ఉంటుంది. రాయలసీమ నుండి ఉండి కూడా అందరికీ అనుకూలమైన స్థలమో, ఎందుకంటే రాయలసీమ backward area. ఆ ఏరియాలో రేపొద్దున వెళ్లి సెటిల్ కావాలంటే cheap land ఉండాలి. మా రాయలసీమ నుంచి మా ముఖ్యమంత్రి గారు వచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి గారు తాను ఇంత pressure కు లొంగారు అంటే ఎంత Pressure వచ్చి ఉంటుందో అని మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం )

MR.SPEAKER : Please be seated.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్): ఏదేమైనా ఒక్కసారి report లో ఉండే modifications, merits and demerits అందరి అభిప్రాయాలు కూడా తీసుకొని ఎంతో కొంత ఒక మెరుగైన ఒక మంచి నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే భావితరాలు మనలను Judge చేస్తారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను. 20,30 సంవత్సరాల తరువాత ఆంధ్రరాష్ట్ర ప్రజలు Judge చేసిన తరువాత ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు అని చెప్పుకోవాలి. ఎప్పుడు కూడా ఏదో ఒక అజెండాతో తీసుకున్నారని ఉండకూడదు అని చెప్పి మీ అందరికీ తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం )

శ్రీ ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి సిటీ) : అధ్యక్షా, ఏదైతే ఈరోజు రాజధాని మీద ప్రకటన వచ్చిందో దానిపై ముఖ్యంగా చూడవలసినది ఏమిటంటే గత 60 సంవత్సరాలుగా మనం ఇబ్బందులు పడుతున్నాం. రాజధానిని హైదరాబాద్‌లో concentreated development.. (మైక్ కట్ చేయబడింది. )

MR.SPEAKER : One minute please...

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభవ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు వస్తారో, రారో తెలియదు. కానీ అధ్యక్షా, ఇప్పటి వరకు ఉండి మేము అభిప్రాయం చెప్పాలి, మేము అభిప్రాయం చెప్పాలి అన్నారు. తీరా అభిప్రాయం చెప్పే సమయం వచ్చే సరికి ఆయన బయటకు వెళ్లారు. ఎందుకు వెళ్లినట్లు , హౌస్‌కు ఎందుకు వస్తున్నట్లు ఆయన తెలుసుకోవాలి అధ్యక్షా.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం. )

మేము చాలా categorical గా చెప్పాము. ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారు, స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీ అభిప్రాయాలు చెప్పండి అన్నాము. మీరు ఇద్దరినో ముగ్గురునో పర్మిట్ చెయ్యండి. మాకు అభ్యంతరం లేదు. కానీ ప్రతిపక్ష నాయకులు ఇంత హడావుడి చేయించి చల్లగా జారుకున్నారు. what is this? Very important issue.. అని అందరికీ తెలుసు. very important issue కాబట్టే ఈరోజు statement ఇచ్చారు. statement ఇచ్చిన తరువాత మీరు discuss చెయ్యండి debate చెయ్యండి అని మేము అంటే ఆ debate చేయకుండా చల్లగా ఇంటికి జారుకోవడం అంటే ఇది ప్రతిపక్ష నాయకుడికి ఉండాల్సిన లక్షణం కాదు అధ్యక్షా.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం. )

( ఈ సందర్భంలో వైఎస్ఆర్.పార్టీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి సభలోకి వచ్చారు. వారి స్థానంలో నిలబడి మాట్లాడుతూ (మైకు లేకుండా) అధ్యక్షా మాట్లాడేందుకు మైకు ఇవ్వండి అని కోరారు. మా నాయకులు బాత్‌రూంకి వెళ్లారు అన్నారు. బాత్‌రూంకి వెళ్లడం అభ్యంతరమా చెప్పండి అధ్యక్షా అని అన్నారు. )

(వైఎస్ఆర్ పార్టీ సభ్యురాలు శ్రీమతి రోజా మరికొందరు ఆపార్టీ సభ్యులు తమ స్థానంలో కూర్చొని మైకు లేకుండా మాట్లాడుతూ, మీరు సీనియర్ పొలిటీషియన్, అధికారంలో ఉన్నాం కదా అని భ్రమ పడొద్దు, బాత్‌రూం కి కూడా వెళ్లకుండా కూర్చోవాలా అని అన్నారు. )

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం.)

MR.SPEAKER : Satyanarayana garu..

శ్రీ ఆకుల సత్యనారాయణ(రాజమండ్రి సిటి) : ఏదైతే రాజధాని విషయమై గతంలో ముఖ్యంగా రగడ జరగడం ప్రత్యేక ఉద్యమాలు కూడా హైదరాబాద్ కేంద్రీకృతమై జరగడం జరిగింది. అటువంటి విషయాలు రాకుండా ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం central place లో capital ఉండాలి అలాగే 13 జిల్లాలతో రాష్ట్రం అంతా సమగ్ర అభివృద్ధి జరగాలని ముఖ్యమంత్రిగారు కోరుకుంటున్నారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు ముందుగా మాట్లాడుతూ, రాజధాని ఎక్కడ పెట్టినా నాకు అభ్యంతరం లేదు కానీ చర్చ జరగాలి. అని చెప్పడం జరిగింది. దానితోపాటు ముఖ్యంగా చెప్పేదేమంటే ప్రజల్లో అపోహలు, అనుమానాలు, రేకెత్తించే విధంగా ఉండకూడదు. రాజకీయనాయకులం అందరం కూడా ముందు జాగ్రత్త తీసుకొని శాస్త్రీయ పద్ధతిలో జరిగే విధంగా చూడాలని కోరుకుంటున్నాను.

MR. SPEAKER: No interruptions please.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం.)

...

**(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపనేత శ్రీ జ్యోతుల నెహ్రూ గారు మైకు ఇవ్వమని సభాపతిని కోరారు)**

మిస్టర్ స్పీకర్: ఆయన మాట్లాడిన తర్వాత మీకు ఇస్తాను. Please be seated. No interruption.

శ్రీ ఆకుల సత్యన్నారాయణ (రాజమండ్రి సిటి): తప్పకుండా చర్చ జరగాలి. దానితోపాటు నేను ముఖ్యంగా చెప్పేదేమంటే ప్రజలలో అపోహలు, అనుమానాలను రేకెత్తించే విధంగా, రాజకీయనాయకులైన మనందరం తప్పకుండా ఆ ప్రికాషన్ తీసుకుని, ఒక శాస్త్రీయ పద్ధతిలో జరిగేవిధంగా చూడాలని, ప్రతీ జిల్లాకున్న సహజవనరుల ఆధారంగా గాని, మానవ వనరుల ఆధారంగా గాని అభివృద్ధి చెందాలని, ఇవాళ ప్రాంతీయతత్వంతో... ప్రస్తుతం చూస్తున్నాం, ఈ రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రాయలసీమ బంద్ అని, ఉత్తరాంధ్రాలో హైకోర్టు కావాలని మళ్లీ ఉద్యమాలు చేపట్టడం జరుగుతుంది. ఇవన్నీ ఆర్థిక ప్రగతికి ప్రతిబంధకాలని మీద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ఒకసారి మెరిట్స్, డీ మెరిట్స్‌ను ఒక పోజిటివ్ కన్‌స్ట్రక్టివ్ మేనర్‌లో ఆలోచించి మనం అనుకున్న రాజధానిని నిర్మాణం చేసుకుని, గత 10 సంవత్సరాలుగా నష్టపోయిన దానిని వీలైనంత త్వరితగతిన రికవరీ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి మరొక్కసారి తెలియజేస్తున్నాను.

ప్రతీ జిల్లాను క్షుణ్ణంగా పరిశీలించి, ఏ జిల్లాకు ఏం కావాలో చూసి, డీసెంట్రలైజ్డ్ అభివృద్ధి ఈసారి మన రాష్ట్రంలో తప్పకుండా జరుగుతుందని ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ, నాకు ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

(సభ్యులు శ్రీ ఆకుల సత్యన్నారాయణగారు మాట్లాడుతుండగా ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిగారు బయటి నుంచి సభలోకి రావడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, రెస్ట్ రూమ్‌కి వెళ్లినా రాజకీయమే. ఎంత దారుణమైన పరిస్థితిలో ఈ రాష్ట్ర అసెంబ్లీ జరుగుతుందంటే, Un Democratic గా, చర్చే లేకుండా ప్రకటన చేస్తారు, ప్రకటన తర్వాత చర్చించుకోండి అని అంటారు. Un Democratic గా చేస్తారు. ప్రతీదీ రాజకీయమే. రాజకీయాలు ఏ స్థాయికి దిగజారాయి అంటే, దాదాపుగా రెండున్నర గంటలు గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడారు అనుకొంటున్నాను. విన్నాం. వినిన తరువాత చివరకు రెస్ట్ రూమ్‌కి వెళ్లినా కూడా, మళ్లీ బండ వేయడమే. ఏ స్థాయికి దిగజారిపోతున్నారనేది ఒక్కసారి మిమ్మల్ని మీరు.. మీ మనస్సాక్షికి అడగండి.

మిస్టర్ స్పీకర్: రామకృష్ణుడు గారు.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి): అధ్యక్షా, నేను అడిగిన దానికి స్పందించి, ప్రతిపక్షనాయకుడు మళ్లీ సభ లోపలికి వచ్చారు చాలా సంతోషం.. ఎక్కడివరకు వెళ్లారో తెలియదు గాని, నిజంగా రెస్ట్ రూమ్‌కి వెళ్లినట్లయితే, ఐదు, ఆరు మందిని కూడబెట్టుకుని రెస్ట్ రూమ్‌కి ఎందుకు వెళ్తారు? ప్రతిపక్షనాయకుడు, గౌరవ సభాపతికి నమస్కరించి సభలో నుంచి బయటికి వెళ్లారు, మేం వెళ్లిపోయారనుకున్నాం. ఏది ఏమైనా స్పందించి మళ్లీ వెనక్కి వచ్చారు, చాలా సంతోషం.

మిస్టర్ స్పీకర్: సుజయ్ కృష్ణ రంగారావు గారు.

శ్రీ వెంకట సుజయ్ కృష్ణ రంగారావు రావు (బొబ్బిలి): అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర రాజధానిపై గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటన చేయడం జరిగింది. ఆ ప్రకటనతోపాటు రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా చెప్పడం జరిగింది. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులు, మంత్రులు, ఇతర సభ్యులు మాకు రాజధానిని నిర్ణయించడంలో పూర్తి అధికారం ఉందని అనేకసార్లు గుర్తు చేయడం జరిగింది. అధికార పార్టీని ప్రజలు ఎన్నుకున్నారు కాబట్టి, ఆ హక్కు వాళ్లకు సంపూర్ణంగా ఉందనే విషయంలో

మాకు ఏమాత్రం అనుమానం లేదు. అయితే, ఈసారి ఎన్నికలు రాష్ట్ర విభజన తర్వాత జరిగాయి. రాష్ట్ర విభజన తర్వాత కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితులలోనే రాష్ట్ర ప్రజల మనోభావాల్ని పూర్తిగా దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం వాళ్లకున్న హక్కులను వినియోగించుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్ర ప్రాంత ప్రజలు ఎంత మనస్థాపానికి గురయ్యారో మనందరికీ తెలిసిన విషయమే. మరి అంత మనస్తాపానికి గురి చెందిన తర్వాత, నవ్యాంధ్రప్రదేశ్‌ను ఈరోజు అభివృద్ధి చేసుకొనేందుకు, రాజధానిని నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ నిర్ణయాలలో ప్రతీ ఒక్కరూ కూడా భాగస్వామ్యం అయితే బాగుంటుంది. మా అభిప్రాయం కూడా తెలుసుకుంటే బాగుంటుందనే అభిప్రాయంతో ప్రతీ ఒక్కరూ ఉన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని, వారి మనోభావాలకు తగినట్లుగా ప్రతి ఒక్కరినీ సంప్రదించి... అనేక రాజకీయ పార్టీలున్నాయి. ప్రజలు ఆ రాజకీయ పార్టీలకు కొంత శాతం ఓట్లు వేశారు. వాళ్ల అభిప్రాయాలు కూడా తెలుసుకుని, అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలలోని... ఎలాగూ మీరు ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీలో అన్ని రంగాలకు చెందినవారిని కూడా సభ్యులుగా చేరిస్తే వాళ్ల అభిప్రాయాలు కూడా తెలుస్తాయి. ఆ విధంగా ప్రభుత్వం అందర్నీ సంప్రదించి, మరీ ముఖ్యంగా శాసనసభలో కూడా అందరి అభిప్రాయాలను తెలుసుకుని, ఆ తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం ప్రకటించి ఉంటే బాగుండేది అన్న అభిప్రాయం మాత్రం మాకందరికీ, అదేవిధంగా బయటి ప్రజలకు కూడా ఉంది.

ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ముందునుంచీ కూడా, ప్రాంతం ఏదైనా అవ్వనీయండి, ఖచ్చితంగా ప్రభుత్వ భూములు ఎక్కువ ఉండేచోట ఈ రాజధాని నిర్మాణం జరిగితే, సామాన్యులకు ఉపయోగపడేవిధంగా ఉంటుందని భావించడం జరిగింది. ఎందుకంటే, మన భారతదేశంలోని ఏవైతే పట్టణాలు ప్రస్తుతం ఉన్నాయో, పట్టణాలన్నిటికీ కూడా ముఖ్యమైన లోపం ప్లానింగ్ లేకపోవడమే. ప్లానింగ్ లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆ ప్లానింగ్ సరిగా లేకపోవటం వలన, అభివృద్ధికి తగినట్లుగా మౌలిక సదుపాయాలు కల్పించటంలో అనేక ఇబ్బందులు వస్తున్నాయి. దానివలన ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితిని మనం చూస్తున్నాం. ఇప్పుడు మనం కొత్త రాజధానిని నిర్మించుకుంటున్నాం కాబట్టి, ఇదొక మంచి అవకాశం. గతంలో చేసిన తప్పులను మళ్లీ చేయకుండా, మంచి ప్రణాళికతో, కనీసం 200 సంవత్సరాల వరకు మనకు ఏ ఇబ్బంది లేకుండా రాజధానిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకునే అవకాశం మనకుంది.

మరి ఈరోజు ఎక్కడైతే రాజధానికి స్థలం నిర్ణయించడం జరిగిందో, అక్కడ ప్రభుత్వ భూములు ఎక్కువగా లేకపోవటం వలన మాకు కొన్ని అనుమానాలున్నాయి. వాటిమీద ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఒక ప్రణాళికతో 200 సంవత్సరాలకు ప్లాన్ చేసినప్పుడు.. 4 Lane, 6 Lane, 8 Lane, 10 Lane, Metro Rail, Greenery

వేసుకోవచ్చునని గౌరవ ముఖ్యమంత్రిగారే చెప్పారు. ఇంత విశాలంగా మనం రోడ్లు, మెట్రో రైలును నిర్మించుకోవాలంటే వాటికి తగిన స్థలం ఉందా? ఆవిధంగా సౌకర్యాలు, సదుపాయాలు ఆశించవచ్చా? అని క్లారిఫికేషన్‌ను అడగదలచుకున్నాను.

అదేవిధంగా, సారవంతమైన భూములు మన రాష్ట్రంలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోనే ఉన్నాయని మనందరికీ తెలిసిందే. మరి రాజధాని ఏర్పాటువల్ల ఈ సారవంతమైన భూములును మనం ఎంత కోల్పోవడం జరగుతుందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

...

రాజధాని ప్రకటించిన ప్రాంతంలో ఇప్పటికే భూముల ధరలు తారాస్థాయికి చేరుకున్నాయి. మన ఆంధ్రులు అనేకమంది హైదరాబాద్ నుండి మన నూతన రాజధానికి వచ్చి జీవిద్దామనుకుంటున్నారు. వాళ్ళకి అక్కడ భూములు కొనుక్కోవడానికి గాని, కనీసం అద్దెకుండడానికి గానీ పరిస్థితి అందుబాటులో ఉంటుందా అని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

నూతన రాజధానిని అభివృద్ధి పరచడానికి నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడవలసి ఉంది. గతంలో కొత్తరాష్ట్రాలు ఏర్పడినప్పుడు, అక్కడ అభివృద్ధికై చట్టంలో పొందుపరచినవిధంగా ఆ రాష్ట్రాలకు కనీసం 20 శాతం కూడా నిధులు మంజూరు చేసిన పరిస్థితి లేదు. కాబట్టి, ఆవిషయమై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ప్రభుత్వ భూములు ఎక్కువగా లేని ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక చేసినందున, రాజధాని అభివృద్ధి నిధుల విషయమై కేంద్ర ప్రభుత్వం ఎంతవరకు మాట ఇచ్చిందో కూడా తెలియపరచవలసిందిగా కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని జిల్లాలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రకటించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముందుగా రాయలసీమ, ఉత్తరాంధ్రల్లో వెనకబడిన ప్రాంతాలకు ప్రకటించిన స్పెషల్ డెవలప్‌మెంట్ ప్యాకేజి ఎంత త్వరగా మనకి వచ్చే అవకాశముంటుంది? అది ఎంత మేరకు వస్తుంది? దానివల్ల ఏయే అవసరాలు తీరుతాయి? అనే విషయాలపై కొంత స్పష్టత ఇస్తే బాగుంటుంది.

అలాగే, ప్రస్తుతం 5 సంవత్సరాలుగా ఉన్న స్పెషల్ కేటగిరి స్టేటస్‌ను 10 సంవత్సరాలుగా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అంటున్నారు. వస్తే మరీ మంచిది. కానీ, ఎంత తొందరగా ఈ కమిట్‌మెంట్ తీసుకుంటే అంతమంచిది. ఈమధ్య మన ప్రక్క రాష్ట్రమైన తమిళనాడు రాష్ట్రం, ఈ స్పెషల్ కేటగిరి స్టేటస్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇవ్వడంపై అభ్యంతరాలు

తెలుపడం జరిగింది. కాబట్టి, ఇతర రాష్ట్రాలు ఆటంకాలు పెట్టడానికి ముందే, 10 సంవత్సరాల స్పెషల్ కేటగిరి స్టేటస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చే విధంగా కృషి చేయాలి.

అదేవిధంగా, ఉత్తరాంధ్రకు సంభంధించి విశాఖపట్నంలో ఒక ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఇస్తామన్నారు. విశాఖపట్నంలో ప్రస్తుతం ఒక ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఉంది. (ఈ సందర్భంలో విశాఖపట్నంలో ఉన్నది ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కాదు అని కొందరు అధికారపక్ష సభ్యులు అన్నారు.) అంటే విశాఖపట్నంలో మరొక చోట ఈ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేస్తారా? లేదా ఉన్నదానినే అభివృద్ధి చేస్తారా? అదేవిధంగా, విజయనగరంలో ఒక గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఇస్తామన్నారు. విజయనగరంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును ఏవిధంగా ఉపయోగించదలచారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

విశాఖపట్నాన్ని ఒక మెగా ఐ.టి.హబ్ వలె తీర్చిదిద్దుతామని చెప్పారు. దానికి తగినట్లుగా బడ్జెట్‌లో కేటాయింపులు జరగలేదు. అతితక్కువ మొత్తాన్ని ఐ.టి. రంగానికి కేటాయించారు. కాబట్టి, ఉత్తరాంధ్ర ప్రజలకి నమ్మకం కలిగేవిధంగా, ఈ ఐ.టి. రంగానికి కేటాయింపులు చేయాలి.

అదేవిధంగా విశాఖపట్నం రైల్వేజోన్ గురించి, గత ఎన్నో సంవత్సరాలుగా కృషిచేయడం జరుగుతుంది. అది న్యాయబద్ధమైన డిమాండ్. ఇటీవల ప్రకటించిన రైల్వే బడ్జెట్‌లోనే దీనిగురించి కూడా ప్రస్తావించి ఉంటే బాగుండేది. అలా ప్రకటించలేదు కాబట్టి, ఎంత త్వరగా విశాఖపట్నంలో రైల్వేజోన్ ఏర్పడుతుందో స్పష్టతనీయ వలసిందిగా కోరుతున్నాను.

భవిష్యత్తులో భావితరాలు కూడా గర్వించేవిధంగా, రాజధాని విషయమై ఈరోజు తీసుకున్న నిర్ణయం మంచి నిర్ణయమని భావించే విధంగా, అందరు ప్రజలకు కొత్త రాజధాని అందుబాటులో ఉండేవిధంగా మంచి నిర్ణయం తీసుకోవాలని, ఆవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మీద్వారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః జయనాగేశ్వర రెడ్డి గారు.

డా. బి.జయనాగేశ్వర రెడ్డి(ఎమ్మిగనూరు)ః అధ్యక్షా. ఎన్నడూ చూడనటువంటి రూ.16000కోట్ల లోటు బడ్జెట్‌తో, రాష్ట్రం విడిపోయినప్పుడు, రాజధాని గురించి ఎంతో ముందుచూపుతో ఆలోచించి, ప్రజల సంక్షేమం, ప్రజా శ్రేయస్సు కొరకే పాటుపడేవిధంగా, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటూ, ప్రతీ జిల్లాను ఒక రాజధాని మాదిరిగా చేయతలపెట్టిన మా నాయకుడు, నారా చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంతకుమునుపు గౌరవ ప్రతిపక్షశాసన సభ్యులు మాట్లాడుతూ, ఏదో రహస్య అజెండా ఉందని అన్నారు. అవి మాపార్టీగానీ, మాకు గానీ తెలియనటువంటి పదాలు.

ఆ పదాల పేటెంట్ వారికి చెందినటువంటివే గానీ, మాకైతే తెలీదు. ఈరోజు తెలుగుదేశం పార్టీకి, నారా చంద్రబాబునాయుడు గారికి రహస్య అజెండా ఏదైనా ఉందంటే, అది రైతుల సంక్షేమం, ప్రజల సంక్షేమం మాత్రమే. ఈరోజు పేదరిక నిర్మూలన కొరకు ప్రత్యేకంగా 7 Missions, 5 Grids, 4 campaigning modes తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళి, బ్రంహ్మాండంగా అభివృద్ధి చేసి, మన రాజధానిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామని చెప్పిన సందర్భంలో, ఇన్ని కష్టాలున్నటువంటి ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీకీ, ముఖ్యమంత్రి గారికి ప్రతిపక్ష శాసనసభ్యులైన మీరందరూ సహకరించాలి.

గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, తమకు కూడా తమ ప్రాంతంలోనే రాజధాని ఉంటే బాగుండునని అనిపిస్తుందనీ, ప్రతీ ఒక్కరికీ తమ ప్రాంతంలో రాజధాని ఉంటే బాగుంటుందని అనిపిస్తుందనీ, కానీ రాజధాని అనేది రాష్ట్రంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండేవిధంగా ఉండాలనీ, ఆ విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. కానీ, ఇంతకు ముందు గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ అక్కడేదో ఖనిజాలున్నాయి, అక్కడ రాజధాని కట్టడానికి కుదరదు అని చెప్పారు. మరి ఎక్కడ ఖనిజాలున్నాయో, ఎక్కడ భూగర్భ జలాలున్నాయో, ఎక్కడ వనరులున్నాయో, మాకంటే మీకే బాగా తెలిసినప్పుడు, రాజధాని ఎక్కడ కట్టాలో కూడా మీరే చెబితే సరిపోతుంది. ఈరోజు చంద్రబాబునాయుడు గారు అన్ని కోణాల్లో ఆలోచించిన తరువాత, పేదరిక నిర్మూలనను ఒక స్పెషల్ అజెండాగా పెట్టుకొని, రాష్ట్రంలో సరైన అనుకూల వాతావరణంలో రాజధాని ఉండేవిధంగా నిర్ణయించినందుకు, ప్రతి జిల్లాను కూడా ఒక రాజధానిలా భావించేవిధంగా ఆలోచన చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఆనంద రావు గారు.

శ్రీ ఎ. ఆనందరావు (అమలాపురం) ః అధ్యక్షా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు తమకూ, ఈ 14వ శాసనసభకు రావడానికి సహకరించినందుకు శ్రీ చంద్రబాబునాయుడు గారికీ, ఈ సభకీ నమస్కారములు తెలియజేసుకుంటూ, ఈరోజు ఒక చారిత్రాత్మకమైన రోజు. లోకరక్షణ అంటే కుబేరుడికి, కూలీవాడికి కూడా, తెల్లరేషన్‌కార్డు యిచ్చి రూపాయి బియ్యం ఇవ్వడంకాదు. పేదవాడికి సంక్షేమ ఫలాలు అందజేయాలి. మనది సంక్షేమ రాజ్యం. రాజ్యాంగం కూడా అదే చెప్తోంది. అటువంటి ఈ తరుణంలో, ప్రపంచంలో మరో మేటి నగరానికి నాంది పలుకుతూ, ఒక గొప్ప ప్రదేశాన్ని రాజధానిగా ఎంపిక చేస్తూ, భవిష్యత్ తరాలకు భద్రత కల్పిస్తూ, సుందర రాజధాని నిర్మాణానికి నాంది పలుకుతూ, ప్రజలందరి కోరిక నెరవేరుస్తూ, గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి సభాముఖంగా ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

…

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి): అధ్యక్షా, చర్చ జరిగిన తరువాత ప్రకటన చేస్తే బాగుంటుందని మా గోడు ఎంత వెలిబుచ్చుకున్న, గొంతు ఎంత చించుకున్నా ఈ రోజు ఎజెండా ప్రకారం రాజధాని విషయం ప్రకటనను చదివేశారు. కాని ప్రాంత ప్రయోజనాలు ముఖ్యం. అన్ని ప్రాంతాలలో ఎటువంటి సమస్యలు రాకూడదు. అధికారపక్షంతో కలిసి ఉండాలనే ఉద్దేశంతో ఏ మాట మాట్లాడకుండా ప్రకటనను స్వాగతించిన మా నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారిని ముందుగా అభినందిస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

లీడర్‌కు ఒక సానుకూల ధృక్పదం ఉండాలి. అధికారపక్షం వారికి కూడా పాజిటివ్ యాటిట్యూడ్ ఉండాలి.

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఎంత ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నా రాజధాని ప్రకటనను స్వాగతించాం. హైదరాబాదును నేనే నిర్మించాను, నా వల్ల మిగులు బడ్జెట్ వచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు అంటుంటారు. ఈ శాసనసభా భవనం, గోల్కొండ కోట, చార్మినార్, ఫలక్‌నామా ప్యాలెస్ ఇవన్నీ శ్రీ చంద్రబాబు నాయుడు గారు నిర్మించి ఉంటారేమో మాకు తెలియదు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

నేను పాజిటివ్ మైండ్‌తో చెబుతున్నాను. వేరే ఉద్దేశంతో మాట్లాడడం లేదు. పేపర్‌ను చదివి ఇవన్నీ ఇచ్చేశానన్నప్పుడు సంతోషంగానే ఉంటుంది. కాని గత చరిత్ర కూడా చూడాలి. గతంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు. . . .

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

కాస్తా ఓపికగా వినండి, సభకు కొత్త వ్యక్తిగా మాట్లాడుతున్నాను. దయచేసి వినండి.

శ్రీ నారా చంద్రబాబు నాయడు గారు ఎన్నికల ముందు హంద్రి-నీవా ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేస్తారు. అదే విధంగా వెలుగోడు, దేవాదూల ప్రాజెక్టు, తోటపల్లి ప్రాజెక్టు శంఖుస్థాపనలు చేస్తారు. ఆ ప్రాజెక్టుల స్థాపనలో తన పేరు ఉండాలని తాపత్రేయపడుతుంటారు. వాటికి నిధులు కేటాయించాలని, ప్రాజెక్టులు పూర్తి చేయాలనే ఆలోచన చేయరు. నరమానవుడు నివసించని ఒక ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మించాలని, బోర్డుపై

తన పేరు వేయించుకోవాలని తాపీ మేస్త్రీని, ఫోటోగ్రాఫర్‌ను హెలికాప్టర్‌లో తీసుకొని వెళ్ళిన రోజులున్నాయి.

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఇటువంటి విషయాలు గతంలో జరిగాయి కనుక మా భయాందోళనలు ఏమంటే . .

(ఈ సందర్భంలో శ్రీ బుచ్చయ్య చౌదరి తను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

మీరు పెద్దవారు, దయచేసి వినండి. ముఖ్యమంత్రి గారు రాజధాని విషయానికి సంబంధించిన అంశాలు చదివారు. వీటిని పూర్తి చేసే అవకాశముందా, లేదా అని అనుమానాలు మాకున్నాయి. కేవలం శంఖుస్థాపనలకు, మాటలకు పరిమితమైన వ్యక్తి, ఇంత పెద్ద బాధ్యతలు నెరవేరిస్తే సంతోషిస్తాం. ఎందుకంటే మా నాయకుడు చూపించిని ఔదార్యం, పాజిటివ్‌నెస్ మాకు స్ఫూర్తి అధ్యక్షా. కాని సభా నాయకుడి గత చరిత్ర చూస్తే చాలా బాధ వేస్తుంది. ఆయన హయాంలో శంఖుస్థాపన చేసిన ఏ ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదు పూర్తి చేయలేదు. హంద్రి-నీవా ప్రాజెక్టు పూర్తి అవుతుందంటే దానికి కారణం శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారే. అలాగే వెలుగొండ ప్రాజెక్ట్, తోటపల్లి ప్రాజెక్ట్, హైదరాబాదులో ఔటర్ రింగ్ రోడ్, గ్రీన్‌ఫీల్డ్ ఏయిర్‌పోర్టు పూర్తి చేసింది శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారే. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు వేరే వారి స్కైపాలసీ మార్చి ఇక్కడికి ఫ్లైయిట్స్ తీసుకొని వచ్చానని చెపుతారు. బ్రిటీష్ ఎయిర్‌వేస్ వారి లాభాల కోసం ఇక్కడకు వస్తే అవి కూడా నేను తీసుకొని వచ్చానని అంటారు. హెచ్1బి వీసా ఉద్యోగాలు చేస్తున్నారంటే దానికి నేను కారకున్ని అని శ్రీ చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. హెచ్1బి లో నేను 7 సంవత్సరాలు ఉద్యోగం చేశాను.

MR.SPEAKER: Srikanth Reddy garu confine yourself to the allegation.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి): అధ్యక్షా, ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ముఖ్యమంత్రి గత చరిత్ర ఏ రకంగా ఉందో భవిష్యత్తులో ఎలా ఉంటారోనని ప్రజలకు నమ్మకం కలగడం లేదు. కొన్ని విషయాలు తెలుసుకోకుండా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. 1956వ సంవత్సరంలో శ్రీ సంజీవ గారి ఇంట్లో సమావేశం జరిగిందన్నారు. దానికి అంగీకరిస్తాం. కాని చర్చ, ఓటింగ్ జరగలేదని అన్నారు. 1956వ సంవత్సరంలోని వార్తాపత్రికను గమనిస్తే, ఓటింగ్‌లో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో స్పష్టంగా తెలుస్తుంది. ఇవన్నీ తెలుసుకొని మాట్లాడాలి. సభను తప్పుదోవ పట్టించి, నేను చెప్పేదే వినాలనే ధోరణితో ఉంంటారు.

రాజధాని విషయంలో మేము ఏ విధమైన అభ్యంతరాలు తెలియచేయలేదు. శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టులో పదవ పేజీ చూస్తే టౌన్ ప్లానింగ్ రిపోర్టుకు సంబంధించి వినుకొండ, మార్టూరు, దొనకొండపై వివరాలు అడిగినపుడు ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఆ వివరాలు ఇవ్వద్దని చెప్పారు. ఏకపక్షంగా ఎందుకు నిర్ణయాలు తీసుకున్నారని ప్రశ్నిస్తున్నాం. సభ జరుగుతున్నప్పుడు సభా సంప్రదాయాలు పాటించాలి. అందరి అభిప్రాయాలు తీసుకోవాలి. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

సభ నుంచి ప్రతిపక్ష నాయకుడు బయటికి వెళితే విమర్శలు చేశారు. ఆనాడు రాష్ట్ర విభజనకు సంబంధించిన అంశాలు సభలో చర్చిస్తుంటే శ్రీ నారా చంద్రబాబు నాయుడు సభ లేకుండా బయటికి వెళ్ళారు. (బెల్) గత విషయాలు గుర్తు చేస్తున్నాను అధ్యక్షా. బీఏసీ మీటింగులకు రారు. విమర్శలు చేసే ముందు ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి.

రాయలసీమలో హంద్రి-నీవా ప్రాజెక్టును ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామని మంత్రి గారు చెప్పారు. దానికి నీరు ఎలా కేటాయించబోతున్నారు? రెండవ ఫేజ్ చివరి దాకా చేయగలుగుతారా అన్న దానిపై స్పష్టత లేదు. ఎందుకంటే జైసల్మేర్ తరువాత వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతం అనంతపురం. కదిరి, రాయచోటి, పుంగనూరు, గుంతకల్, గుత్తి, పెనుకొండ, ధర్మవరం దాదాపు ఎడారిగా మారిన ప్రాంతాలు. దానిపై స్పష్టంగా ఒక నివేదిక తయారు చేసి ఏ రకంగా నీరు ఇవ్వబోతున్నారో తెలపాలి.

రాయలసీమ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగింటిపోతున్నాయి. ప్రాజెక్టులపై దృష్టి పెట్టి, భూగర్భ జలాలను ఏ విధంగా పెంచుతారో స్పష్టత ఇవ్వాలి. ఈ సమస్యలపై దృష్టి పెట్టకుండా, స్మార్ట్ సిటీలు, పోర్టులు, ఎయిర్‌పోర్టులని సంతోషపెట్టడానికి ప్రయత్నం చేస్తే సరిపోదు. ప్రతి సాధారణ మానవుడు సంతోషంగా ఉండే విధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి.

గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు లేవు. శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ప్రతి గ్రామీణ ప్రాంతానికి తారు రోడ్డు వేయించారు. (అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు) రైతులకు రుణమాఫీ ఎంత వరకు చేశారో. . . . . (మైక్ కట్ చేయబడింది)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారికి ఇంకా మాట్లాడడానికి అవకాశమివ్వాలని సభాపతిని కోరసాగారు)

(ఈ సందర్భంలో శ్రీ కళా వెంకటరావు తను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Yes, Kala Venkata Rao garu.

శ్రీ కె. కళా వెంకటరావు (ఎచ్చెర్ల)ః అధ్యక్షా, రాజధాని నిర్ణయం గురించి చాలా క్షుణ్ణంగా అన్ని విషయాలు ముఖ్యమంత్రి గారు సభలో వివరించారు. రాజధానిపై చర్చ జరుగుతుంటే పద్ధతి లేకుండా కొందరు సభ్యులు మాట్లాడుతున్నారు. తోటపల్లి ప్రాజెక్టును శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు తీసుకొచ్చారంటున్నారు. గౌరవసభ్యులు శ్రీ శ్రీకాంత్ రెడ్డి గారు ఏడు సంవత్సరాలు ఎక్కడో పని చేసి వచ్చానని అంటున్నారు. అసలు తోటపల్లి ప్రాజెక్టు ఎక్కడుందో, ఏ జిల్లాలో ఉందో వారికి తెలుసా? వివరాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అయితే అయ్యింది కాని ఏ ప్రాజెక్టు పూర్తి చేశారో ప్రతిపక్ష సభ్యులను చెప్పమనండి. కాంగ్రెస్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేసామని చెప్పమనండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

లక్ష కోట్ల రూపాయలతో ఏ యజ్ఞం చేశారు. జలయజ్ఞమా? ధనయజ్ఞమా? రాష్ట్రానికి, ప్రజలకు మంచి రాబడి వచ్చే సమయంలో అధికారంలోకి వచ్చి ఎవరు బాగుపడ్డారు? ప్రజలకు ఏమి వచ్చింది? ఆ డబ్బు దేనికి ఉపయోగపడింది? రహస్య ఏజెండాతో సొంత పార్టీలు పెట్టుకొని వచ్చిన వారిని ప్రజలు గమనిస్తున్నారు. కొత్తగా ఏర్పడబోయే రాజధానికి ఎన్టీఆర్ పేరు పెట్టాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి కోరుతున్నాను.

...

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు(విశాఖపట్నం నార్త్)ః అధ్యక్షా, ఈ రోజు సభ సజావుగా సాగటానికి సహకరించిన ప్రతిపక్ష నాయకులు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారిని అభినందిస్తున్నాను. కొంతమందికే తెలుస్తాయి వాస్తవాలు. ఇంతకుముందు సభ్యులు చెప్పారు. ఏడు సంవత్సరాల నుంచి సంసారం చేయలేదట. సంసారం చేయలేదంటే ఎంత మంది జన్మించారో రికార్డ్స్ చూస్తే వాస్తవం తెలుస్తుంది. కాబట్టి వాస్తవాలు కొన్నే బయటపెట్టాలి తప్ప అన్నీ బయట పెట్టకూడదు. ఈ రోజు మేము ఈ రాష్ట్ర కేపిటల్ నిర్ణయాన్ని తప్పనిసరిగా స్వాగతిస్తున్నాము. కాని డీసెంట్రలైజేషన్ ఆఫ్ డెవలప్‌మెంట్ అనేది మా ప్రభుత్వ విధి విధానం. ఈ విషయంలో చంద్రబాబునాయుడుగారు కూడా అదే విధానం అవలంబించినందుకు ధన్యవాదాలు. కేపిటల్ అనేది అడ్మినిస్ట్రేటివ్ రిక్వైర్‌మెంట్స్‌కే పరిమితం కావాలి కాని వేల వేల ఎకరాలన్న దానికి మా పార్టీ అంత సుముఖం కాదు. డిఫరెంట్ ఆఫీసులు అంటే ముఖ్యంగా కమీషనరేట్స్, డైరెక్టరేట్స్ లాంటి హెచ్ఓడీస్‌కు సంబంధించిన ఆఫీసులు అన్ని జిల్లాలో వుండాలనేది మా భావన.

ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారు డిజిటల్ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దే క్రమంలో డిఫరెంట్ హెచ్ఓడీఆఫీసులు తదితర ఆఫీసులుగాను, మన ప్రియతమ ప్రధాన మంత్రి గారుఏదైతే మన దేశాన్ని డిజిటల్ ఇండియాగా చేద్దామనుకున్నారో, అదే పద్ధతిలో మన రాష్ట్రాన్ని కూడా గౌర వ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారు కూడా డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌ను చేస్తే బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుంది. అందుకు గాను ఆఫీసులన్నీ డిఫరెంట్ ప్లేసెస్‌లో వుండాల్సిన అవసరమున్నది. అదే విధంగా రాజధాని నిర్మాణ ప్రక్రియలో గవర్నమెంటు ల్యాండును మాగ్జిమమ్ గాను ప్రైవేట్ ల్యాండును మినిమమ్ గాను యుటిలైజేషన్ చేయాల్సిన అవసరమున్నది. ఏదైతే ఎక్స్‌ట్రా ల్యాండ్ వుందో దానిని కమర్షియల్ జోన్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్ వంటి డిఫరెంట్ జోన్ల కింద చేస్తే దానిని ప్రైవేటు వాళ్లు చూసుకుంటారనేది నా భావన. సెంట్రల్ అసిస్టెన్స్ అనేది కూడా ఒన్లీ గవర్నమెంటు బిల్డింగ్స్, అడ్మినిస్ట్రేషన్ రిక్వైర్‌మెంట్స్‌కు మాత్రమే వుంటుందని చట్టంలో వుంది. అలాంటి వాటికి సంబంధించి మనకు ఫండింగ్ ఎంత వస్తుందన్న యాంగిల్‌లో కూడా మనం చూసుకోవలసిన బాధ్యత కూడా మనకుంది.

తరువాత బ్రాడ్‌బ్యాండ్ కరెంటు, గ్యాస్, రోడ్లు ఇవన్నీ కూడా పేదరికం లేని సమాజం గురించి, రైతుల రుణ మాఫీ గురించి చాలా దృఢ సంకల్పంతో మన ఆనరబుల్ సిఎమ్ ఉన్నారు. నిజంగా మనస్ఫూర్తిగా నేను వారిని అభినందిస్తున్నాను. తప్పనిసరిగా వారికి భారతీయ జనతా పార్టీ తరఫు నుంచి వారికి సంపూర్ణ సహకారం లభిస్తుంది. ఇక విశాఖపట్నంలో వున్నాను కాబట్టి విశాఖపట్నం సుందర నగరమనేది ఇప్పుడు కాదు ఎప్పట్నుంచో వున్న వాస్తవం. ఎవరైనాసరే ఒక్కసారి విశాఖపట్నం వస్తే దానితో ప్రేమలో పడిపోతారు. అందుకే విశాఖపట్నం వదిలి ఇక్కడికి రావాలంటే మాకు చాలా ఇబ్బందిగా వుంటుంది. అంత అద్భుతమైన, సుందరమైన ప్రదేశం. మేమే కాదు. సిఎమ్ గారు కూడా విశాఖపట్నం మీద ప్రేమలో పడ్డారు. కాని ఆ ప్రేమను వాస్తవ రూపంలో చూపలేదని చిన్న బాధ వుంది మాలో. దానికి కారణం కూడా నేను చెబుతాను. కేపిటల్ పరుగులో మా విశాఖపట్నం రెండవ ప్లేస్‌లో వుంది. దానిపై మాకు కొంత నిరుత్సాహంగా వుంది. అయినప్పటికీ స్టేట్ మొత్తం చూడాలి కాబట్టి తప్పనిసరిగా కేపిటల్‌గా విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాన్ని మేము స్వాగతిస్తున్నాము. గ్రేడింగ్‌పరంగా చూసినా విజయవాడ చుట్టుపక్కల ప్రాంతానికి 7.2 వస్తే వైజాగ్‌కు 4.67 మాత్రమే వచ్చింది. అక్కడ కూడా సెకండ్ ప్లేస్‌లో వుంది. మాకు ఇచ్చిన ఫెసిలిటీస్ చూస్తే కొంచెం ఇబ్బందికరంగా వుంది. అదేంటంటే విశాఖపట్నంలో ఐఐటి కావాలనే డిమాండు వుంటే మాకు ఐఐఎమ్ ఇవ్వడం జరిగింది. నేను వేరే ఉద్దేశంతో మాట్లాడడం లేదు అధ్యక్షా. మా గౌరవ మంత్రి గారేమో ఐఐఎమ్ మీకు చాలా మంచిదని చెప్పారు. ఐఐఎమ్ మంచిదైతే దానిని వేరే చోట పెట్టి మాకు ఐఐటి ఇవ్వమని గౌరవ మంత్రి గారిని నేను కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారిని కూడా నేను మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నాను. ఎందుకంటే అందుకు చాలా రీజన్స్ వున్నాయి. ఐఐటి వస్తే అక్కడున్న నాలుగు జిల్లాలకు చాలా ఉపయోగకరంగా వుంటుందని మా అభ్యర్థనను మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.(బెల్)

అధ్యక్షా రెండు నిమిషాలివ్వాలి. మీరు మా వైపే చూడడం లేదు. ఎందుకంటే నేను అటువైపున్నానని చిన్న చూపు చూస్తున్నారు. ఐఐటి విశాఖపట్నంలో ఎందుకు రావాలనేదాని గురించి నేను చెబుతాను. Already an IIT is existing in Chennai. So it is definitely better to have one more IIT in this particular area and as you know Visakhapatnam is one of the most beautiful places and the most peaceful places and this is the biggest and the largest city in the new State with highest population and with excellent global connectivity and cosmopolitan culture. IIT buildings should be set up where you can attract good faculty and Vizag stands No.1 in this regard. Visakhapatnam has a huge industrial base like Visakhapatnam Steel Plant, HPCL, Ports, Shipyard, Dockyard, NTPC and ready made talent pool which is required for these organizations. అందువల్ల ఐఐటి అక్కడుండాలి.

తరువాత శివరామ కృష్ణన్ కమిటీ రిపోర్టులోని కేపిటల్ మరియు ఫండింగ్ గురించి చూస్తే పిపిపి మోడ్‌లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ వుంది. The expected revenue from investments is about Rs.1 lakh crore. అది విశాఖపట్నం టు చెన్నై అధ్యక్షా. చైన్నైలో ఆల్‌రెడీ ఐఐటి వుంది. కాబట్టి ఇటువైపు విశాఖపట్నంలో ఐఐటి పెడితే బ్యాలన్స్ అవుతుంది. అది మీరు గుర్తుంచుకోవాలి. తరువాత ITIR and EMC (Electronic Manufacturing Clusters) are mostly expected in Visakhapatnam and Kakinada to bring a PPP investment of Rs.2 lakh crore plus PCPR investments. Keeping all these in view, Visakhapatnam is the right place for establishing an IIT. నేను వేరే ప్లేస్ మంచిది కాదని అనటం లేదు. మీరు మంచిదని చెబుతున్న ఐఐఎమ్‌ను వేరే చోట పెట్టి మాకు ఐఐటి ఇవ్వండి. కొంచెం అడ్జస్ట్‌మెంట్ చేసుకుంటే సరిపోతుంది. అంత స్టేట్‌మెంట్ చేసిన తరువాత చర్చలో మేం చేసిన మార్పులు చేర్పులకు నెసెసిటీ ఇవ్వాల్సిన అవసరముంది కాబట్టి అడ్జస్ట్‌మెంట్స్‌కు తావివ్వకపోతే ఇక చర్చకు ఉపయోగమేముంటుంది అధ్యక్షా? దయచేసి వాటికి అవకాశమివ్వాలి అధ్యక్షా... In order to attract such huge investments, the educational talent needs to be improved. Therefore, IIT should be set up in Visakhapatnam. Establishment of IIT in Visakhapatnam will show the commitment of the Government to this zone to provide thrust to PPP mode of investments.

ఇప్పుడే సిఎమ్ గారు శ్రీకాకుళం నుంచి ఈస్ట్ గోదావరి వరకు వారికి అమితమైన ప్రేమ వుందన్నారు. ఆ ప్రేమను వీటి మీద కూడా చూపాలి. మీరు కూడా కొంచెం పర్సనల్‌గా చెప్పాలి అధ్యక్షా. ఎందుకంటే మేమేదైనా చెప్పాలంటే మీ ద్వారానే కదా చెప్పాలి. అందువల్ల మీరు కూడా మా మీద కొంత శ్రద్ధ చూపాలి. ఎందుకంటే మేం సిఎమ్ గారి దగ్గరకెళ్లే పరిస్థితి కూడా లేదు. ఎందుకంటే మేం సిఎమ్ గారి దగ్గరకెళ్లాలంటే బయటే ఆపేస్తున్నారు. నిజం అధ్యక్షా, మమ్మల్ని ఎవరూ గుర్తించటంలేదు. అదే వెలగపూడి రామకృష్ణ గారినైతే మీసాలవీ బాగుంటాయి కాబట్టి వెంటనే పంపిస్తున్నారు. నన్నైతే పది నిషాలడిగితేనే కాని పంపించటం లేదు. నిజం అధ్యక్షా. ఇది కూడా ఒక లిఖితపూర్వకమైన కంప్లెయింట్ అనుకోండి.

అట్లాగే అధ్యక్షా, అక్కడ సెంట్రల్ గవర్నమెంటు ఆఫీసులు చాలా వున్నాయి. అది కూడా చాలా ఇంపార్టెంట్. ఐఐటి అనేది అక్కడే గనుక వుంటే సెంట్రల్ గవర్నమెంటు ఆఫీసులలో పని చేసే వాళ్ల పిల్లలకు అది చాలా ఉపయోగకరంగా వుంటుంది కాబట్టి అది చాలా ఇంపార్టెంట్.

...

IIT should be established in Visakhapatnam, as it is the eighth largest city in terms of GDP in India. దీనిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. టూరిజం కూడా ఇందులో మిస్ అయినది. తప్పనిసరిగా టూరిజం ప్రోత్సహించే విధంగా చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా ఫుడ్ పార్క్ అంటే అన్ని రకాల ఫుడ్ దొరకుతుందని అనుకున్నాను. మా విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో ఫుడ్ పార్క్ అంటే వేరుగా అర్థం చేసుకుంటారు కాబట్టి ఆ పేరును మార్చేందుకు సమీక్షించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఏది ఏమైనప్పటికీ స్థూలంగా చూస్తే we really appreciate the decisions taken by the Hon'ble Chief Minister. ఐఐటి గురించి కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాజధాని మీద ప్రకటనతోబాటు 13 జిల్లాల సమగ్రాభివృద్ధికి సంబంధించి అయిదు సంవత్సరాలలో చేపట్టబోయే ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికను సభ ముందుంచినందుకు వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఇంతకు ముందు కొంత మంది మిత్రులు మాట్లాడిన ఒక విషయం గురించి ప్రత్యేకంగా ఆలోచించాలి. తెలుగుదేశం పార్టీది, చంద్రబాబు నాయుడు గారిది అభివృద్ధి వారసత్వం. ఎందుకంటే ఇవాళ రాష్ట్ర విభజన జరిగిన నేపథ్యంలో రాష్ట్ర ప్రజానీకం తమ అభివృద్ధిని ఎవరు చేయగలరు, ఎవరు చేయలేరో చూసి తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయడు గారికి అధికారం ఇచ్చారని గుర్తుంచుకోవాలి. ఎందుకంటే చూసే కళ్లను బట్టి చూపు కనపడుతుంది. ఎందుకంటే వారు కొన్ని అంశాలు చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్డు గురించి గత శాసనసభలో చర్చ జరిగినపుడు మనం చూశాం. అయినవారి కోసం ఔటర్ రింగ్‌రోడ్డును అనకొండలా వంపులు తిప్పినవారిని సిబిఐ విచారణ కూడా చేసింది, బాధ్యులను గుర్తించింది.

అదే విధంగా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో సభలో జరిగిన ఒక సంఘటన నాకు బాగా గుర్తుంది. అప్పుడు రాజశేఖరరెడ్డి గారు ప్రధాన ప్రతిపక్ష నాయకులు. ఆ రోజు ఐ.టి. గురించి, కంప్యూటర్ల గురించి రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతూ కంప్యూటర్లు కూడు పెడతాయా అని అవహేళన చేసిన సందర్భం, హైటెక్ సిటీని వ్యతిరేకించిన సందర్భం ఉంది. తరవాత ఈ రాష్ట్రంలో అత్యధిక ఆదాయం ఐ.టి. నుంచి, ఐ.టి.ఆధారిత రంగం నుంచే వచ్చింది. హైటెక్ సిటీని ఏర్పాటుచేయడం, ఐ.టి.ని ప్రోత్సహించే విధానాలు తీసుకురావడం, ప్రత్యేకంగా సైబరాబాద్ సిటీని క్రియేట్ చేసిన ఘనత తెలుగుదేశం

ప్రభుత్వానిది, చంద్రబాబు నాయుడు గారిది. వారి వారసత్వం అది. మీకు మల్లే మాకు ఓబుళాపురం దోచుకున్న వారసత్వం లేదు, లక్షల ఎకరాలు దోచిపెట్టిన వారసత్వం లేదు, వేల ఎకరాలు తక్కువ ధరకే సెజ్‌ల పేరుతో భూములు ఇస్తే వాటిని బ్యాంకులలో తాకట్టు పెట్టి కోట్ల రూపాయలు అప్పులు తీసుకొని దోచుకొన్న వారసత్వం మాకు లేదు. మాది అభివృద్ధి వారసత్వమని తెలియజేస్తున్నాను. ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నాయి కానీ సమయం, సందర్భం కాదని మాట్లాడడం లేదు. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. నేను గౌరవ మిత్రులను కోరేదేమంటే ఇవాళ మన రాష్ట్ర విభజన జరిగిన తరవాత రాష్ట్రాభివృద్ధికి కలసికట్టుగా మనమందరం పనిచేయాల్సిన నేపథ్యమున్న పరిస్థితుల్లో కచ్చితంగా ఇవాళ రాష్ట్రాభివృద్ధికి కట్టుబడాల్సిన అవసరముంది. గౌరవ ముఖ్యమంత్రి గారు హైదరాబాద్‌లో ఏ విధంగా ప్రత్యేకమైన సైబరాబాద్ క్రియేట్ చేశారో అదే విధంగా విజయవాడ పరిసర ప్రాంతాలలో రాజధానిని నిర్మించాలని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆ రాజధానికి తెలుగు జాతి గర్వించదగిన నాయకుడు, తెలుగువారి గుండెల్లో ఎవరైనా అభిమాన నాయకుడు ఉన్నారా అని అడిగితే 75 నుంచి 80 శాతం స్వర్గీయ ఎన్టీ రామారావు గారే అని చెబుతారు. కాబట్టి మీరు సృష్టించే ప్రత్యేకమైన రాజధానికి ఆ మహానుభావుడి పేరు పెట్టాలని నా తరపున, తెలుగుదేశం పార్టీ తరపున, తెలుగుజాతి తరపున ముఖ్యమంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోన రఘుపతి (బాపట్ల)ః అధ్యక్షా, ధన్యవాదాలు. ముందుగా ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాజధాని విషయంలో తీసుకొన్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే గుంటూరు జిల్లాకు ఆయన ప్రకటించిన వాటిలో వ్యవసాయ విశ్వవిద్యాలయం గురించి ప్రత్యేకంగా మాట్లాడాలి. ఒక పక్క నిధులు లేని సమయంలో 16,000కోట్ల రూపాయల లోటుతో ఏర్పడిన కొత్త రాష్ట్రంలో బాపట్ల వ్యవసాయ కళాశాల అన్ని హంగులతో ఒక విశ్వవిద్యాలయానికి కావలసిన అనగా రీసెర్చ్, ట్రైనింగ్, ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్‌కు పూర్తి సదుపాయాలున్నందున బాపట్ల వ్యవసాయ కళాశాలను వ్యవసాయ విశ్వవిద్యాలయంగా చేయాలని కోరుతున్నాను. గుంటూరు జిల్లాకు ఇచ్చిన కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని అనంతపురం లేదా కర్నూలు జిల్లాలకు ఇవ్వాలని కోరుతున్నాను. వ్యవసాయ కళాశాలకు 550 ఎకరాల క్షేత్రం ఉంది. విజయవాడ చుట్టుపక్కల రాజధాని అంటున్నాం కాబట్టి మా గుంటూరు జిల్లాకు కూడా చాలావరకు భవిష్యత్తు బాగుంటుందని భావిస్తున్నాం. లాం ఫాంలో ఉన్న 550 ఎకరాలను ఇతరత్రా అవసరాలకు వాడుకుంటూ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఇతర జిల్లాలకు ఇచ్చి చరిత్ర కలిగిన బాపట్ల వ్యవసాయ కళాశాలను విశ్వవిద్యాలయంగా తక్కువ ఖర్చుతో ఏర్పాటుచేసుకొనే అవకాశముంది కాబట్టి ఒకసారి ఆ విషయం ఆలోచించాలని కోరుతున్నాను.

అలాగే టూరిజం సర్క్యూట్‌లో గుంటూరు జిల్లాకు చోటు కల్పించలేదు. ఎన్నో చారిత్రక ప్రసిద్ధి గాంచిన దేవాలయాలు మా జిల్లాలో ఉన్నాయి. బాపట్లలో భావనారాయణస్వామి

దేవాలయం, పొన్నూరులో ఆంజనేయస్వామి దేవాలయం, చేబ్రోలులో హనుమాన్ దేవాలయంతోబాటు రేపల్లె నుంచి బాపట్ల వరకు కోస్తా తీరం ఉన్నందున ఆ ప్రాంతంలో టూరిజం కేంద్రంగా ఏర్పాటుచేసేందుకు దృష్టి సారించాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆమంచి కృష్ణమోహన్ (చీరాల)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి రాజధాని ప్రకటను స్వాగతిస్తూ ఈ సందర్భంలో కొన్ని సూచనలు, సలహాలు ఇస్తున్నాను. విజయవాడ నగరం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రంగాలలో ప్రాముఖ్యత కలిగినది. ఈ విషయంలో ఒక్క పార్టీ గానీ, వర్గం కానీ దీని విషయంలో విభేదించే అవకాశం లేదు. అయితే ఇక్కడ ఒక చిన్న సర్దుబాటు అవసరముంది. విజయవాడ నగరానికి ఉత్తరాన గన్నవరం, హనుమాన్ జంక్షన్, నూజివీడుతోబాటు దక్షిణాన జాతీయ రహదారిపై గుంటూరు జిల్లా ఉంటుంది. విజయవాడ నుంచి ముంబై రహదారి కూడా ప్రారంభమవుతుంది. విజయవాడ రాజధాని నగరం అవుతుంది కాబట్టి అంతర్జాతీయ విమానాశ్రయం విజయవాడకు దక్షిణంగా రావాలని నేను మనస్ఫూర్తిగా కోరుతున్నాను. అలా నేను ఎందుకు చెబుతున్నానంటే హైదరాబాద్ నగరం మధ్యలో ఉన్న బేగంపేట ఎయిర్‌పోర్టులో అంతర్జాతీయ విమానాలు దిగడానికి రన్‌వే సరిపోకపోవడంతో అప్పటి ముఖ్యమంత్రిగా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని శంషాబాద్‌కు తరలించాలని నిర్ణయించి, భూసేకరణ చేయడం నూటికి నూరు శాతం సరైనది. ఆ తరవాత వచ్చిన ప్రభుత్వం దానిని పూర్తి చేసింది. అది వేరే విషయం. మరలా అలాంటి సమస్య ఎదురు కాకుండా ఉండాలంటే విజయవాడ సమీపంలోని గన్నవరం విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చడానికి భూసేకరణ జరపాలంటే చాలా ఇబ్బందులున్నాయి. నాకున్న సమాచారం ప్రకారం ప్రస్తుత విమానాశ్రయ విస్తరణకు అవసరమైన 150, 160 ఎకరాలు సేకరించడానికి గత ప్రభుత్వాలు ఆపసోపాలు పడ్డాయి. భవిష్యత్తులో దానిని అంతర్జాతీయ విమానాశ్రయంగా విస్తరించడానికి మరలా వెయ్యి లేదా రెండు వేల ఎకరాల భూమి కావాలంటే చాలా ఇబ్బంది వస్తుంది. ప్రస్తుతం గన్నవరం ఎయిర్‌పోర్టుకు విజయవాడ నగరం నుంచి వెళ్లాలంటే కనీసం 45 నిమిషాలు పడుతుంది. రేపు రాజధానిగా చేసిన తరవాత ట్రాఫిక్ రద్దీ ఇంకా పెరుగుతుంది. విజయవాడకు దక్షిణం వైపు అంతర్జాతీయ విమానాశ్రయం ఎందుకు నిర్మించాలని అంటున్నానంటే విజయవాడ –గుంటూరు మధ్య ఉన్న అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు పరిశీలిస్తే బాగుంటుంది. విజయవాడ నగరానికి ఉత్తరం వెళ్లే కొద్దీ ట్రాఫిక్ రద్దీ పెరుగుతుంది. భూముల విలువ కూడా పెరుగుతుంది.

...

శివరామకృష్ణన్ గారి కమిటీ నివేదికతో పెద్దలు చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన స్టేట్‌మెంటుని పోల్చి చూసినట్లైతే 75 శాతం కమిటీ సూచనలను అమలు చేసినట్లుగానే ఇందులో కనబడుతోంది. అయితే శివరామకృష్ణన్ కమిటీ నివేదిక ప్రకారం మొత్తం

భారతదేశంలోని ఆహారోత్పత్తిలో ఒక శాతం గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి వస్తోందంటున్నారు. రాజధానిని విజయవాడలో పెట్టి భవిష్యత్తులో ప్రతీ అభివృద్ధి కార్యక్రమం విజయవాడ – గుంటూరుకి దక్షిణంగా చేసినట్లైతే శివరామకృష్ణన్ కమిటీ సూచనలను పూర్తిగా పాటించినట్లవుతుంది. విజయవాడ, గుంటూరుకి దక్షిణంగా రావడమంటే అది దాదాపుగా ఎన్‌హెచ్.5 కి కనెక్ట్ అవుతుంది. విజయవాడకి పోర్టు పరంగా ఒక డిస్‌అడ్వాంటేజీ ఉంది. మచిలీపట్నం పోర్టు రావడమనేది అందరికీ ఆమోదయోగ్యము. అక్కడ కూడా చాలా కాలం నుంచి ఆందోళనలు చేస్తున్నారు. గతంలో కూడా అక్కడ పోర్టు యాక్టివిటీస్ జరిపారు. అయితే నాకున్న సమాచారం ప్రకారం గానీ, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ స్టడీ ప్రకారం పోర్టుకి రెండు డిఫెక్ట్స్ ఉన్నాయి. మచిలీపట్నం పోర్టులో డెప్త్ తక్కువగా ఉందని, సర్ఫేస్ లోలెవల్లో ఉందని....గతంలో కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం ఇచ్చిన జీఓలో కూడా ఏదైతే నవయుగకి కంపెనీకి సంబంధించి సివి రావు గారికి కేటాయించిన......

MR.SPEAKER: Please conclude.

శ్రీ ఆమంచి కృష్ణ మోహన్(చీరాల)ః అధ్యక్షా, దయచేసి నాకు రెండు నిమిషాలు కేటాయించండి. నేను వేరే చర్చలోకి వెళ్లను. మచిలీపట్నంలో ఉన్న రెండు డిఫెక్ట్స్‌ని సరిచేయడం కోసం రూ.300 కోట్లు ప్రభుత్వమే భరించే విధంగా అక్కడున్న లోలెవల్‌ని ఫిల్ చేసి, ల్యాండ్ ఎక్విజిషన్ కొరకు అదనంగా కేటాయించడం జరిగింది. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ సూచించిన దానికి ప్రభుత్వం కూడా అంగీకరించి ఆ విధంగా సూచన చేసింది. నాకు తెలిసీ భవిష్యత్తులో కృష్ణపట్నం, గంగవరం, వైజాగ్ లాగా మచిలీపట్నం పోర్టు పెద్ద యెత్తున డెవలప్ అవుతుందని నేను భావించడం లేదు. ఎందుకంటే కలకత్తాలో మనం చూస్తే డ్రెడ్జింగ్‌కి వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్న పరిస్థితి ఉంది. కాకపోతే మన భారత దేశానికి ఈశాన్యంగా ఆ ప్రాంతంలో...... (అంతరాయం)

అధ్యక్షా, నేను మచిలీపట్నం పోర్టు గురించి మాట్లాడటం లేదు. అక్కడ వంద శాతం పోర్టు అవసరమే.నేను ఎందుకు చెబుతున్నానంటే విజయవాడకి దక్షిణంగా డెవలప్ చేయడం ద్వారా మా ప్రాంతానికి జరిగే అభివృద్ధి గురించి చెబుతున్నాను. దయచేసి మీరు అర్థం చేసుకోండి. నేను మచిలీపట్నం పోర్టుకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. పోర్టు అక్కడ రావలసిందే చాలా రోజుల నుంచి ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు. నేను దక్షిణమని ఎందుకు చెబుతున్నానంటే విజయవాడ, గుంటూరుకి దక్షిణం వైపు వస్తే అక్కడ నుంచి సముద్ర తీరం కేవలం 45 కిలోమీటర్లు మాత్రమే ఉంది. దురదృష్టకరమైన పరిస్థితి ఏమిటంటే గత ప్రభుత్వ హయాంలో వాన్‌పిక్ కింద సుమారు 8,000 ఎకరాలు మా చీరాల నియోజక వర్గంలో అదే విధంగా గుంటూరు జిల్లాలోని నిజాంపట్నంలో మరో నాలుగైదు వేల ఎకరాలు, ఒంగోలు నియోజక వర్గానికి సంబంధించి ఈ విధంగా భూసేకరణ మొత్తం మీద రూ.12,000 ఎకరాలు ఒంగోలు, చీరాల, నిజాంపట్నం ప్రాంతాల్లో జరిగాయి. ఈ వాన్‌పిక్‌కి సంబంధించిన ఇస్యూని

సెటిల్ చేయకపోతే మా రెండు జిల్లాలకు ముఖ్యంగా గుంటూరుకి కొంత ప్రాంతం గానీ, ప్రకాశం జిల్లాకు గానీ ఏ రకమైన అభివృద్ధి రావడానికి అవకాశం లేదు. ఆల్‌రెడీ నేను 15 రోజుల క్రితం ఒక ప్రశ్నను రాతపూర్వకంగా ఇచ్చాను. వాన్‌పిక్‌కు సంబంధించిన ఒప్పందంలో అసలు జీ2జి అగ్రిమెంటు ఏ విధంగా సరిపోతుంది......

MR.SPEAKER: You are deviating the subject. Please be seated.

శ్రీ ఆమంచి కృష్ణమోహన్ (చీరాల)ః అధ్యక్షా, వాన్‌పిక్‌ని సెటిల్ చేయకుండా...... నేను ఆ కేసు జోలికో, మెరిట్స్ జోలికో, డీమెరిట్స్ జోలికి వెళ్లడం లేదు. ఇప్పటికే అది ఒక పెద్ద వివాదంగా మారిపోయింది. భూమి కొనుగోలు చేసి ప్రభుత్వ పరంగా ఏదైతే నిర్ణయాలు తీసుకున్నారో వాటిల్లో చాలా డీవియేషన్స్ జరిగాయని ఆల్‌రెడీ ఛార్జిషీట్ కూడా ఫైల్ చేశారు. అవన్నీ సరిచేసి చేయనిదే మా ప్రాంతానికి అభివృద్ధి రావడానికి అవకాశం లేదు. దక్షిణ ప్రాంతంలో సీపోర్టు కి ఎన్‌హెచ్.5 కనెక్టివిటీ ఉంది. విజయవాడ, గుంటూరు రెండు రైల్వే జోన్లు దక్షిణ ప్రాంతంలో ఉన్నాయి కాబట్టి వచ్చే అభివృద్ధి ఆ ప్రాంతంలో వస్తే బాగుంటుందని నేను ఆశిస్తున్నాను. వైజాగ్ – చెన్నై కారిడార్‌ని 5 ఇండస్ట్రియల్ ఏరియాలుగా ఐడెంటిఫై చేసి భారత ప్రభుత్వం ప్రకటిస్తే అందులో మా ప్రాంతం లేకపోవడం దురదృష్టకరం. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ప్రమేయం లేదా ఇప్పుడున్న పాలకుల ప్రమేయం లేకపోయినప్పటికీ బహుశా వాన్‌పిక్‌కి సంబంధించిన వివాదమే దానికి హర్డిల్ అయి ఉంటుందని నేను అనుకుంటున్నాను. ఇక్కడే పెద్దలు నరేంద్ర గారు కూడా ఉన్నారు. కోస్తా రహదారి అనేది చాలా పాతది. బ్రిటీష్ పరిపాలకులకి ముందు నుంచి తడ నుంచి ఇచ్ఛాపురం దాకా ఉన్న కోస్తా రహదారి చాలా పాత రహదారి. ఎన్.హెచ్.5 వచ్చాక త్రోవగుంట నుంచి తడ వరకూ ఎన్.హెచ్.5 కింద మెర్జ్ అయిపోయింది. ప్రస్తుతానికి త్రోవగుంట నుంచి ఇచ్ఛాపురం వరకూ ఇప్పటికే జాతీయ రహదారి కొంత మేరకు అభివృద్ధి జరిగింది. చెన్నై – వైజాగ్ కారిడార్ కింద మా ప్రాంతం కూడా ఒక ఇండస్ట్రియల్.......(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః కృష్ణమోహన్ గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ ఆమంచి కృష్ణమోహన్(చీరాల)ః అధ్యక్షా, ఒక్క నిమిషంలో ముగిస్తాను.

MR.SPEAKER: Please be seated. Please cooperate.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, సభ్యులు కొన్ని సూచనలిచ్చారు. ఇంకా కొంత మంది ఇవ్వాలనుకుంటే రాతపూర్వకంగా ఇవ్వొచ్చు. వారిచ్చే సూచనలు పనికొస్తాయంటే తప్పకుండా పాజిటివ్‌గా కన్సిడర్ చేస్తాం. కొంత మంది అగ్రికల్చర్ ల్యాండ్ గురించి మాట్లాడుతూ దీని వలన ఇబ్బంది వస్తుంది ఈ అగ్రికల్చర్ ల్యాండ్‌ను ఎందుకు

ఉపయోగించుకోవాలని మాట్లాడారు. సభ్యులంతా ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి. ఎక్కడన్నా అగ్రికల్చర్ ల్యాండ్ ఉండి ఆ నీళ్లు మనం సేవ్ చేసుకుంటే అవసరమైతే డ్రిప్ ఇరిగేషన్‌కు వెళితే ఒక ఎకరా బదులు రెండెకరాలు కూడా ఆయకట్టుకు వచ్చే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో ఎక్కడ వాటర్ సేవ్ అయినా ఇంకో ప్రాంతంలో మనం అభివృద్ధి చేసుకుంటాం. మీరు వాదన చేయాలి కాబట్టి వాదన చేయడం కరెక్టు కాదు. చరిత్ర కూడా చూస్తే సీకోస్ట్ ఎక్కువ అభివృద్ధి చెందుతుంది. నీళ్లు ఎక్కువ ఎక్కడుంటే ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. ఆ తరువాత మిగిలన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఈ విషయాన్ని కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి.

ఆఫీసులన్నీ డీసెంట్రలైజ్ చేయాలని మాట్లాడారు. కొంత మందికి కొన్ని ఆలోచనలు ఉంటాయి. ప్రపంచంలో ఎక్కడా జరగని ఆలోచన ఇది. ఎక్కడ చూసినా పరిపాలనలో కోఆర్డినేషన్ కోసం అన్ని ఆఫీసులు ఒకే ఊరిలో ఉంటుంది తప్ప పనుల కోసం వచ్చే వాళ్లు ఊరూరా తిరగలేరు. అందుకే తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి కంటే ముందు పోలీస్ స్టేషన్ ఒక ఊరిలో, మండల్ రెవెన్యూ ఆఫీసు ఒక ఊరిలో, సమితి ఒక ఊరిలో ఈ విధంగా రకరకాల ఊళ్లలో ఉంటే ఎన్‌టి రామారావు గారు మొదటిసారి మండల వ్యవస్థని తీసుకుని వచ్చి అన్నీ ఆఫీసులను మండలాల్లో పెట్టి వికేంద్రీకరణ కోసం ప్రజలకు దగ్గరగా పరిపాలన తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఆలోచనలుండవచ్చు, కావాలని కోరుకుంటుండవచ్చు. రాజు గారు డిజిటల్ ఏపీ అవుతోంది అన్నారు. డిజిటల్ ఏపీ అయినా మనుషులే పని చేయాలి ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. మనషులు అందుబాటులో లేక పని చేయకపోతే చాలా సమస్యలు వస్తాయి. అందుకనే ప్రైవేటు కంపెనీలను చూస్తే ఎగ్జిక్యూటివ్ ఎక్కడో ఉంటారు, ఆయన కింద పని చేసే అధికారులందరూ సీత్రూ గ్లాసెస్ పెట్టుకుని పనిచేసే రోజులు ఇవి. చిన్న చిన్న క్యూబికల్స్ పెట్టుకుని పని చేస్తుంటారు. ఐటీ వచ్చినా ఇవన్నీ కూడా ఉంటాయి. మనం మంచి పరిపాలన ఇవ్వాలంటే ఒక ఊరిలో రాజధానికి వచ్చి, మరొక ఊరిలో లెజిస్లేచర్‌కి వెళ్లి, మరొక ఊరిలో మరో పనికి వెళ్లాలంటే ఎవరూ వెళ్లలేరు. కాబట్టి ప్రజల సౌకర్యార్థం ఇది ఉండాల్సిన అవసరముంది. కొంత మంది సభ్యులు దొనకొండ విషయం చెప్పారు. మరి కొంత మంది సభ్యులు ఎస్‌పీపీ అని ఏదో చెప్పారు. అలవాటు ఉండే ప్రతీవాళ్లకు అదే జ్ఞాపకం వస్తుంది. ఈ ప్రభుత్వం అలాంటి రహస్య ఎజెండా ఉండే వాళ్ల అంతం చూస్తుంది తప్ప మేము ఆ తప్పులు చేసే పరిస్థితి ఉండదు.

(అధికార పక్ష సభ్యుల హర్షధ్వానాలు)

ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. మీరు ఆ విషయాన్ని వదిలిపెట్టేయండి. రాష్ట్రంలో పద్ధతి ప్రకారం పరిపాలన జరుగుతుంది. అందుకే మా మీద విశ్వసనీయతతో ఓటు వేశారు తప్ప ఇంకొకటి కాదు. ఆ రహస్య ఎజెండా ఉంటే మీరు తేల్చుకోండి గానీ అలాంటివి మా దగ్గరకి

తీసుకు రావద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, వాళ్లే ఒక పక్క శివరామకృష్ణ కమిటీని అభినందిస్తారు. మరొక పక్క వాళ్లే ఆ రిపోర్టుని కోట్ చేస్తారు. 5000 సూచనలు తీసుకున్నారు అది ఏ మూలకి సరిపోతాయని అన్నారు. మీకు అనుకూలమైన పాయింటు ఉంటే పరిగణనలోకి తీసుకుంటారు. మీకు అనుకూలంగా లేకపోతే దానిని వ్యతిరేకిస్తున్నారు. అది కరెక్ట్ కాదు.

...

నేను చెప్పిందేమంటే, ఇటీవల కాలంలో రాష్ట్రంలో కొన్ని సర్వేలను చేయించి పబ్లిక్ ఒపీనియన్ తీసుకుంటే 75 శాతం మంది విజయవాడకు అనుకూలంగా చెబుతున్నారు. కొంత మందికి కొన్ని కోరికలు ఉంటాయి. ఆ కోరికల ప్రకారం వారు మాట్లాడే పరిస్థితి వచ్చింది. నయాబాంబే ముంబాయిలో ఏదైతే చెప్పారో, అక్కడ అదంతా వేస్ట్ ల్యాండ్ అంటూ మాట్లాడారు. బాంబేలో మీరు చూస్తే విపరీతమైన వ్యాల్యూ ఉంది. దేశంలోనే కాదు ప్రపంచంలోనే హైయస్ట్ రేటు ఉండే పరిస్థితి ఉంది. అక్కడ కూడా సక్సెస్ అయ్యింది. ఇక్కడ win-win situation ఉంది. ఒకటే మీరు గుర్తు పెట్టుకోవాలి. ఏదైతే ల్యాండ్ పూలింగ్ సిస్టం ఉందో, నేను విజయవాడ చెప్పాను, అక్కడ క్యాబినెట్ సబ్ కమిటీ వారు వర్కవుట్ చేస్తారు, వర్కవుట్ చేసి win win situation క్రింద, రైతులకు కూడా నేను అప్పీల్ చేస్తున్నాను. నేను ఏదో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పీల్ చేయడం లేదు, రైతులకు అప్పీల్ చేస్తున్నాను, మీరు కూడా సహకరించండి, ఒక మంచి రాజధానిని నిర్మిద్దాం, దాని వల్ల మీరు కూడా నష్టపోవడానికి వీల్లేదు. మీకు కూడా లాభసాటిగా ఉండే విధంగా ఒక పాలసీని తీసుకొస్తాం. దయచేసి సహకరించమని అక్కడి రైతాంగాన్ని కోరుతున్నాను. ఇది ఒక రాజధాని నిర్మాణం కాబట్టి అందరి సహకారం అవసరమని ఈ సభ ద్వారా అక్కడ రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకో ప్రక్క మీరు చూస్తే, విశాఖపట్నానికి ఇంటర్ నేషనల్ ఏయిర్ పోర్టు కేటాయింపు గురించి విష్ణు కుమార్ రాజు గారితోబాటు మరి కొంత మంది సభ్యులు మాట్లాడారు. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న ఎయిర్‌పోర్టు డిఫెన్స్ వారిది. మొట్టమొదట ట్రాఫిక్‌ని గనుక మనం పెంచకపోతే పెద్ద పెద్ద ఎయిర్‌పోర్టులు రావు. ప్రస్తుతం ఉండే ఎయిర్‌పోర్టుని స్ట్రెంగ్తెన్ చేయాలి. అది విజయవాడ కావచ్చు, విశాఖపట్నం కావచ్చు. ముందు స్ట్రెంగ్తెన్ చేసి ట్రాఫిక్ పెరిగినట్లయితే మళ్లా గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు మనం వెళ్లే అవకాశం ఉంది. ఆ కోవలో రెండు విధాలుగా నేను ఆలోచిస్తున్నాను. విజయవాడ ఏ విధంగా చేయాలి, విశాఖపట్నం అయితే ఇమ్మీడియట్‌గా ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టు గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లవలసి ఉంది. అది విశాఖపట్నం జిల్లాలోని నక్కపల్లి ఏరియాలోనో, అది ఎక్కువ దూరమయ్యే ఆలోచన ఉంది. కాబట్టి ప్రక్కన ఉన్న భోగాపురం ఏరియా బాగా కన్వీనియంట్‌గా ఉంటుందని ఆలోచన చేస్తున్నాం. ఒక వెనుకబడిన జిల్లా కూడా అక్కడ అభివృద్ధి చెందుతుంది. అది కూడా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని మీకు నేను తెలియజేస్తున్నాను.

అదే మాదిరిగా ఇంకొక ప్రక్క మీరు చూస్తే, మరి కొంత మంది సభ్యులు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. ఫౌండేషన్స్ వేశారు ఏ పని పూర్తికాలేదని అన్నారు. మీరు ఒక్కటి గుర్తు పెట్టుకోండి. నేనే ఫౌండేషన్ వేశాను, మరలా నేనే ఇనాగురేషన్ చేస్తున్నానంటే, ఏ పని అవుతుందో మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. రూ.95 వేల కోట్లను జలయజ్ఞంలో ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా, ఎక్కడో ఉద్యోగం చేసుకొని ఇటీవల కాలంలో రాష్ట్రానికి వచ్చి, మీరు కాస్త స్టడీ చేస్తే ఒక ఆలోచన వస్తుంది. ప్రాధాన్యతలో ఫాలో కాలేదు, పద్ధతి లేదు, జలయజ్ఞం ఒక ధనయజ్ఞంలా చేసే పరిస్థితికి వచ్చారు. ఇంకొక మాట అన్నారు ఏదో అసెంబ్లీ చార్మినార్ బిల్డింగులను కూడా మీరే కట్టానని చెబుతున్నారు అనే విధంగా మాట్లాడారు.

నేను కట్టనిది ఎక్కడా క్లైయిమ్ చేసుకోవడం లేదు. అసెంబ్లీ నిజాం పీరియడ్‌లో కట్టారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌ని చూస్తే హైదరాబాద్ ఓరిజనల్ సిటీ, సికింద్రాబాద్‌ను నిజాం నిర్మాణం చేస్తే, సైబరాబాద్ గురించి గర్వకారణంగా చెబుతున్నాను, నేనే పేరు పెట్టాను, నేనే డెవలప్ చేశాను, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేసింది. దాంట్లో మీకు కాదు ప్రపంచమంతా తెలిసిన నగ్న సత్యం. ఈరోజున ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టులో దిగితే నాకు ఒక తృప్తి ఉంటుంది. ఆ రోజు నేను దూరదృష్టితో ఆలోచనచేసిన ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టును చూసినా, హైటెక్ సిటీని చూసినా, అవుటర్ రింగురోడ్డును చూసినా, ఐఎస్‌పి చూసినా, ఏది చూసినా ఒక తృప్తి, ప్రజల కోసం కొన్ని మాన్యుమెంట్స్‌ని క్రియేట్ చేశామనే తృప్తి తప్ప మరొకటి కాదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి.

నేను టాల్ ప్రామిసెస్‌ని క్లైయిమ్ చేసుకోవాల్సిన పని లేదు. మీరు క్రొత్తగా వచ్చారు. ఏదో ఒక ఆరు నెలలో, సంవత్సరలోనో ఎమ్మెల్యేలు అయ్యారు. మీకు చాలా భవిష్యత్ ఉంది. కొంచెం స్టడీ చేసి ఆలోచిస్తే ప్రజలు అప్రిషియేట్ చేస్తారు. ఏదో రావడంరావడం, ఏదో మాట్లాడితే అయిపోతుందంటే కరెక్టు కాదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు విష్ణు కుమార్ రాజు గారు విశాఖపట్నం గురించి చాలా చెప్పారు. నేను ఆల్‌రెడీ మీకు చెప్పాను. ఒక ఐఐటి మీద గట్టిగా మమకారాన్ని పెట్టుకున్నారు గానీ, రెండో ఐఐటి వస్తే తప్పకుండా విశాఖపట్నంలో ఏర్పాటు చేద్దాం. ఢిల్లీలో కూడా మన ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఇక్కడ మనం ఒకసారి అనుకున్న తర్వాత, మళ్లీ అవి ఇవి చేస్తే ఇబ్బందులు వస్తాయి. బిర్లా ఇన్స్టిట్యూట్ గురించి నేను ఆలోచిస్తున్నాను. అది వస్తే అక్కడే పెట్టిస్తాం. అదే మాదిరిగా ఫిల్మ్ ఇండస్ట్రీస్‌కి కేంద్ర బిందువుగా విశాఖపట్నం ఉంటుంది. ఇంకా చాలా విషయాలు మీరు చెప్పారు, మహీంద్రా, విప్రో అవన్నీ మొన్ననే క్లియర్ చేశాం. ఆ కంపెనీల్లో 7 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. టూరిజమ్ విషయంలో విశాఖపట్నానికి చాలా భవిష్యత్తు ఉంది. నేను మెన్షన్ చేశాను. అరకు, లంసింగి, సమ్మర్ సిరార్ట్స్‌కి one of the best places అవి. లంసింగి అయితే మన వాళ్లు చెప్పిన ప్రకారం, సమ్మర్‌లో కూడా 10 డిగ్రీల కంటే తక్కువ

టెంపరేచర్ ఉందని చెప్పారు. బెస్ట్ ప్లేసులు అక్కడ ఉన్నాయి. అవన్నీ డెవలప్ చేస్తాం. ఫుడ్ కోర్ట్స్, ఫుడ్ పార్కుల గురించి కొంత మంది సభ్యులు మాట్లాడారు.  నేను ఫుడ్ కోర్టులు గురించి చెప్పలేదు, ఫుడ్ పార్కుల గురించి మాత్రమే చెప్పాను. మెగా అగ్రికల్చరల్ జోన్స్ క్రింద, ఫుడ్ పార్కుల క్రింద, జిల్లాకి ఒకటి చొప్పున కన్వర్ట్ చేస్తామని చెప్పాను. అవన్నీ జిల్లాకి ఒకటి చొప్పున వస్తాయని మీకు తెలియజేస్తూ, బాపట్ల అగ్రికల్చర్ కాలేజీని యూనివర్శిటీగా చేయమన్నారు. ఆల్ ఇండియా లెవల్లో మనకు ఇచ్చారు. అది కూడా అగ్రికల్చర్ ల్యాండే, ఆ భూమిని తీసుకొని మనం డెవలప్ చేస్తున్నాము. టూరిజం పరంగా గుంటూరు గురించి చాలా స్పష్టంగా చెప్పాను. ఏదైతే నాగార్జున సాగర్ నుంచి శ్రీకాకుళం వరకు ఇంక్లూడింగ్ అమరావతి ఒక బుద్ధిస్ట్ సర్క్యూట్ వస్తుంది.  చాలా టెంపుల్స్ కూడా ఉన్నాయి.  అవి కూడా ఇంటిగ్రేట్ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా చీరాల గురించి మాట్లాడుతూ గన్నవరం పోర్టు గురించి చెప్పారు. మచిలీపట్నం అదే మాదిరిగా విజయవాడ సౌత్ గురించి చెప్పారు. చాలా సంతోషం. మీరు చెప్పినట్లు ముట్టుకుంటే ఏమౌతుందో తెలియదు. ఏదీ.. మీ వ్యాన్‌పిక్ సిటీ గురించి, అలాంటి పరిస్థితి తీసుకొచ్చి పెట్టారు.  వ్యాన్‌పిక్, లేపాక్షి ఇవన్నీ,  దానిని ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఉంది.  ఈరోజు అలాంటివన్నీ ఉన్నాయి.  ఒక ప్రక్క అభివృద్ధి ఆగిపోకూడదు. మరో ప్రక్క అభివృద్ధి పైన రాజీపడకూడదు. ఈ రెండు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం పరంగా ఇవన్నీ కూడా ఎగ్జామిన్ చేస్తున్నాము. అదే మాదిరిగా ఏరియా చూస్తే డెవలప్‌మెంటుకు అనుకూలమైన ప్రదేశమే గానీ, ఏ విధంగా చెడగొట్టారో మీ అందరికీ తెలుసు.  దాని పైన ఏ విధంగా చేయాలో ప్రభుత్వం ఆలోచిస్తుందని నేను మీకు తెలియజేసుకొంటూ,  ఇలాంటి ఇష్యూస్ అన్నీ మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.  ఇంకా ఏమైనా సజెషన్స్ ఉంటే ఇవ్వండి.

అదే విధంగా ఎన్‌టి రామారావు గారి పేరును పెట్టమని కోరారు. అది కూడా నేను ఎగ్జామిన్ చేస్తాను.  అన్ని కూడా సజెషన్స్ ఉన్నాయి. అన్ని ఎగ్జామిన్ చేసి, ఏది కూడా మనమందరం ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుంటామని నేను మీకు తెలియజేస్తూ, ఇప్పుడే రాజు గారు చెప్పినట్లు on of the best convention centre, అదే మాదిరిగా ఎగ్జిబిషన్, హోటల్స్, ఇవన్నీ కూడా ఇంటిగ్రేట్ చేసి ఎన్ఏసీ కంటే మెరుగైన వరల్డ్ ట్రేడ్ సెంటర్ టైపులో తీసుకొస్తున్నాం. అవన్నీ కూడా ఆలోచిస్తున్నాం. విశాఖపట్నానికి నేచురల్ ఎడ్వాంటేజ్ ఉంది. మనం ఎంత అభివృద్ధి చేస్తే అంత ముందుకు పోయే అవకాశం ఉంది. కాబట్టి కాన్సంట్రేట్ చేస్తామని మరొక్కసారి తెలియజేసుకొంటూ, మరొక్కసారి తమరి ద్వారా సభను కోరుతున్నాను. ఇది ఒక ఉద్యమ స్ఫూర్తితో మనందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. ఇక్కడ ఎలాంటి పర్సనల్ అజెండా ఎవరికీ లేదు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి.

అధ్యక్షా, నేను ఏదైతే తీర్మానాన్ని ప్రవేశపెట్టానో, ఆ తీర్మానం విషయంలో నేను సభ్యులందరినీ కోరుతున్నాను, అందరూ కూడా ఏకగ్రీవంగా ఆ తీర్మానాన్ని బలపరచవలసిందిగా మరొక్కసారి కోరుకొంటూ అందరికీ నమస్కారాలు.

**MR.SPEAKER: Now, the Government Resolution is before the House. Now, the question is :**

**1) "That the Andhra Pradesh Legislative Assembly records its disapproval of the process adopted for bifurcation of Andhra Pradesh State without adequate consultation with and concurrence of the major stakeholders; and without proper consideration for several adverse consequences.**

**2) The Assembly affirms its abiding commitment to the wellbeing of the people of Andhra Pradesh through accelerated and balanced development of the State.**

**3) As the Council of Ministers decided that the integrated and equitable development of the State can be best served by locating the capital city at a central place around Vijayawada, the Assembly requests the Government of India to provide the resources required for the establishment of world-class capital city for the State of Andhra Pradesh.**

**4) The Assembly further resolves to request the Government of India to allocate 20 tmc of water for the Capital City of Andhra Pradesh.**

**5) The Assembly resolves to request Government of India that all provisions of Andhra Pradesh Reorganisation Act 2014 relating to the progress and economic development of the State and the Assurances made in the Parliament by the then Prime Minister shall be implemented in letter and spirit at the earliest to enable us to build the new Andhra Pradesh.**

**6) The Assembly resolves to request Government of India to take all measures required to create a level playing field for the State of Andhra Pradesh by compensating for the disequilibrium created by bifurcation.**

**7) The Assembly resolves to request Government of India to provide necessary financial and policy support for faster and equitable development of the State.**

**8) The Assembly further resolves to request the Government of India to take all necessary steps for completion of Polavaram Project within a period of Four years.**

**9) The Assembly resolves to request the Government of India to rectify the anomaly in allocating the number of seats in the Andhra Pradesh State Legislative Council and enhance the number of seats to 58 (Fifty Eight) in accordance with the Constitutional provisions."**

**(Pause)**

**The Motion was carried and the Resolution was adopted.**

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9-00 AM on Friday, the 5th of September, 2014.

**( The House then adjourned at 3.38 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 5th of September , 2014).**